బుధవారం 29 నవంబర్ 2023

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ చట్ట వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నారు. నియంతృత్వ పాలనలో రాజ్యాంగబద్ద సంస్థలన్ని ధ్వంసం అవుతున్నాయి. పౌర హక్కులకు భంగం కలిగిస్తూ చివరకు వాక్ స్వేచ్ఛను హరిస్తున్నారు. ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వమే శాసనసభ, కార్యనిర్వాహక, న్యాయవిభాగం, మీడియా సంస్థలపై ప్రత్యక్ష, పరోక్ష దాడులకు పాల్పడుతూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారు. – నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

యువగళం

జైత్రయాత్ర

ఇప్పటి వరకు నడిచిన దూరం:

2886.3 కి.మీ.

28-11-2023 నడిచిన దూరం:

18.5 కి.మీ.



# చంద్రబాబు సభలు, ర్యాలీలు జరుపుకోవచ్చన్న సుప్రీంకోర్టు

అడ్డుకోవాలన్న సీఐడీ అభ్యర్థన తిరస్కరణ • చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా

క్వాష్ పిటిషన్‌పై తీర్పు వచ్చిన తరువాతే విచారణ చేపడతామని స్పష్టీకరణ

డిసెంబర్ 8 లోగా కౌంటర్ దాఖలు చేయాలని చంద్రబాబుకు నోటీసులు

న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. డిసెంబర్ 8 లోపు కౌంటర్ దాఖలు చేయాలని చంద్రబాబుకు నోటీసులు జారీ చేసింది. చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై వెంటనే విచారణ జరపాలన్న సీఐడీ అభ్యర్థనను తోసిపుచ్చింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పువచ్చినతరువాత టీడీపీ అధినేత బెయిల్ రద్దు కేసు వింటామని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. రాజకీయ ర్యాలీలు,సభలు, సమావేశాలు నిర్వహించకుండా చంద్రబాబును కట్టడి చేయాలన్న సీఐడీ అభ్యర్ధనను సుప్రీం తిరస్కరించింది. స్కిల్ కేసు గురించి మాత్రమే చంద్రబాబు బహిరంగంగా వ్యాఖ్యలు చేయరాదని సుప్రీం తేల్చిచెప్పింది. ఇరుపక్షాలూ స్కిల్ కేసు గురించి బహిరంగంగా వ్యాఖ్యానాలు చేయరాదని పేర్కొంది. రాజకీయ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి చంద్రబాబుకు అనుమతినిచ్చింది. అలాగే మధ్యంతర బెయిల్ సమయంలో ఏపీ హైకోర్టు విధించిన షరతులను కొనసాగించాలన్న సీఐడీ అభ్యర్ధనకు కూడా న్యాయస్థానం అభ్యంతరం తెలిపింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు ఈ నెల 20వ తేదీన ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయగా, దానిని సీఐడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.

సుప్రీంకోర్టు వ్యాఖ్యలను వక్రీకరిస్తున్న నీలి మీడియా: అచ్చెన్నాయుడు 2

## రాబోయే ఎన్నికల్లో

# యూత్ పవర్‌ను జగన్‌కు చూపాలి!



- చంద్రబాబు పరిశ్రమలు తెస్తే, జగన్ బూమ్ బూమ్ తెచ్చాడు
- టీడీపీ అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుచేస్తాం
- కేజీ టు పీజీ సిలబస్ ప్రక్షాళన... మహిళలను గౌరవించేలా పాఠాలు
- యువతతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్

5



సామాజిక న్యాయాన్ని మంటగలిపి.. తన వర్గానికే జగన్‌రెడ్డి పెద్దపీట - అచ్చెన్నాయుడు 2

# జగన్ రోడ్లు మెరుస్తున్నాయట!

- రోత పత్రికలో పచ్చి అవాస్తవాలు
- రాష్ట్రంలో 99 శాతం రోడ్లు బాగున్నాయట
- ప్రజలు హాయిగా ప్రయాణిస్తున్నారట
- జాతీయ రహదారుల ఖర్చును జగన్ ఖాతాలో వేసిన కపట సాక్షి
- రోత రాతలపై ప్రజల ఆగ్రహం

9




రాజాం ప్రధాన రహదారి దుస్థితి..

లోపలి పేజీల్లో..

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరం: యనమల 2

'దొంగ సాయిగా' అంటూ విజయసాయిరెడ్డిపై అయ్యన్నపాత్రుడు ఘాటు వ్యాఖ్యలు 3

ప్రధానికి స్వాగతం పలికేందుకు నీ కులస్థులే అర్హులా?: వర్ల రామయ్య 8

లేపాక్షి భూములను కాపాడే బాధ్యత జగన్‌రెడ్డికి లేదా?: విజయ్‌కుమార్ 8

నీలి మీడియా, కూలి మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారం.. జగన్‌రెడ్డి భయానికి నిదర్శనం: మర్రెడ్డి 9

ప్రచారానికి తెర.. ఇక ప్రలోభాల జాతర!! 10

సొరంగం నుండి సురక్షితంగా బయటకు వచ్చిన కార్మికులు 19

## సామాజిక న్యాయాన్ని మంటగలిపి..

# తన వర్గానికే జగన్‌రెడ్డి పెద్దపీట: అచ్చెన్నాయుడు

- **15 మంది అధికారులు కేంద్రం నుంచి డిప్యుటేషన్ పై రాష్ట్రానికి వస్తే, వారిలో 10 మంది రెడ్లే**
- **తన సామాజిక వర్గాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలు, అరాచకాలు చేయిస్తున్న జగన్‌రెడ్డి**
- **తనకు అడ్డొచ్చే ఇతర వర్గాల్ని ఊచకోత కోయిస్తున్నాడు**
- **అక్రమాలపై నిలదీసిన దళిత యువకులను చంపించడం, శిరోముండనం చేయించడమేనా సామాజిక న్యాయం**
- **తప్పు చేసిన అధికారులు ఎక్కడున్నా వదిలేది లేదు**




అమరావతి:రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని మంటగలిపి,జగన్‌రెడ్డి... తన సొంత సామాజిక వర్గానికే పెద్ద పీట వేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం అచ్చెన్నాయుడు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు నక్కా ఆనంద్‌బాబు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, మాజీ శాసనసభ్యులు జలీల్ ఖాన్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఒక పక్క అన్ని విషయాల్లో సొంతసామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ మరో పక్క అందుకు విరుద్ధంగా ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. నా ఎస్సీలు...నా ఎస్టీలు..నా బీసీలు... నా మైనారిటీలు అనే నైతిక హక్కు జగన్‌రెడ్డికి.. అతని పార్టీకి, ప్రభుత్వానికి లేదన్నారు. పరిపాలన అంటే ఏమిటో జగన్‌రెడ్డికి తెలియదు. అధికారంలో ఉన్నానన్న అహంకారంతో జగన్‌రెడ్డి ప్రజాసంక్షేమాన్ని.. రాష్ట్రాభి వృద్ధిని పూర్తిగా విస్మరించాడు. ప్రజలు తనను ముఖ్య మంత్రిని చేసింది కేవలం దోపిడీ.. అవినీతి కోసమే అన్నట్టుగా ముఖ్యమంత్రి ప్రవర్తిస్తున్నాడు. జగన్‌రెడ్డి, తన సామాజిక వర్గాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలు, అరాచకాలు చేయిస్తూ అడ్డొచ్చే ఇతర వర్గాల్ని ఊచకోత కోయిస్తున్నాడు. మంచి అనుభవజ్ఞులైన అధికారులు కూడా స్వప్రయోజనాల కోసం జగన్ దుర్మార్గాలు, దోపిడీకి వంతపాడే దుస్థితిని రాష్ట్రంలో చూస్తున్నామని అచ్చెన్నాయుడు అన్నారు.

### 15 మందిలో 10 మంది జగన్ వర్గం వారే

రాష్ట్రానికి 15 మంది సివిల్ సర్వీస్ అధికారుల్ని కేంద్రం నుంచి డిప్యుటేషన్ పై తీసుకొస్తే, వారిలో 10 మంది తనవర్గం వారే ఉండేలా జగన్ చూసుకున్నాడు. ఆ 10 మందిని కావాలనే ఎక్కువ ఆదాయం వచ్చే శాఖల్లో జగన్‌రెడ్డి నియమించాడు.

**ఎన్.రమణారెడ్డి** (గతంలో– రైల్వే పర్సనల్ సర్వీస్: ప్రస్తుతం–ఎన్.ఆర్.ఈ.డీ క్యాబ్ వీసీ, ఎండీ)

**తుమ్మల విజయ్‌కుమార్‌రెడ్డి** (ప్రస్తుతం–ఐ అండ్ పీఆర్ కమిషనర్)

**ఏ.వీ.ధర్మారెడ్డి** (గతంలో–డిఫెన్స్ ఎస్టేట్ సర్వీస్: ప్రస్తుతం – టీటీడీ ఈవో)

**డీ.వాసుదేవరెడ్డి** (గతంలో – రైల్వే ట్రాఫిక్ సర్వీస్ : ప్రస్తుతం – ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ)

**ఏ.మదుసూదన్‌రెడ్డి** (గతంలో – రైల్వే అకౌంట్స్ సర్వీస్ : ప్రస్తుతం – ఫైబర్ నెట్ ఎండీ)

**జీ.వెంకటరెడ్డి** (గతంలో – కోస్ట్ గార్డ్ సర్వీస్ : ప్రస్తుతం – మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్)

**చిలకల రాజేశ్వర్‌రెడ్డి** (గతంలో–ఐ.ఆర్.ఎస్: ప్రస్తుతం –రెవెన్యూ ఇంటిలిజెన్స్ స్పెషల్ కమిషనర్)

**ఎం.రమణారెడ్డి** (గతంలో–ఐ.ఆర్.ఎస్: ప్రస్తుతం– ఏపీ టవర్స్ సీఈవో)

**సీ.ఎస్.దివాన్‌రెడ్డి** (గతంలో–రైల్వే పర్సనల్ సర్వీస్: ప్రస్తుతం–విద్యా మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ఎండీ)

**ఎస్.వీ.కే.రెడ్డి** (గతంలో–చీఫ్ ఇంజనీర్: ప్రస్తుతం: సీఈవో వాటర్ వేస్).

ఎవరు వీళ్లంతా? వీళ్లు కేంద్రంలో పనిచేసిన విభాగాలేంటి.. రాష్ట్రంలో వెలగబెడుతున్న పనులేంటి? డిప్యుటేషన్‌పై రాష్ట్రానికి వచ్చిన అధికారులకు కీలకబాధ్యతలు అప్పగించడం పాలనా నిబంధనలకు విరుద్ధమని తెలిసీ జగన్ రెడ్డి తన వర్గానికి కీలక బాధ్యతలు అప్పగించింది ముమ్మాటికీ దోపిడీ కోసమేనని అచ్చెన్నాయుడు విమర్శించారు.

### దోచుకునేది జగన్‌రెడ్డి.. మానప్రాణాలు పోగొట్టుకోవాల్సింది దళితులు, బడుగువర్గాలా?

టీటీడీ ఈవోగా జగన్ నియమించిన వ్యక్తి పని తీరు ఎలా ఉందో ప్రధాని మోదీ పర్యటన సాక్షిగా బట్టబయలైంది. టీటీడీ ప్రతిష్ట మంటగలిసింది.. హిందూ ధర్మాన్ని కాపాడాలని గతంలో ప్రధానార్చకుడిగా పని చేసిన వ్యక్తి నేరుగా ప్రధానికే మొరపెట్టుకోవడంపై ముఖ్య మంత్రి ఏం సమాధానం చెబుతాడు? ఏపీబేవరేజెస్ కార్పొరేషన్ జగన్ రెడ్డికి బంగారు బాతుగా మారింది. తనకు అత్యంత సన్నిహితుడైన వాసుదేవరెడ్డిని ఆ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌ను చేసిన జగన్‌రెడ్డి.. మద్యం తయారీ.. సరఫరా.. అమ్మకాల రూపంలో వేల కోట్లు కొట్టేస్తున్నాడు. ప్రజల ప్రాణాలు పోతున్నా.. మహిళల మానప్రాణాలు మంటగలుస్తున్నా.. జగన్ రెడ్డికే దోచుకోవడమే పరమావధిగా మారింది. పెరిగిన మద్యం ధరలు.. కల్తీ మద్యం అమ్మకాలపై ప్రశ్నించాడన్న అక్కసుతో ఓంప్రతాప్ అనే దళిత యువకుడిని దారుణంగా చంపించడమేనా జగన్ అమలుచేసిన సామాజిక న్యాయం? ప్రజల, ప్రభుత్వ సొమ్మును.. ప్రకృతి సంపదను దోచుకునేది జగన్‌రెడ్డి అయితే.. ఆయన దోపిడీ కోసం మానప్రాణాలు పోగొట్టుకోవాల్సింది దళితులు.. బడుగువర్గాల వారా? చంద్రబాబు ప్రకృతి ఇచ్చిన సహజ వనరు ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించి, పేదలు.. కార్మికులకు ఎనలేని మేలుచేశారు. జగన్ రెడ్డి మాత్రం అదే ఇసుకను దోచుకోవడానికి జీ.వెంకటరెడ్డిని రాష్ట్రానికి తీసుకొచ్చి, అతన్ని మైనింగ్ అండ్ జియాలజీ డైరెక్టర్ని చేశాడు. కార్మికులు చనిపోయినా.. రాష్ట్రంలో నిర్మాణరంగం కుదేలైనా... వేల కుటుంబాలు రోడ్డున పడినా నాకు సంబంధం లేదు... నాకు నెలానెలా ఇంత మొత్తం ఇసుక దోపిడీ తాలూకా సొమ్ము తెచ్చివ్వాలని వెంకటరెడ్డిని ఆదేశించి మరీ జగన్ రెడ్డి తన వాటా తాను క్రమం తప్పకుండా కొట్టేస్తున్నది నిజం కాదా? రాష్ట్రంలోని 110 ఇసుక రీచ్ లలో ఎలాంటి అనుమతులు లేకుండా వెంకటరెడ్డి అండదండలతో జగన్‌రెడ్డి యథేచ్ఛగా ఇసుకతవ్వకాలు జరిపిస్తున్నాడు. ఇసుక దోపిడీపై ప్రశ్నించిన పాపానికి వరప్రసాద్ అనే దళిత యువకుడికి ఈ ప్రభుత్వం ఇచ్చిన కానుక శిరోముండనమా? ఇదేనా జగన్ రెడ్డి చేసిన సామాజిక న్యాయం? జగన్ రెడ్డి ఇసుక దోపిడీకి సంబంధించిన ఆధారాలను టీడీపీ బయటపెట్టినా ప్రభుత్వం లో ఎలాంటి చలనం లేదని అచ్చెన్నాయుడు విమర్శించారు.

### తిరిగి వెనక్కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు

తన దోపిడీ పాలన ముగియనున్న తరుణంలో కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన అధికారుల్ని తిరిగి వెనక్కు పంపడానికి జగన్‌రెడ్డి సిద్ధమయ్యాడు. తెలుగుదేశం ప్రభుత్వం రాబోతోందని.. తమ పరిస్థితి దారుణంగా ఉండనుందని తెలిసే డిప్యుటేషన్ పై వచ్చిన అధికారులు వెనక్కు వెళ్లేందుకు..రాష్ట్రంలోని కొందరు అధికారులు కేంద్ర సర్వీసులకు వెళ్లేందుకు వెంపర్లాడుతున్నారు. తప్పుచేసిన అధికారులు ఎక్కడున్నా వదిలేది లేదు. టీడీపీ ప్రభుత్వం రాగానే ఒక కమిషన్ వేసి, తప్పుచేసిన అధికారుల్ని చట్టబద్ధంగా శిక్షించి తీరుతాం. జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం కొట్టేసిన ప్రజలసొమ్మును కక్కించి, తిరిగి ప్రజలకు పంచుతాం. జగన్ రెడ్డి చేసిన..చేస్తున్న సామాజిక న్యాయం ఎలా ఉందో ప్రభుత్వంలోని దళిత, బీసీ, మైనారిటీ సామాజికవర్గ మంత్రులు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలని అచ్చెన్నాయుడు హితవు పలికారు.

దొంగే దొంగ అన్నట్టుగా జగన్‌రెడ్డి..అతని ప్రభుత్వ తీరుంది. డిప్యుటేషన్‌పై రాష్ట్రానికి వచ్చి.. వారే దోపిడీ చేసి.. వారే ముఖ్యమంత్రికోసం ప్రజలసొమ్ము కొల్లగొట్టి.. వారే టీడీపీపై ఆరోపణలు చేస్తూ, తప్పుడు కేసులు పెడుతున్నారు. భవిష్యత్‌లో చంద్రబాబునాయుడు... టీడీపీ ప్రభుత్వం తమను వదలవని తెలిసే ముందే తప్పుడు కేసులు పెట్టారు. వాసుదేవరెడ్డికి సంబంధమేలేని వ్యవహారంలో ఆయన కావాలనే చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టాడు. చంద్రబాబు ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తే.. అది అవినీతి అంటారా? ఇలాంటి వాళ్లను వదిలిపెట్టాలా? తప్పుచేసిన వారిని ఎక్కడున్నా వదిలిపెట్టం.

టీడీపీ ప్రభుత్వం మనసా.. వాచా.. కర్మణా ప్రజల కోసమే పనిచేస్తుంది. వై.వీ. సుబ్బారెడ్డి, మిథున్‌రెడ్డి, అయోధ్య రామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిలను రాష్ట్రానికి సామంత రాజులుగా నియమించిన జగన్‌రెడ్డి, వారిద్వారా నాలుగున్నరేళ్లలో లక్షల కోట్లు దోచేశాడు. వైసీపీలోని దళిత, బీసీ నేతలు.. ఆయా వర్గాల మంత్రులు,పేరుకే నాయకులని అచ్చెన్నాయుడు ఎద్దేవాచేశారు.

---

## సుప్రీంకోర్టు వ్యాఖ్యలను

# వక్రీకరిస్తున్న నీలి మీడియా

- **చంద్రబాబును రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉంచాలన్న సీఐడి వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది**
- **బెయిల్ రద్దుపై వెంటనే విచారణ చేపట్టాలన్న అభ్యర్థననూ తోసిపుచ్చింది**
- **అయినా నీలి మీడియా తప్పుడు ప్రచారం**

అమరావతి: సుప్రీంకోర్టు వ్యాఖ్యలను నీలి మీడియా వక్రీకరిస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రజలకు జగన్‌రెడ్డి మంచి చేసి వుంటే, 99శాతం మేనిఫెస్టో అమలు చేసి ఉంటే.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నాలు ఎందుకు చేస్తున్నారని మండిపడ్డారు. నీలి మీడియాలో అబద్ధపు ప్రచారాలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. చంద్రబాబును రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉంచాలన్న సీఐడీ వాదనను సుప్రీంకోర్టు మంగళవారం తిరస్కరించిందని చెప్పారు. బెయిల్‌రద్దుపై వెంటనే విచారణ చేపట్టాలన్న సీఐడి వాదనను కూడా సుప్రీంకోర్టు తిరస్కరించిందన్నారు. విచారణను డిసెంబర్ 8కి వాయిదా వేసిందన్నారు. చంద్రబాబు రాజకీయ కార్యకలా పాలు, ప్రజా కార్యక్రమాలపై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించలేదని స్పష్టంచేశారు. చంద్రబాబు బహిరంగ సభల్లో పాల్గొనరాదని సుప్రీంకోర్టు చెప్పినట్టు నీలి మీడియా సాక్షిలో అబద్ధపు స్క్రోలింగ్స్ ఇచ్చారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 99శాతం మేనిఫెస్టో హామీలు అమలుచేసి ఉంటే, లక్షల కోట్ల కుంభకోణాలు చేయకుండా ఉండి ఉంటే చంద్రబాబు ప్రజా పర్యటనలను అడ్డుకోవాల్సిన అవసరం లేదు కదా అని ప్రశ్నించారు. తన ప్రజా వ్యతిరేక విధానాలు, లక్షల కోట్ల లూటీని కప్పిపెట్టుకోవడానికే జగన్‌రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేసి సీఐడీతో చంద్ర బాబుపై అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. దొంగే దొంగ దొంగ అని అబద్ధపు ప్రచారాలు నీలి మీడియా ద్వారా చేస్తున్నారని చెప్పారు. తన అవలక్షణాల్ని ఎదుటివారికి అంటకట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ నైజమని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు.

---

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరం: యనమల

- **అప్పుల్లో, గ్యారెంటీల్లో దేశంలోనే నెంబర్ 1గా ఏపీ**
- **ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వ గ్యారెంటీలు రాజ్యాంగ విరుద్ధం**
- **ఈ ప్రభుత్వం దిగిపోయేనాటికి రూ.2 లక్షల కోట్లకు చేరనున్న గ్యారెంటీలు**
- **వచ్చే ఏడాది మార్చికి రూ.10 లక్షల కోట్లకు రాష్ట్ర అప్పులు**
- **ఏడాదికి రూ.50 వేల కోట్ల మేర రుణ వాయిదాలు చెల్లించాల్సిన పరిస్థితి**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, అప్పుల భారం లెక్కలేనంతగా పెరిగిందని శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు అన్నారు. దీనిపై శ్వేతపత్రం కోరుతూ గతంలో తానురాసిన లేఖలకు ఆర్థిక మంత్రి, కార్యదర్శుల నుండి జవాబు రాకపోవడం వల్ల ఆర్థిక పరిస్థితిపై తమ అంచనాలు సరైనవిగానే భావిస్తున్నామని మంగళవారం ఒక ప్రకటనలో యనమల పేర్కొన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం 2024 మార్చి నాటికి 10 లక్షల కోట్ల అప్పు, సంవత్సరానికి రూ.50 వేల కోట్ల వాయిదా కట్టే పరిస్థితిని తీసుకువస్తుంది.దీనికి అదనంగా ఎడాపెడా ప్రభుత్వ గ్యారెంటీల పేరుతో రుణాలకు ఎగపడుతోంది. 2018-19 నాటికి ప్రభుత్వ గ్యారెంటీలు రూ.50వేల కోట్ల లోపు ఉంటే గత సంవత్స రం అంతానికి రూ.1,50,000కోట్లు దాటాయి. ఈ ప్రభుత్వం 2024లో దిగిపోయే నాటికి గ్యారెంటీలు రూ.2 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని యనమల ఆందోళన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. ప్రభుత్వ గ్యారెంటీలు నిర్దిష్ట ప్రాజెక్టుల కోసం మాత్రమే ఇవ్వాలి. ఈ ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల పేరుతో అప్పులు తెచ్చి వాటిని చెప్పిన పనులకు వినియోగించకుండా తనరెవెన్యూ ఖర్చులకు వినియోగించుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం, అప్పులు ఇచ్చిన బ్యాంకులు, కాగ్ వంటి సంస్థలు వీటిని నియంత్రించాలి. ఏ పనుల కోసం అప్పు తీసు కున్నారో.. ఆ పనులకు మాత్రమే ఉపయోగించేలా పర్యవేక్షించడం అప్పు ఇచ్చిన బ్యాంకులు, సంస్థల బాధ్యత.అది వారు పాటించకపోతే భవిష్యత్‌లో చాలా పర్యవసానాలు ఉంటాయని గుర్తుంచుకోవాలని యనమల హితవు పలికారు.

కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వ గ్యారెంటీలు ప్రైవేటు కంపెనీలకు, సంస్థలకు ఇవ్వడం నిషిద్ధం. దీనిని ఉల్లంఘించి తమకు నచ్చిన కాంట్రాక్టు సంస్థలకు బ్యాంకు గ్యారెంటీలు ఇస్తున్నారని వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలా చేయటం రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధం. ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వ గ్యారెంటీలు ఇస్తే అది రాజ్యాంగ ఉల్లంఘన అవుతుంది. ఎఫ్.ఆర్.బి.ఎం చట్ట పరిమితులను కూడా యథేచ్ఛగా పెంచి పరిమితులు దాటి మరీ ఇస్తున్న ప్రభుత్వ గ్యారంటీలు రాష్ట్ర భవిష్యత్ ను శాశ్వ తంగా దెబ్బ తీస్తాయి. ఈ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ప్రభుత్వ గ్యారెంటీలు, ఆ నిధులను ఏ ప్రయోజనాలకు వెచ్చించారో తెలియ జేస్తూ శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని యనమల డిమాండ్ చేశారు.

# యువగళం-జనవాణి
# 211 వ రోజు




## 28-11 -2023

**ముమ్మిడివరం, ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.**
**యువతను నిండా ముంచిన నయవంచకుడు జగన్‌కు ఓటుతో బుద్ధి చెప్పండి!**

ఈరోజు పేరూరు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించి అమలాపురం పట్టణం మీదుగా ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గంలోకి అడుగుపెట్టాను. గత రెండురోజులుగా కోనసీమలోని రాజోలు, పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాల ప్రజలు కుటుంబసభ్యుడి మాదిరిగా నాపై చూపిన అభిమానాన్ని జీవితంలో మరువలేను. మార్గమధ్యలో అనాతవరం గ్రామానికి చెందిన నల్లా ధనలక్ష్మి తమ గోడు చెబుతూ... నేను ఒంటరి మహిళను. నా బిడ్డ అనారోగ్యం పాలుకావడంతో ఆసుపత్రిలో చేర్పించాను. ఆరోగ్యశ్రీ కింద వర్తించదని చెప్పడంతో రూ.3.5లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించాను, అయినా చనిపోయాడు. నా కూతురు పెళ్లీడుకు వచ్చిన కుమార్తె ఉంది, కట్నం ఇచ్చే స్తోమత లేకపోవడంతో ఆమెకు పెళ్లి కూడా చేయలేకపోతున్నానని కన్నీళ్ల పర్యంతమైంది. మైపాల చెరువు గ్రామానికి చెందిన సలోమి తమ కష్టాలను చెబుతూ... 2018లో మా బాబుకి బెస్ట్ అవెయిలబుల్ స్కీం కింద మంచి స్కూలులో ఫ్రీ సీటు వచ్చింది. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ పథకం రద్దు చేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు ఫ్రీ సీటు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. దీంతో ప్రతిఏటా రూ.35వేలు చెల్లించాల్సి వస్తోందని వాపోయింది. ముమ్మడివరానికి చెందిన మహాలక్ష్మి అనే చెల్లి మాట్లాడుతూ... ఫీజు రీయింబర్స్ మెంట్ విధానంలో జాయింట్ అకౌంట్ విధానాన్ని తీసుకొచ్చారు. అది ఎందుకు తీసుకొచ్చారో అర్థం కావడం లేదు. దీనివల్ల తాము తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని బాధపడింది. బాలు అనే తమ్ముడు తమ ఆవేదనను చెబుతూ%'%'% నేను పీజీ చదువుతున్నా, ఫీజు రీయింబర్స్ మెంట్ రాక ఇబ్బంది పడుతున్నానని తెలిపాడు. అడ్డగోలు నిబంధనలతో పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్న జగన్ కి గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

పాదయాత్ర దారిలో కామనగరువుకు చెందిన నరహరిశెట్టి విజయకుమారి బాధలనుచెబుతూ... తాము నివసించే అబ్బిరెడ్డికాలనీలో వర్షం వస్తే వర్షపు నీరు రోడ్లుపై నిలబడి చెరువును తలపిస్తోంది. సైడు కాల్వలు, తాగు నీటి సమస్యపై కలెక్టరుకు చెబితే, కింది స్థాయిలోనే మాట్లాడుకోండని అన్నారు. మా కాలనీలో సుమారు 500కుటుంబాలు నివాసం ఉంటున్నాము. క్యాన్ రూ.20 పెట్టి తాగునీరు కొనాల్సి వస్తోంది. ఎండాకాలంలో ట్యాంకర్లు కూడా సరిగారావడం లేదని తెలిపింది. మైపాలచెరువు గ్రామానికి చెందిన వీర వెంకటలక్ష్మి మాట్లాడు తూ...మాగ్రామంలో సుమారు 100కు పైగా ఇళ్లు ఉన్నాయి. మంచినీటి సౌకర్యం లేదు. మంచినీళ్ల కొనుగోలుకే మా కష్టార్జితమంతా ధార బోయాల్సి వస్తోంది. మా గ్రామానికి 3కిలోమీటర్ల దూరంలో ఉన్న బొండగూడ తూము నుంచి పైపులైను వేసేఅవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదని చెప్పింది. గోదావరి చెంతనే ఉన్నా ప్రజలకు గుక్కెడు నీళ్లివ్వలేని చేతగాని ప్రభుత్వం అధికారంలో ఉండటం దురదృష్టకరం. టిడిపి అధికారంలోకి రాగానే ఇంటింటికీ కుళాయి ఏర్పాటుచేసి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని నేను మాట ఇస్తున్నాను.

భట్నవిల్లిలో యువతతో సమావేశమై వారి మనోభావాలను తెలుసుకున్నాను. లా విద్యార్థి పాపిరెడ్డి మాట్లాడుతూ... చంద్రబాబు ఉన్నప్పుడు ఐటీ అభివృద్ధి చేశారు, ఇప్పుడు మాకు ఉద్యోగాలు కావాలి, ఉద్యోగాలిస్తే మేమే ప్రభుత్వానికి పన్నులు కడతామని చెప్పాడు. కార్తీక్ మాట్లాడుతూ... అధికారంలోకి వస్తే ప్రతి యేటా జనవరిలో జాబ్ కేలండర్ విడుదల చేస్తామని చెప్పిన జగన్...సాక్షి కేలండర్ మాత్రం క్రమం తప్పకుండా విడుదల చేస్తున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించాలని కోరాడు. జగదీష్ మాట్లాడుతూ ఒంగోలు రిమ్స్ లో మెడికల్ విద్యార్థులు గంజాయి తాగి కొట్టుకున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక గంజాయి ఎక్కడబడితే అక్కడ దొరుకుతోందని ఆందోళన వ్యక్తంచేశాడు. కొమరగిరిపట్నంకు చెందిన వెంకటేష్ మాట్లాడుతూ... నేను నిరుద్యోగిని, నాకు 36 ఏళ్లు. చంద్రబాబు ఉన్నప్పుడు 2 డీఎస్సీలు విడుదల చేశారు. అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ వదులుతానని జగన్ మమ్మల్ని మోసగించాడు. మీ ప్రభుత్వం వచ్చాక డీఎస్సీ ఇచ్చి తనలాంటి వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలని విన్నవించాడు. జగన్మోహన్ రెడ్డి అంటేనే అబద్ధాలు, మోసం, వంచనలకు ప్రతిరూపం. అధికారంలోకి వచ్చాక ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, 2.30లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానని చెప్పి, కుర్చీ ఎక్కాక నిరుద్యోగులను నట్టేట ముంచాడు. మరో 3నెలల్లో చంద్రబాబు నేతృత్వంలో రాబోయే ప్రగతిశీల ప్రభుత్వం ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడమేగాక, నెలకు రూ.3వేల చొప్పున భృతి ఇచ్చి నిరుద్యోగులకు అండగా నిలుస్తుంది.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

| ఇప్పటి వరకు నడిచిన దూరం: | మంగళవారం నడిచిన దూరం: | 212వ రోజు |
|---|---|---|
| 2886.3 కి.మీ. | 18.5 కి.మీ. | 29-11-2023) అమలాపురం/ముమ్మడివరం అసెంబ్లీ నియోజకవర్గాలు |

**ఉదయం**

10.00 – ముమ్మడివరం ఉమెన్స్ డిగ్రీ కాలేజి వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభం.

10.15 – ముమ్మడివరం కొండమ్మ చింత సెంటర్‌లో డ్వాక్రామహిళలతో భేటీ.

10.30 – ముమ్మడివరం ఎన్టీఆర్, బాలయోగి విగ్రహాల వద్ద గౌడలతో సమావేశం.

11.00 – ముమ్మడివరం సెంటర్‌లో బహిరంగసభ, యువనేత లోకేష్ ప్రసంగం.

12.45 – ముమ్ముడివరం పల్లెపాలెం సెంటర్ లో దళితులతో సమావేశం.

1.30 – కొమనాపల్లి సెంటర్‌లో స్థానికులతో సమావేశం.

2.30 – అన్నంపల్లి సెంటర్‌లో మాదిగ సామాజికవర్గీయులతో భేటీ.

3.30 – మురమళ్ల సెంటర్‌లో బుడగ జంగాలతో సమావేశం.

3.45 – మురమళ్లలో భోజన విరామం.

**సాయంత్రం**

5.00 – మురమళ్ల నుంచి పాదయాత్ర కొనసాగింపు.

6.00 – కొమరగిరిలో స్థానికులతో సమావేశం.

7.15 – ఎదుర్లంక సెంటర్ లో స్థానికులతో సమావేశం.

7.30 – పాత ఇంజరం వద్ద పాదయాత్ర 2900 కి.మీ.లకు చేరిక, శిలాఫలకం ఆవిష్కరణ.

9.00 – సుంకరపాలెం విడిది కేంద్రంలో బస.

## 'దొంగ సాయిగా' అంటూ విజయసాయిరెడ్డిపై
# అయ్యన్నపాత్రుడు ఘాటు వ్యాఖ్యలు

- **ఎవరు నడవమన్నారో అంటూ లోకేశ్ పై విజయసాయి సెటైర్లు**
- **మీ అల్లుడు నత్తి పకోడీగాడిని ఎవరు నడవమన్నారంటూ అయ్యన్న కౌంటర్**
- **3 నెలల తర్వాత ఏ దేశం పారిపోదామా అని ప్లాన్లు వేస్తున్నావట అంటూ ఎద్దేవా**

టీడీపీ యువనేత నారా లోకేశ్‌ను ఉద్దేశించి వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఘాటుగా స్పందించారు. ఎవరు నడమవన్నారో,ఎందుకు పెట్టుకున్నారో యువగళం యాత్ర అంటూ విజయసాయి మంగళవారం


12:18 67%
Post
Ayyanna Patrudu @AyyannaPatruduC
మీ అల్లుడు నత్తి పకోడీగాడిని అప్పుడు ఎవరు నడవమన్నారు దొంగ సాయి! కనిపించినవాళ్లకల్లా ముద్దులు పెట్టి, మూతులు నాకి మీ అల్లుడు ఎందుకు చేశాడురా పాడెయాత్ర. నడవలేక కోర్టు వాయిదాల పేరుతో యాత్రని వాయిదా వేసుకోవడం మీ దొంగల్లుడికే చెల్లు. పీకల్లోతు కేసుల్లో ఇరుక్కుని, అధికారంపోతే నీ బతుకేంటో తెలియక మెదడువాపు వ్యాధి వచ్చి పిచ్చి ట్వీట్లు వేస్తున్న దొంగసాయి..మూడు నెలల తరువాత ఏ దేశం పారిపోదామా అని ప్లాన్లు వేస్తున్నావట! సప్తసముద్రాల అవతల దాక్కున్నా లాక్కొచ్చి తిన్నదంతా కక్కించి, పేలిన ప్రతీ తప్పుడు కూతకీ వాత పెట్టించీ..బొక్కలో వేస్తాంరా దొంగ సాయిగా. @VSReddy_MP
Translate post
Vijayasai Reddy V @VSReddy_MP · 2h
ఎవరు నడవమన్నారో, ఎందుకు పెట్టుకున్నారో యువగళం యాత్ర. నడక భారమై బిత్తర సవాళ్లు విసురుతున్నారు లోకేశ్ గారు. గాలికుంటు, బ్లూ టంగ్ వ్యాధులేమైనా సోకి నాలుక వాచిందేమో టెస్ట్ చేయించుకోండి చినబాబు. ఛాలెంజికి కూడా ఒక స్థాయి ఉండాలి.
12:17 · 28 Nov 23 · 16 Views
1 Repost 1 Like
Post your reply

ఉదయం ట్వీట్‌చేశారు. యువగళం పాదయాత్రలో నడక భారమై లోకేశ్ బిత్తర సవాళ్లు విసురుతున్నాడని విజయసాయి ఎద్దేవాచేశారు.గాలికుంటు,బ్లూటంగ్ వ్యాధులేమైనా సోకి నాలుక వాచిందేమో టెస్ట్‌చేయించుకోండి చిన బాబూ అని వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలపై అయ్యన్నపాత్రుడు ఘాటుగా స్పందించారు.

మీ అల్లుడు నత్తి పకోడీగాడిని అప్పుడు ఎవరు నడవమన్నారు దొంగసాయి? అని అయ్యన్న ప్రశ్నించారు. కనిపించినవాళ్లకల్లా ముద్దులు పెట్టి, మూతులు నాకి మీ అల్లుడు ఎందుకు చేశాడురా పాడెయాత్ర అని దుయ్యబట్టారు. నడవలేక కోర్టు వాయిదాల పేరుతో యాత్రని వాయిదా వేసుకోవడం మీ దొంగల్లుడికే చెల్లు అని అన్నారు. పీకల్లోతు కేసుల్లో ఇరుక్కుని, అధికారం పోతే నీబతుకేంటో తెలియక మెదడువాపు వ్యాధివచ్చి పిచ్చి ట్వీట్లు వేస్తున్న దొంగసాయి... మూడు నెలల తరువాత ఏదేశం పారిపోదామా అని ప్లాన్లు వేస్తున్నావట అని ఎద్దేవా చేశారు. సప్తసముద్రాల అవతల దాక్కున్నా లాక్కొచ్చి తిన్నదంతా కక్కించి, పేలిన ప్రతీ తప్పుడు కూతకీ వాత పెట్టించి... బొక్కలో వేస్తాం రా దొంగ సాయిగా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

X COUNTER

## 14 కేసుల్లో ఏ2గా జైల్లో చిప్పకూడు తిన్న విజయసాయిరెడ్డి మాపై విమర్శలు చేయడమా?

**ఇంతకంటే సిగ్గుచేటు మరోకటి ఉంటుందా? ఎక్స్ వేదికగా మండిపడ్డ సోమిరెడ్డి**

సామాజిక మాధ్యమైన ఎక్స్ వేదికగా వైసీపీ ముఖ్యనేత విజయసాయిరెడ్డికి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సొమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటుగా జవాబు ఇచ్చారు. పద్నాలుగు సీబీఐ కేసుల్లో ఏ2గా జైల్లో చిప్పకూడు తిన్నా విజయసాయిరెడ్డిలో ఏమాత్రం మార్పు రాలేదు. ఆదాన్ సారాయి వ్యాపారంలో అల్లుడు కోసం బ్రోకర్ గా వ్యవహరించిన వ్యక్తి సైతం నేడు యువగళం పాదయాత్రపై విమర్శలు

Somireddy Chandra Mohan Reddy @Somireddycm · 1h
పద్నాలుగు సీబీఐ కేసుల్లో జైలుకెళ్లిన ఆడిటర్వి. ఆదాన్ సారాయి వ్యాపారంలో అల్లుడికి బ్రోకర్వి. మా లోకేష్ బాబును విమర్శించే స్థాయి నీకెక్కడిది విజయసాయీ
Vijayasai Reddy V @VSReddy_MP · 8h
ఎవరు నడవమన్నారో, ఎందుకు పెట్టుకున్నారో యువగళం యాత్ర. నడక భారమై బిత్తర సవాళ్లు విసురుతున్నారు లోకేశ్ గారు. గాలికుంటు, బ్లూ టంగ్ వ్యాధులేమైనా సోకి నాలుక వాచిందేమో టెస్ట్ చేయించుకోండి చినబాబు. ఛాలెంజికి కూడా ఒక స్థాయి ఉండాలి.

చేయడం సిగ్గుచేటు కాదా? అని మండిపడ్డారు. చంద్రబాబును, లోకేష్‌ను విమర్శించే స్థాయి ఏ2 (విజయసాయిరెడ్డి)కి లేదన్న విషయాన్ని తెలుసుకుంటే మంచిదని విజయసాయిరెడ్డి ఎక్స్ వేదికగా చేసిన కామెంట్‌కు సోమిరెడ్డి దీటుగా బదులిచ్చారు.

## కిరాయి మూకలను పాడి రైతులుగా చూపించడమా?

**ఎక్స్ వేదికగా ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కౌంటర్**

జగన్‌రెడ్డిపాడి రైతులను నిలువునా మోసం చేస్తున్నారని, రాష్ట్రంలోని డెయిరీలకు రూపాయి కూడా సాయం చేయని జగన్.. గుజరాత్ లోని అమూల్ కు అప్పణంగా రూ. 6 వేల కోట్లు కట్టబెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మండిపడ్డారు. సామాజిక మాధ్యమైన ఎక్క వేదికగా వైసీపీ సోషల్ మీడియా సంగం డెయిరీపై చేసిన కామెంట్ కు నరేంద్ర కుమార్ కౌంటర్ ఇచ్చారు. " స్క్రిప్ట్ రాసి, ప్లకార్డులు ఇచ్చి కిరాయి మూకలను పాడి రైతులుగా చూపిస్తూ ఇంకా ఎన్ని డ్రామాలు చేస్తారో... ఇలాంటి వాళ్ళకి పోలీసులను బాడీగార్డులను చేసేశారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి" అని హ్యాష్ ట్యాగ్ చేశారు.







# అమలాపురంలో యువనేతకు బ్రహ్మరథం పట్టిన జనం

## అడుగడుగునా హారతులతో నీరాజనాలు పట్టిన మహిళలు ● నేడు ముమ్మిడివరం బహిరంగసభలో ప్రసంగించనున్న లోకేష్





అమలాపురం: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అమలాపురం ప్రజలు బ్రహ్మరథంపట్టారు.యువగళం పాదయాత్ర 211వ రోజు మంగళవారం అమలాపురం, ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కొనసాగించారు. పాదయాత్ర అమలాపురం పట్టణానికి చేరుకోగానే మహిళలు హారతులు పడుతూ యువనేతకు నీరాజనాలు పలికారు. అమలాపురం టౌన్‌లో యువనేతను చూసేందుకు జనం భారీగా రోడ్లపైకి వచ్చారు. రోడ్డుకి ఇరువైపు లా ఉన్న భవనాల పైకి ఎక్కి లోకేష్ కి అభివాదం చేశారు. తమకు సంఘీభావం తెలిపిన మహిళలు, యువత, వృద్ధులను కలుస్తూవారి సమస్యలను తెలుసు కున్నారు. విద్యుత్ ఛార్జీల బాదుడు తట్టుకోలేకపోతు న్నాం అంటూ లోకేష్ వద్ద మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, ఇంటి పన్ను, చెత్త పన్ను అంటూ ప్రభుత్వం సామాన్యుడిపై పెను భారం మోపుతోం దని మండిపడ్డారు. పెరిగిన ఖర్చులతో బతకడం కష్టంగా మారింది. మీ ప్రభు త్వం వచ్చిన తరువాత మాపై భారం తగ్గించాలి అని మహిళలు కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు. జగన్ 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచే శాడు. బిల్లు పట్టుకుంటే షాక్ కొడుతుంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గిస్తాం అని హామీ ఇచ్చిన లోకేష్. అనాతవరం వద్ద యువగళం పాదయాత్ర ముమ్మడివరం నియోజకవర్గంలోకి ప్రవేశించించింది. ముమ్మడివరం ఇన్‌ఛార్జి దాట్ల సుబ్బరాజు నేతృత్వంలో యువనేతకు కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. భారీ గజమాలలు, బాణాసంచాతో యువనేతను కార్యకర్తలు స్వాగతించారు. యువనేతను కలిసి వేదపండితులు ఆశీర్వచనం అందించారు. యువనేతతో ఫోటోలు దిగేందుకు మహిళలు, యువకులు పోటీపడ్డారు. లోకేష్ ను వివిధ సామాజికవర్గాల ప్రతినిధులు కలిసి సమస్యలు చెప్పుకున్నారు. మరో 3నెలల్లో జగన్ అరాచక పాలన అంతమవుతుంది, టీడీపీ-జనసేన నేతృత్వంలో రాబోయే ప్రజాప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని లోకేష్ భరోసా ఇచ్చారు. 211వరోజు యువనేత లోకేష్ 18.5 కి.మీ.ల మేర పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2886.3 కి.మీ.ల మేర పూర్తయింది. బుధవారం ముమ్మడివరం సెంటర్ లో నిర్వహించే బహిరంగసభలో లోకేష్ ప్రసంగించనున్నారు.




















# రాబోయే ఎన్నికల్లో యూత్ పవర్‌ను జగన్‌కు చూపాలి!

అమలాపురం: రాబోయే ఎన్నికలు రాష్ట్ర భవితకు ఎంతో కీలకం, యువత పవర్ ఏంటో యువఓటర్లు మొదటి సారి జగన్ కి చూపించాలని యువనేత నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. యువత, మహిళలు రాజకీయాల్లోకి రావాలి..మార్పు రావాలి అనుకోవడం కాదు... మార్పు కోసం మీరు ముందుకు రావాలని అన్నారు. అమలాపురం సమీపంలోని భట్నవిల్లిలో యువతతో జరిగిన ముఖాముఖి సమావేశంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... ఏపీలో ఇప్పుడు అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదు... రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారు. చంద్రబాబు హయాంలో ఏపీ జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా ఉండేది. జగన్ ఏపీ ని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా మార్చేశాడు. చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి కియా, ఫాక్స్ కాన్ లాంటి కంపెనీలు వచ్చాయి. జగన్ హయాంలో బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్ వచ్చాయి. టీడీపీ హయాంలో 6 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారు అని వైసీపీ ప్రభుత్వమే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేజీ నుండి పీజీ వరకూ సిలబస్ ప్రక్షాళన చేస్తాం. విద్యార్థి స్థాయి నుండే మహిళల విలువ తెలిపి గౌరవించే విధంగా ప్రత్యేక పాఠాలు ప్రవేశ పెడతాం. మహిళల్ని ఇబ్బంది పెట్టే వారిని శిక్షిస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

## పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానాన్ని అమలుచేస్తాం

విద్యా దీవెన, వసతి దీవెన అంటూ కొత్త పథకాలు తెచ్చి వ్యవస్థ ను జగన్ నాశనం చేసాడు. దీని వలన విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. టిడిపి , జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఫీజు రీయింబర్స్‌మెంట్‌పథకాన్ని ప్రారంభిస్తాం. టీడీపీ - జనసేన అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. జగన్ లా జాబ్ లెస్ క్యాలెండర్ కాదు... ప్రతి ఏడాది ఒక పద్ధతి ప్రకారం పెండింగ్ లో ఉన్న అన్ని ప్రభుత్వ పోస్టులు భర్తీ చేస్తాం. ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం.

## గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తాం!

నూతన విద్యా విధానం పేరుతో టీచర్ పోస్టులకు జగన్ కోత పెడుతున్నాడు. జగన్ భర్తీ చేస్తానని చెప్పిన 2.30 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల భర్తీ లేదు. జగన్ పుణ్యమా అని ఏపీ లో ప్రతి వీధిలో గంజాయి దొరుకుతోంది. స్కూల్ దగ్గర నుండి మెడికల్ కాలేజ్ వరకూ అందరినీ గంజాయి కి బానిసలుగా చేస్తుంది. టీడీపీ - జనసేన అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా అభివృద్ధి చేస్తాం. జగన్ పాలనలో ఆక్వా కి, వరి, ఇతర రైతులకు గిట్టుబాటు ధర లేదు.. ఏపీ లో కేవలం గంజాయి కి మాత్రమే గిట్టుబాటు ధర ఉందని లోకేష్ విమర్శించారు.

## ఎయిడెడ్ విద్యావ్యవస్థను నాశనం చేసిన జగన్

టీడీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు 3 వేల కోట్లు ఖర్చు చేశాం. జగన్ ప్రభుత్వం ఎయిడెడ్ వ్యవస్థ ను నాశనం చేసింది. టీడీపీ - జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైన మేర ప్రభుత్వ కాలేజీలు ప్రారంభిస్తాం. ఫిజియోథెరపీ విలువ నాకు పాదయాత్ర ప్రారంభించిన తరువాత తెలిసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫిజియథెరపీ పోస్టులు కల్పించేలా అధికారంలోకి వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## రాజధాని లేని రాష్ట్రంగా మార్చేశారు!

ఆంధ్రప్రదేశ్ రాజధాని అని ఎవరైనా అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా చేసాడు. చంద్రబాబు అమరావతి ని



రాజధానిగా ప్రకటించి ఇతర జిల్లాల్లో అభివృద్ధి వికేంద్రీకరణ చేసారు. జగన్ ప్రభుత్వం అడ్వకేట్లను కూడా ఇబ్బంది పెడుతోంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూవివాదాల పరిష్కారం కోర్టులో కాకుండా రాజకీయ నాయకులు ప్రమేయంతో జరిగే వ్యవస్థ తీసుకురావాలని అనుకుంటున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల ఆస్తుల పై పెత్తనం చెయ్యాలని జగన్ ఆలోచిస్తున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ తెచ్చిన కొత్త ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తాం.

రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం బాబువల్లే సాధ్యం

జగన్ పాలన ముగిసే సరికి ఏపీ అప్పు రూ. 12 లక్షల కోట్ల కు చేరుతుంది. జగన్ గ్రోత్ ఇంజిన్ ని ఆపేసాడు. జగన్ వలన రాష్ట్రం పరువు పోయింది. అమర్ రాజా లాంటి అనేక కంపెనీలను పక్క రాష్ట్రానికి తరిమేశాడు. విశాఖ మిలీనియం టవర్స్ కి నేను తెచ్చిన ఐటి కంపెనీలకు తరిమేసి సచివాలయం చేస్తానని జగన్ అంటున్నాడు. రాష్ట్రం పై పోయిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అంత సులభం కాదు. రాష్ట్రం పరువు నిలబెట్టడం ఒక్క చంద్రబాబు గారితోనే సాధ్యమని లోకేష్ అన్నారు.

## అభివృద్ధి-సంక్షేమాలను అమలుచేస్తాం

అభివృద్ధి, సంక్షేమం టీడీపీకి జోడెద్దుల బండి. టీడీపీ-జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. దివంగత బాలయోగి అమలాపురం రైల్వే లైన్ కోసం ఎంతో కృషి చేశారు. కానీ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. 2014లో అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్రాన్ని ఒప్పించి చంద్రబాబు పనులు ప్రారంభించేలా చేసారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత పనులు నిలిపేశారు. 25 కి 25 పార్లమెంట్ సీట్లు టీడీపీకి ఇవ్వండి. అధికారంలోకి వచ్చిన మూడేళ్ల లో అమలాపురం రైల్వే లైన్ తో పాటు మెరుగైన రోడ్లు వేస్తాం.

## యువతతో ముఖాముఖిలో వ్యక్తమైన అభిప్రాయాలు

జాబ్ క్యాలెండర్ ఇస్తానని జగన్ మోసం చేసారు. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీచేయండి. జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. మీ ప్రభుత్వం వచ్చాక భద్రత కల్పించండి. టీడీపీ హయాంలో 2 డీఎస్సీ లు ఇచ్చారు. జగన్ చెప్పిన మెగా డీఎస్సీ ఇప్పటి వరకూ రాలేదు. వయస్సు అయిపోతుంది. అనేక సార్లు ప్రభుత్వాన్ని వేడుకున్నా ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చెయ్యలేదు. నిరుద్యోగ రత్నాలు అంటూ జగన్ పాలన లో కానిస్టేబుల్, ఉపాధ్యాయ ఇతర పోస్టులు భర్తీ చెయ్యలేదు అంటూ తాను తయారు చేసిన పోస్టర్‌ని ఒక యువకుడు లోకేష్‌కి చూపించాడు.

## గంజాయి ఎక్కువైంది!

రాష్ట్రంలో గంజాయి ఎక్కువ అయ్యింది. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత దీనిని కంట్రోల్ చేయండి. ఫిజియోథెరపీ చదివిన విద్యార్థులకు కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉద్యోగాలు, ప్రాక్టీస్ చేసేలా విధానం తీసుకురావాలి. ఎయిడెడ్ విద్యా వ్యవస్థను జగన్ ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసింది. దీని వలన ఎంతో మంది విద్యకు దూరం అవుతున్నారు. విద్యా దీవెన, వసతి దీవెన వలన అనేక ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పుడు జాయింట్ అకౌంట్ అంటూ కొత్త రూల్స్ పెడుతున్నారు. మాకు నిరుద్యోగ భృతివద్దు... ఉద్యోగాలు కావాలి. జగన్ ప్రభుత్వం పీజీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేసి ఉన్నత విద్య లేకుండా చేసారు. మహిళలు రాజకీయాల్లోకి వచ్చేలా ప్రోత్సహించండి. అమలాపురానికి ట్రైన్ సౌకర్యం ఉంటే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది.

**భవ్య:** అమలాపురంలో అన్ని అవకాశాలున్నాయి.. కానీ రైల్వే సదుపాయం లేదు. జిల్లాలో కొబ్బరి, రొయ్యలు ఎగుమతి పెంచాలంటే రవాణా సదుపాయం పెరగాలి. దీనికి రైల్వే సదుపాయం ఉండాలి.

**పాపిరెడ్డి, లా స్టూడెంట్:** ఏ ప్రభుత్వం వచ్చినా నిరుద్యోగ భృతిఇస్తాం అంటున్నారు. మాకు ఉద్యోగాలు కావాలి.చంద్రబాబు ఉన్నప్పుడు ఐటీ అభివృద్ధి చేసి ఉద్యోగాలిచ్చారు. మాకు ఉద్యోగాలిస్తే మేమే ప్రభుత్వానికి పన్నులు కడతాం. మా తమ్ముడుకు ఓ ప్రభుత్వ కాలేజీలో చదువుతున్నాడు. కనీసం సదుపాయాలు లేవు. మాకు ఉపాధి కావాలి నిరుద్యోగ భృతి వద్దు. జ్యుడిషరీని ఈ ప్రభుత్వం పడుకోబెట్టింది. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌లో ఇబ్బంది పడాల్సి వస్తుంది.

**బాలు:** నేను పీజీ చదువుతున్నా..మాకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రావడంలేదు. నాలా చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. మీ ప్రభుత్వం వచ్చాక పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ సౌకర్యం కల్పిస్తారా.?

**సాత్విక:** అన్నిరంగాల్లో మహిళలు ముందున్నారు. కానీ రాజకీయాల్లోకి రావాలంటే భయపడుతున్నారు. ఎన్నో మాటలతో దాడులు చేస్తున్నారు. మీ అమ్మా, భార్యనూ కించపరిచేలా పోస్టులు పెట్టారు. మీరొచ్చాక ఏమైనా మార్పులు తీసుకొస్తారా?

**కార్తిక్:** ప్రతి యేటా జనవరిలో జాబ్ కేలండర్ విడుదల చేస్తామని.. సాక్షి కేలండర్ విడుదల చేస్తున్నారు. మీ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తారా? ఈ ప్రభుత్వ వచ్చాక అగ్రికల్చర్ నోటిఫికేష్ ఒక్కసారి కూడా రాలేదు.

**సాన్వి:** మహిళలు, యువతులు ఇంటి నుండి బయటకు రావాలంటే భయపడుతన్నారు.మీ అమ్మ,భార్యపైనే ఈ ప్రభుత్వం రకరకాలుగా ఇబ్బంది పెడుతోంది. అలాంటిది మాలాంటిసామాన్యుల పరిస్థితి ఏంటి?

**అనూష, మెడికల్ స్టూడెంట్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ మెడికల్ డాక్టర్‌ను పెట్టారు... కానీ డెంటల్ సమస్య వస్తే చూపించుకునేందుకు డెంటల్ డాక్టర్ల నియామకాలు లేవు. ప్రాథమిక, ఏరియా ఆసుపత్రుల్లో డెంటల్ డాక్టరును నియమిస్తే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది.

**వెంకటేశ్, కొమరగిరిపట్నం గ్రామం:** నేను నిరుద్యోగిని నాకు 36ఏళ్లు. చంద్రబాబు ఉన్నప్పుడు 2 డీఎస్సీలు విడుదల చేశారు. నేను వస్తే మెగా డీఎస్సీ వదులుతానని జగన్ నయవంచన చేశాడు. టీచర్ పోస్టుల కోసం మేము రోజూ పోరాడాల్సి వస్తోంది. 2008 నాటి పెండింగ్ పోస్టులు భర్తీ చేసి ఇప్పుడు చేపట్టినట్లు చెప్తున్నారు. 23వేల ఉద్యోగాల మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలచేస్తానని జగన్ అన్నారు. కానీ ఇప్పుడు సచివాలయ ఉద్యోగాలు ఇచ్చాం కదా అని చెప్తున్నారు. మీ ప్రభుత్వ వచ్చాక డీఎస్సీ నిర్వహించాలి. నవరత్నాలు అని చెప్పే సీఎం నిరుద్యోగ రత్నాల గురించి చెప్పాలి.

**సాయికళ్యాణి, డిగ్రీ విద్యార్థి:** డిగ్రీ సిలబస్ ప్రతి యేటా మారుతోంది.. దీంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. సిలబస్ ఒకే విధంగా ఉంటే ఇబ్బంది ఉండదు.ఫీజు రియింబర్స్ కావాలా...ల్యాప్ ట్యాప్ కావాలా అని అడుగుతున్నారు. పేద విద్యార్థులంతా రీయింబర్స్ అడుగుతున్నారు. కానీ ల్యాప్ టాప్ లు కూడా అవసరం ఉంది. మీ ప్రభుత్వం వస్తే ల్యాప్ టాప్‌లు ఇస్తారా.?

**జగదీష్:** ఒంగోలు రిమ్స్‌లో గంజాయి తాగి విద్యార్థులు కొట్టుకున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక గంజాయి ఎక్కడబడితే అక్కడ దొరుకుంతుంది. మీ ప్రభుత్వ వచ్చాక ఏం చర్యలు తీసుకుంటారు?

**లోకేష్:** నేను ఫిజియోథెరపీ మూడో సంవత్సరం చేస్తున్నా. ప్రతి ఆసుపత్రిలో ఫిజియోథెరపీ ఏర్పాటుచేస్తే మాకు ఉద్యోగాలు దొరుకుతాయి.మీ ప్రభుత్వంలో మా ఫిజియోథెరపీలకు ఏం న్యాయం చేస్తారు.?

**శివగీతిక, కొత్తపేట:** టీడీపీ ప్రభుత్వంలో సైకిళ్లు ఇచ్చారు. కానీ ఈ ప్రభుత్వం రద్దుచేసింది. బస్సులు ఎక్కేసమయంలో అమ్మాయిలకు రక్షణ లేదు. ఉదయం ఒకసారి ఒక సమయానికి బస్సు వస్తే మరుసటిరోజు అదేసమయానికి రావడం లేదు.. షెడ్యూల్ ప్రకారం ఒకే సమయంలో బస్సు ఏర్పాటు చేయాలి.

**పృధ్వీ:** అమలాపురంలోని ఎస్.కే.పీఆర్ ప్రభుత్వ కాలేజీని ప్రైవేటు కాలేజీగా మార్చారు.దీంతో పేద విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారు. కొందరు చదువులు మానేసి పనులకు వెళ్తున్నారు.

**సాయి:** మాకు ఉన్న సమస్యలపై గతంలో ప్రభుత్వానికి కాల్ చేసి గట్టిగా నిలదీసి అడిగాను. కాల్ రికార్డు చేసుకుని ఇంటికి వచ్చి నన్ను పోలీసులు తీసుకెళ్లారు. వారం రోజులు జైల్లో పెట్టి శారీరకంగా ఇబ్బంది పెట్టారు.

**కె.దుర్గారెడ్డి, కోడుపాడు, అమలాపురం నియోజకవర్గం :** ఎస్.కే.పీర్ కాలేజీలో ఈ యేడాది హెచ్ఈసీ చేరాను. కానీ సదుపాయాలు సరిగా లేక మానేశాను. తర్వాత ఐటీఐ చదువుతాని మా నాన్నతో చెప్తే చదువు మానేయమన్నారు. చదివితే అదే కాలేజీలో చదువు లేకుంటే వద్దన్నారు. టీసీ తీసుకుని ఖాళీగా ఉంటూ పని చేసుకుంటున్నా. మా నాన్న తాపీ మేస్త్రీ.. మాకు అంతగా ఆదాయం రాదు.

**మహాలక్ష్మీ, ముమ్మిడివరం:** ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంలో జాయింట్ అకౌంట్ విధానాన్ని తీసుకొచ్చారు.అది ఎందుకు తీసుకొచ్చారో అర్థం కావడం లేదు. ఫీజు విధానం కాలేజీతోనే ప్రభుత్వానికి అనుసంధానం ఉండేలా చేయాలి. కులాల వారీగా ఫీజు రీయింబర్స్ ఇస్తున్నారు. అందరికీ ఒకేలా ఇవ్వాలి.








# 35ఏళ్లు దాటితే ఏఏవై రేషన్ కార్డు ఇవ్వాలి: విభిన్న ప్రతిభావంతులు

అమలాపురం ముమ్మిడివరం గేటువద్ద విభిన్న ప్రతిభావంతుల సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మీరు అధికారంలోకి వచ్చాక వికలాంగుల పెన్షన్ ను రూ.3వేలు నుండి రూ.5వేలకు పెంచాలి. పుట్టుకతో రెండు కాళ్లు పనిచేయని వారికి పర్సంటేజ్ తో సంబంధం లేకుండా రూ.6వేలు పెన్షన్ ఇవ్వాలి. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో వెళ్లేందుకు ర్యాంపులు, విద్యుత్ సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలి. 2016 దివ్యాంగుల చట్టాన్ని అమలు చేయాలి. దివ్యాంగులకు పక్కాఇళ్లు, సబ్సిడీ లోన్లు మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలి. వివాహంతో సంబంధం లేకుండా 35ఏళ్లు దాటిన వికలాంగులకు ఏఏవై రేషన్ కార్డు ఇవ్వాలి. ప్రతియేటా వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలి. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి. వికలాంగుల రిజర్వేషన్ ను 5 శాతానికి పెంచాలి. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలి. చదువుతో సంబంధం లేకుండా మూడు చక్రాల మోటార్ వాహనాలు అందించాలి. మానసిక రుగ్మత కలిగిన వికలాంగులకు మండలస్థాయిలో మెరుగైన వైద్యం అందించాలి. నియోజకవర్గ పరిధిలో అర్హత కలిగిన వికలాంగులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వాలి.

**అన్ని విధాలుగా అండగా ఉంటాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో విభిన్న ప్రతిభావంతులను కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పర్సంటేజీల పేరుతో పెన్షన్లు కూడా తొలగించారు. దివ్యాంగులకు సబ్సిడీ లోన్లు నిలిపేసి ఆర్థికంగా దెబ్బతీశారు. దివ్యాంగులకు ట్రైసైకిళ్లు కూడా అందించలేని దిక్కుమాలిన ప్రభుత్వం అధికారంలో ఉండటం దురదృష్టకరం. టిడిపి అధికారంలోకి వచ్చాక దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ సైకిళ్లు, పరికరాలు అందిస్తాం. సొంతిళ్లు లేని దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు కట్టించి ఇస్తాం. విభిన్న ప్రతిభావంతుల రిజర్వేషన్లు చేయడంతోపాటు వివాహ ప్రోత్సాహకాలను పునరుద్ధరిస్తాం. మానసిక విభిన్న ప్రతిభావంతులకు వైద్య సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. దివ్యాంగులకు ఆసక్తి ఉన్నరంగాల్లో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తాం.

# రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి: శెట్టిబలిజ సామాజిక వర్గీయులు

అమలాపురం హైస్కూలు సెంటర్ లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా శెట్టిబలిజ సామాజికవర్గీయులు యువనేత లోకేష్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉభయగోదావరి జిల్లాల్లోని ప్రతి నియోజకవర్గంలో మా సామాజికవర్గ జనాభా 30నుంచి 40వేల వరకు ఉన్నాం. టిడిపి ప్రభుత్వ హయాంలో మా సామాజిక వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా కార్పొరేషన్ కు ఎటువంటి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక శెట్టిబలిజ కార్పొరేషన్కు రూ. వెయ్యికోట్లు కేటాయించాలి. అత్యధిక జనాభా కలిగిన మాకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలి. మా సామాజికవర్గ నాయకుడు దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి పేరిట అమలాపురం నియోజకవర్గంలో రెండెకరాల భూమి కేటాయించి, ప్రభుత్వ నిధులతో కళ్యాణ మండపం నిర్మించి ఇవ్వాలి.

**దామాషా పద్ధతిన నిధులు, రాజకీయ ప్రాధాన్యత**

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిసి కులాలు, కులవృత్తులను నిర్లక్ష్యం చేయడమేగాక తీవ్రమైన అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. కులానికొక కుర్చీలేని కార్పొరేషన్ ను ఏర్పాటుచేసి బిసిలకు జగన్మోహన్ రెడ్డి తీరని ద్రోహం చేశాడు. బిసిలకోసం ఖర్చుచేయాల్సిన రూ.75,760 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దామాషా పద్ధతిన శెట్టిబలిజలకు నిధులు కేటాయిస్తాం. రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తాం. అమలాపురంలో శెట్టిబలిజ కళ్యాణ మండపానికి స్థలం, నిధులు కేటాయిస్తాం.





# గ్రామ సమస్యలు పరిష్కరించాలి: అనాతవరం గ్రామస్తులు

ముమ్మిడివరం నియోజకవర్గం అనాతవరం గ్రామస్తులు యువనేత లోకేష్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ హయాంలో మా ప్రాంతంలో రూ.1.25కోట్లతో మంచినీటి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీన్ని నిలిపేశారు. మా గ్రామంలో సర్పంచ్ టీడీపీకి చెందిన వాడని జల్ జీవన్ మిషన్ పథకాన్ని నిలిపేశారు. మా ఇళ్లకు ఇవ్వాల్సిన మంచినీటి కుళాయి కనెక్షన్లు ఆపేశారు. గత ప్రభుత్వంలో మా ప్రాంతంలో రూ. 3.5కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. వైసీపీ వచ్చాక 3.5కిలోమీటర్ల సీసీరోడ్డు నిర్మాణాన్ని నిలిపేశారు. మా గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మించాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలు పరిష్కరించాలి.

**అభివృద్ధి పనులన్నీ పూర్తిచేస్తాం**

జగన్మోహన్ రెడ్డి కూల్చడం, నాశనం చేయడంతప్ప అభివృద్ధి చేయడం తెలియదు. టీడీపీ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నిలిపివేత జగన్ సైకోయిజానికి నిదర్శనం. టీడీపీ సర్పంచ్ ఉన్నాడని పేదవాళ్లకు మంచినీటి పథకాన్ని నిలిపేయడం దుర్మార్గం. మేం అధికారంలోకి వచ్చాక అనాతవరంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నీ పూర్తిచేస్తాం. ఇంటింటికీ మంచినీటి కుళాయి అందజేసి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. అనాతవరంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి చర్యలు చేపడతాం.



# రద్దుచేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించండి

## మాలమహానాడు ప్రతినిధులు

అమలాపురం రూరల్ భట్నవిల్లిలో పివి రావు మాలమహానాడు ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మీరు అధికారంలోకి వచ్చాక వైసిపి ప్రభుత్వం రద్దుచేసిన ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరించండి. అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించండి. ఎస్సీల్లో అత్యధిక జనాభా కలిగిన మాకు అన్యాయం చేసేలా కొన్ని స్వార్థపర శక్తులు తెరపైకి తెస్తున్న ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపవద్దని కోరుతున్నాం.

**27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం**

నా ఎస్సీలు, బిసిలు అంటున్న జగన్మోహన్రెడ్డి ఆయా వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నారు. దళితులకు చెందాల్సిన 27సంక్షేమ పథకాలను రద్దుచేయడమేగాక, రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమకు జరిగిన అన్యాయాలను ప్రశ్నించిన దళితులపై జగన్ సర్కారు తీవ్రమైన అణచివేత చర్యలకు పాల్పడుతోంది. టిడిపి అధికారంలోకి రాగానే జగన్ ప్రభుత్వం రద్దుచేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం. అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ ఎవైలబుల్ స్కూల్ పథకాలను పునరుద్ధరిస్తాం.

# ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి: గంగిరెద్దుల సంక్షేమ సంఘం ప్రతినిధులు

అమలాపురం పుల్లయ్య రామాలయం వద్ద ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా గంగిరెద్దుల కులస్తుల సంక్షేమ సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైన మా సామాజికవర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ఆర్థికంగా వెనుకబడిన మాకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించాలి. మీరు అధికారంలోకి వచ్చాక రూ.2లక్షల నుండి రూ.5లక్షల వరకు సబ్సిడీ లోన్లు ఇవ్వాలి. మా కులాన్ని కించపరిచేలా వాడే పదాలను నిషేధించాలి.. అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలి. జిల్లాకొక సంచార జాతుల భవనాన్ని నిర్మించాలి. గంగిరెద్దుల కళాకారులకు కళాకారుల పెన్షన్ అందించాలి. మా పిల్లలు చదువుకునేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలు కట్టించాలి.

**వినతిని సానుకూలంగా పరిశీలిస్తాం**

సంచారజాతిగా ఉన్న గంగిరెద్దుల సామాజికవర్గాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వెనుకబడిన వర్గాల వెన్నుముక తెలుగుదేశం పార్టీ... బిసిల్లోని అన్ని ఉపకులాలకు టిడిపి అండగా నిలుస్తుంది. టిడిపి అధికారంలోకి రాగానే గంగిరెద్దు కులస్తులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. గంగిరెద్దుల సామాజిక వర్గీయులకు సబ్సిడీ లోన్లు మంజూరుకు అవసరమైన చర్యలు చేపడతాం. కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వారిపై కఠినచర్యలు తీసుకుంటాం. సంచార జాతుల భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. గంగిరెద్దు కులస్తుల పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్లు కేటాయించి విద్యాభివృద్ధికి సహకారం అందిస్తాం. గంగిరెద్దుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న వినతిని పరిశీలిస్తాం.





# ఆ తమ్ముడ్ని నేను చదివిస్తా..!

### విద్యార్థి ఆవేదన విని స్పందించిన లోకేష్

ఓ విద్యార్థి ఆవేదనను విన్న టీడీపీ యువనేత నారా లోకేష్... ఆ తమ్ముడ్ని చదివించే బాధ్యత నేను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అమలాపురం నియోజకవర్గం భట్నవిల్లిలో యువతతో ముఖాముఖి నిర్వహించిన యువనేత వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అమలాపురం నియోజకవర్గం కోడుపాడుకు చెందిన కె.దుర్గారెడ్డి తమ కష్టాలను తెలియజేస్తూ "నేను అమలాపురంలోని ఎస్ కెబిఆర్ కళాశాలలో గత ఏడాది ఇంటర్ హెచ్ ఇసి గ్రూప్ లో జాయిన్ అయ్యాను. అక్కడ సరైన సదుపాయాలు లేక చదువు మానేశాను. తర్వాత ఐటిఐ చదువుతానని నాన్నతో చెబితే ... మనకు అంత స్థోమత లేదు, వద్దన్నారు. దాంతో టిసి తీసుకొని ఇంటివద్దే ఉంటూ చిన్నచిన్న పనులు చేసుకుంటున్నాను" అని చెప్పాడు. దీంతో యువనేత లోకేష్ స్పందిస్తూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు ఆపేసిన దుర్గారెడ్డిని తాను చదివిస్తానని చెబుతూ... సంబంధిత విద్యార్థి వివరాలు తీసుకోవాల్సిందిగా వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు.

# గిట్టుబాటు ధర రావడం లేదు: ఆక్వారైతులు



అమలాపురం రూరల్ పేరూరు క్షత్రియ కళ్యాణ మండపం వద్ద డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆక్వా రైతులు యువనేత నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దేశంలో 80శాతం ఆక్వా పంట ఏపీ లోనే సాగవుతుండగా, ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. ఆక్వారంగం ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాదిమందికి ఉపాధినిస్తోంది. ఆక్వారంగానికి విద్యుత్ సబ్సిడీలు అందించాలి. ఫీడ్ యజమానులు సిండికేట్లుగా మారి ధరలు పెంచేస్తున్నారు. నాణ్యమైన సీడ్ అందించేందుకు చర్యలు తీసుకోవాలి. రొయ్యల ఎగుమతిదారులు సిండికేట్లుగా మారి ధరలను నియంత్రిస్తున్నారు. ఎగుమతిదారులపై ఆధారపడకుండా దేశీయ మార్కెట్ ను అభివృద్ధి చేస్తే గిట్టుబాటు ధర కల్పించాలి.

### ఆక్వారంగాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనలో ఆక్వారంగం కూడా తీవ్రంగా దెబ్బతింది. వైసిపి పెద్దల కమిషన్ల కక్కుర్తితో ఫీడ్ యాజమాన్యాలతో కుమ్మక్కయి ఆక్వా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. టీడీపీ పాలనలో ఆక్వారంగాన్ని దేశంలోనే మొదటిస్థానంలో నిలిపాం. ఆక్వా రైతులకు ఇచ్చే విద్యుత్ సబ్సిడీకి జోన్ల విధానం అమలుచేయడం ద్వారా భారీ రేట్లు వసూలు చేస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాకా ఆక్వారంగాన్ని ఆదుకుంటాం. జోన్లతో సంబంధం లేకుండా ఆక్వా రైతాంగానికి యూనిట్ 1.50కే విద్యుత్ అందిస్తాం. ఫీడ్, సీడ్, విద్యుత్ ధరలను తగ్గించి రైతులను ఊతమిస్తాం. ఆక్వా పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.



# డ్రైనేజీ సమస్య తీవ్రం: ముమ్మిడివరం నగర పంచాయతీ ప్రజలు

ముమ్మిడివరం నగర పంచాయితీ ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా నగర పంచాయతీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. నివాస ప్రాంతాల మధ్య ఉన్న డంపింగ్ యార్డును శివారు ప్రాంతానికి తరలించాలి. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలి. నియోజకవర్గానికి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఏర్పాటుచేయాలి. నగర పంచాయతీ పరిధిలో విశాలమైన పార్కును ఏర్పాటు చేయాలి.

### ముమ్మిడివరం నగర పంచాయతీని అభివృద్ధి చేస్తాం

జగన్ అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. నగర పంచాయితీలు, మున్సిపాలిటీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధుల్లేని దుస్థితి కల్పించారు. ప్రజలనుంచి పన్నుల బాదుడుపై ఉన్న శ్రద్ధ మౌలిక సౌకర్యాలపై లేదు. నిధులు, విధులు లేక స్థానిక సంస్థలు అలంకారప్రాయంగా మారాయి. టిడిపి అధికారంలోకి వచ్చాక ముమ్మిడివరం నగర పంచాయతీని అభివృద్ధి చేస్తాం. ఇళ్ల మధ్య ఉన్న డంపింగ్ యార్డును నగర శివార్లకు తరలిస్తాం. హెల్త్ సెంటర్ ను అభివృద్ధి చేసి మెరుగైన వైద్యసౌకర్యం కల్పిస్తాం. నగర పంచాయతీ పరిధిలో అవసరమైన పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.



# 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా అందించాలి: చేనేతలు

అమలాపురం క్లాక్ టవర్ సెంటర్‌లో బండారులంక చేనేత కార్మికులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ హయాంలో చేనేత వస్త్రాల అమ్మకాలపై 30శాతం రిబేటు ఇచ్చేది, నేడు రావడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక గతంలో మాదిరిగా రిబేటును కొనసాగించాలి. చేనేతలకు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా అందించాలి. చేనేతలకు ఆరోగ్యబీమా పథకాలను పునరుద్ధరించాలి. వర్క్ షెడ్లతో కూడిన ఇళ్లను పూర్తి సబ్సిడీతో మంజూరు చేయాలి. 50ఏళ్లు నిండిన చేనేతల కుటుంబాల్లో భార్య,భర్తలిద్దరికీ షరతులు లేకుండా పెన్షన్ మంజూరు చేయాలి. చేనేతలకు ప్రతియేటా రూ.30వేలు ఆర్థికసాయం అందించాలి. చేనేత వృత్తి కార్మికులకు కూడా చేనేతలకు అందించే పథకాలు అందించాలి.



### మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇస్తాం

రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల జగన్ చేతగాని పాలనలో చేనేతరంగం పూర్తిగా నిర్వీర్యమైంది. జగన్ పాలనలో బతుకు భారంగా మారి ఆత్మహత్యలు చేసుకున్న 60 చేనేతల కుటుంబాలను కనీసం పరామర్శించే తీరిక కూడా ముఖ్యమంత్రికి లేకపోయంది. టిడిపి హయాంలో చేనేత కార్మికులకు రూ.110కోట్ల రుణమాఫీ చేసి ఆదుకున్నాం. చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేసి సంక్షేమ పథకాలన్నీ అందించాం. టిడిపి అధికారంలోకి వచ్చాక చేనేత వస్త్రాలపై జిఎస్టీ రద్దుచేస్తాం. మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తాం. చేనేతకార్మికులకు చంద్రన్న బీమా, ఆరోగ్య బీమా పథకాలను వర్తింపజేస్తాం. చేనేత కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్‌లు అందజేసేలా చర్యలు తీసుకుంటాం. ఇళ్లు లేని చేనేత కార్మికులు ఇళ్లు నిర్మించడంతో పాటు కామన్ వర్క్ షెడ్లు నిర్మిస్తాం.



# సరైన రోడ్డు లేదు: సీహెచ్.గున్నేపల్లి గ్రామస్తులు



ముమ్మిడివరం నియోజకవర్గం సిహెచ్ గున్నేపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలోని ఎస్సీలు నివసించే నల్లావారి పేటలకు సరైన రోడ్డు లేదు. వర్షాకాలంలో బురదరోడ్లపై తిరగలేక ఇబ్బందులు పడుతున్నారు. మా ప్రాంత ప్రజలకు శ్మశానవాటిక లేక ఇబ్బందులు ఎ నివసించే ప్రాంతం సీహెచ్.గున్నేపల్లి పెదకాలువ గట్టు ప్రాంతానికి రహదారి వేయాలి. ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల ప్రాంతంలో మెరకతోలించాలి. మా గ్రామం నుండి భీమనపల్లి గ్రామానికి వెళ్లే రహదారి ధ్వంసం అయ్యింది. ఈ రోడ్డుపై ప్రయాణించం కష్టతరంగా మారి ఇబ్బందులు పడుతున్నాం.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలు పరిష్కరించాలి.

### అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశాడు. గ్రామపంచాయితీలకు కేంద్రం విడుదల చేసిన 14,15 కమిషన్ నిధులను కూడా దొంగిలించిన గజదొంగ జగన్. రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగున్నరేళ్లుగా ఎక్కడా రోడ్లపై తట్టమట్టిపోసిన పాపాన పోలేదు.గుంతల్లో రోడ్డు ఎక్కడుందో వెతుక్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. నా ఎస్సీలు, నా బీసీలు అని కపట ప్రేమ ఒలకపోస్తున్న జగన్ ఎస్సీ, బీసీ ప్రాంతాల్లో అభివృద్ధిని నిలిపేశాడు. సెంటుపట్టాల పేరుతో రూ.7వేల కోట్లు దోచుకుని పేదలకు పనికిరాని స్థలాలను అంటగట్టారు. టిడిపి అధికారంలోకి వచ్చాక బిసి, ఎస్సీ కాలనీల్లో పెండింగ్ అభివృద్ధి పనులు చేపడతాం. రోడ్లు, శ్మశానాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలు పునరుద్ధరిస్తాం.





# ప్రధానికి స్వాగతం పలికేందుకు నీ కులస్థులే అర్హులా?

- జగన్‌రెడ్డికి వర్ల రామయ్య సూటి ప్రశ్న
- ఇదేనా సామాజిక సాధికారత అని విమర్శ

అమరావతి: కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలికేందుకు వెళ్లిన వ్యక్తులను చూసి ప్రధానమంత్రితో పాటు, దేశం మొత్తం ఆశ్చర్యానికి గురైందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. ఇలాంటి సంఘటనలు జరగటం దేశం మొత్తం మీద ఏపీ లోనే సాధ్యమన్నారు. కేవలం ఒకే సామాజికవర్గానికి చెందిన వారు మాత్రమే ప్రధానికి స్వాగతం పలకడం పట్ల యావత్ రాష్ట్ర ప్రజలు విస్మయానికి గురయ్యారని మంగళవారం ఒక ప్రకటనలో వర్ల రామయ్య పేర్కొన్నారు.



ముఖ్యమంత్రి మొదలు టీటీడీ ఈఓ వరకు మొత్తం రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారే ప్రధాని మోదీకి స్వాగతం పలకడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. ఓ వైపు సామాజిక సాధికార బస్సు యాత్రలు చేస్తూనే.. ఇతర కులాలను ఈ విధంగా అవమానించడమేనా సామాజిక సాధికారత అంటే అని వర్ల ప్రశ్నించారు.

## ముఖ్యమంత్రి నోరు విప్పాలి

ప్రధానికి స్వాగతం పలకడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర కులాలకు అర్హత లేదా? నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ, నా అక్కలు, నా చెల్లెళ్లు, నా అవ్వలు, నా తాతలు అంటూ బహిరంగ సభలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో గుండెలు బాదుకునే జగన్మోహన్‌రెడ్డికి వీళ్లెవరూ ప్రధానికి స్వాగతం పలికే సమయంలో గుర్తు రాలేదా? ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, తిరుపతి కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, టీటీడీ ఈఓ ధర్మారెడ్డి మాత్రమే రాష్ట్రంలో ఉన్నతమైన వారా? ప్రధానికి స్వాగతం పలికే అర్హత వీళ్లకే ఉందా? ఇతర కులాల వారు ఎవరూ ఉన్నతమైన వారు కాదా, వాళ్లకు అర్హత లేదా అని వర్ల ప్రశ్నించారు.

సామాజిక న్యాయం చేసింది కేవలం జగన్మోహన్‌రెడ్డే అని చెప్పుకుంటూ బస్సు యాత్రలకు తిరుగుతున్న మంత్రులు నేడు ఏ ముఖం పెట్టుకుని సామాజిక సాధికార తుస్సు యాత్రలు చేస్తారు? ప్రధానికి స్వాగతం పలకడానికి సొంత కులానికి మాత్రమే ప్రాధాన్యతనిచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఖరిపై రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మంత్రులు తమకు దక్కిన సామాజిక న్యాయంపై నోరెత్తగలరా? జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్య పాలన జరగడం లేదు... కేవలం రెడ్డి రాజుల పాలనే జరుగుతోంది అని చెప్పడానికి ప్రధానమంత్రికి కేవలం రెడ్డి కులస్థులు మాత్రమే స్వాగతం పలకటమే నిదర్శనం. కాదని చెప్పే దమ్ము ఎవరికైనా ఉందా? సామాజిక న్యాయం, అన్ని కులాల వారికి ప్రాధాన్యం లభించటం తెలుగుదేశంపార్టీ, చంద్రబాబుతోనే సాధ్యం.. వైసీపీ పాలనలో సామాజిక న్యాయం మంటగలిసింది... సామాజిక న్యాయం

అందించకుండానే అందించామని చెబుతున్నందునే ప్రజలెవ్వరూ ఈ వైసీపీ తుస్సు యాత్రలకు వెళ్లడం లేదు... ఒకవేళ వెళ్లినా సభల్లో కూర్చోవడం లేదు. నేతి బీరకాయలో నెయ్యి ఉండదు... ఎండ మావిలో నీళ్లు కనబడవు...జగన్మోహన్‌రెడ్డి పాలనలో సామాజిక సాధికారత, న్యాయం కనబడదు. వైసీపీ పని అయిపోయింది అనడానికి సామాజిక సాధికార తుస్సు యాత్రలే నిలువెత్తు సాక్ష్యం. 2024లో టీడీపీ-జనసేనల ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాబోతోంది... సామాజిక న్యాయం తిరిగి జీవం పోసుకోబోతోంది.

**ప్రధాని తిరుపతి పర్యటనలో వెల్లివిరిసిన వైసీపీ సామాజిక సాధికారత**

ప్రధానికి వీడ్కోలు చెబుతున్న సీఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాధరెడ్డి, తిరుపతి కలెక్టర్ వెంకటరమణారెడ్డి,ఎస్పీ పరమేశ్వరరెడ్డి. దర్శనాన్ని పర్యవేక్షిస్తున్న టీటీడీ చైర్మన్ కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి.



# లేపాక్షి భూములను కాపాడే బాధ్యత జగన్‌రెడ్డికి లేదా?

- తండ్రి వైఎస్ చేసిన తప్పును సరిచేయాల్సిన అవసరం లేదా?
- తొమ్మిది వేల ఎకరాలను కారుచౌకగా కొట్టేసే ప్రయత్నాలు
- 500 కోట్లను ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లించి రైతులకు భూములను తిరిగి ఇవ్వాలి
- టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్

అమరావతి, చైతన్యరథం: లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములను కారుచౌకగా కొట్టేసేందుకు మరోకుంభ కోణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, కానీ దీన్ని ఆపాల్సిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మౌనం వహిస్తూ తన బినామీలకు భూములను కట్టబెడుతున్నారనే అనుమానాలకు తావిస్తున్నారని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయకుమార్ పేర్కొన్నారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ కింద ఉన్న దాదాపు తొమ్మిది వేల ఎక రాల భూములను కేవలం 500కోట్లకే కారుచౌకగా కొట్టేయబోతున్నారని, భూమి ఒక్కో ఎకరం విలువ కోటి రూపాయలవరకు ఉందని విజయ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.

లేపాక్షికి చెందిన 4,196ఎకరాల భూములను తాకట్టుపెట్టిన ఇందూ ప్రాజెక్ట్స్ నాలుగు వేల కోట్లకు పైగా రుణంగా తీసుకోని ఎగ్గొట్టిందని, ప్రస్తుతం బ్యాంకులు తమకు వడ్డీతో కలిపి ఐదు వందల కోట్ల రూపాయలు కడితే చాలు ఆ భూములను ఎవరికైనా కట్టబెడతామని అంటున్నాయని, ఇది విడ్డూ రాల్లో కెల్లా పెద్ద విడ్డూరమని అన్నారు. ఈ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రస్తుత సిఎం జగన్‌రెడ్డిపైన ఉందని, గతంలో ఆయన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులను నుండి కారుచౌకగా భూములను తీసుకొని ఇందూ ప్రాజెక్ట్స్‌కు అప్పగించి రైతులకు అన్యాయంచేశారని,తండ్రి చేసిన తప్పును సరిదిద్దాల్సిన బాధ్యత కొడుకుపైన లేదా అని విజయ్‌కుమార్ ప్రశ్నించారు. బ్యాంకులకు కట్టాల్సిన 500 కోట్ల రూపాయలను ప్రభుత్వమేచెల్లించి లేపాక్షి భూములన్నింటినీ వెనక్కి తీసుకొని రైతులకు భూములను తిరిగి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు.

## మొత్తం రుణంలో 10 శాతం కడితే చాలంటున్న రుణాలిచ్చిన బ్యాంకులు, ప్రైవేట్ సంస్థలు

ఇందూ సంస్థనుంచి తమకు రావాల్సిన బకాయిలు ఇప్పించాలని బ్యాంకులు ఎన్.సీ.ఎల్.టీ (నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్) ను ఆశ్రయించాయని, దాంతో బ్యాంకుల్లో తాకట్టుపెట్టిన భూములు వేలానికి వచ్చాయని, ఇదంతా వైసీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక 2019 జూన్లో జరిగిందని విజయ్ కుమార్ తెలిపారు. ఇదంతా జరుగుతున్నా జగన్ సర్కార్ తమకేమీ సంబంధం లేదన్నట్టు మిన్నకుండిపోయిందని, ప్రభుత్వ భూముల్ని తాకట్టుపెట్టే అధికారం ఇందూసంస్థకు లేదని న్యాయస్థానాల్ని ఆశ్రయించాల్సిన ప్రభుత్వం చోద్యం చూసిందని, దాంతో బ్యాంకులు నిర్వహించిన వేలంలో వైసీపీ నేతలు, జగన్ బినామీల సంస్థలైన రాంకీ గ్రూప్, ఎర్త్ ఇన్ ప్రాజెక్ట్స్, శ్యామరాజు, అరబిందో రియాలిటీస్, అరబిందో ఏస్ డెవలపర్స్ సంస్థలు వేలానికి సంబంధించి తమ ప్రతిపాదనలు బ్యాంకుల ముందు ఉంచాయని చెప్పారు. అంతిమంగా ఎర్త్ ఇన్ ప్రాజెక్ట్స్ కు ఆమోదం తెలిపారని, బ్యాంకులు ఇచ్చిన అప్పు మరియు వడ్డీ కలిపి, రూ. 4,138 కోట్లకు ఎన్.సీ.ఎల్.టీ వేలానికి ఒప్పుకుందని, 9 బ్యాంకులు ఇందూ సంస్థ కు రుణమిచ్చిన జాబితాలో ఉన్నాయని,ఈ బ్యాంకులతో వేలంలో పాల్గొన్న సంస్థలు కుమ్మక్కయ్యాయో.. సంస్థలు బ్యాంకులు, వ్యక్తులతో కుమ్మక్కయ్యాయో తెలియదు గానీ రూ.4,138 కోట్ల రుణానికి కేవలం రూ.477 కోట్లు చెల్లిస్తే చాలు.. భూములు మొత్తం తిరిగిచ్చేస్తామనే పరిస్థితికి బ్యాంకుల వచ్చాయని తెలిపారు. రూ.4,138కోట్ల పైచిలుకు రుణంలో కేవలం 10శాతం తిరిగిస్తే చాలనడం బ్యాంకుల దివాలా కోరుతనం కాదా అని ప్రశ్నించారు. బ్యాంకుల వాదనను అంగీకరిం చిన ట్రైబ్యునల్... ఎర్త్ ఇన్ ప్రాజెక్ట్స్ సంస్థకు డబ్బులు చెల్లించి భూములు తీసుకోవాలని చెప్పిందని, రూ.477 కోట్లకు వడ్డీతో కలిపి సుమారు రూ.500 కోట్లపైచిలుకు మొత్తాన్ని 90రోజుల్లో బ్యాంకులకు చెల్లించాలని ఎన్.సీ.ఎల్.టీ (ట్రైబ్యునల్) ఆదేశించిందని, ఇదంతా జరి గాక నిర్ణీత కాలపరిమితిలోగా ఎర్త్ ఇన్ ప్రాజెక్ట్స్ సంబంధిత సొమ్ము చెల్లించకపోవడంతో, బ్యాంకుల ఫిర్యాదుతో ఎన్.సీ.ఎల్.టీ మొత్తం అంతకుముందు జరిగిన బిడ్స్ పూర్తిగా రద్దుచేసిందని తెలిపారు. ఈ వ్యవహారంలో వైసీపీ ప్రభుత్వం ప్రేక్షపాత్రకు పరిమితం కావడం.. బ్యాంకులు ఒకేసారి అంతమొత్తం సొమ్ము రైటాఫ్ చేసి,



కేవలం 10శాతం చెల్లిస్తే చాలనడం... వైసీపీప్రభుత్వ పెద్దల సంస్థలు.. ముఖ్యమంత్రి బినామీ సంస్థలు బ్యాంకులకు బకాయిలు చెల్లించేందుకు ముందుకొచ్చి, మరలా వెనక్కు తగ్గడం పలు అను మాలకు తావిస్తోందన్నారు. ఇందూ ప్రాజెక్ట్స్ 4,196 ఎకరాలతో పాటు హైదరాబాద్ లోని దుర్గం చెరువు వద్ద ఉన్న 12 ఎకరాలు, మియాపూర్లోని 20 ఎకరాలు, హైదరాబాద్ లోని ఇతర ప్రాంతాల్లో ఉన్న 35 ఎకరాలతోపాటు పలు ఆస్తుల్ని తాకట్టు పెట్టిందని, ఇంత విలువైన భూముల్ని కేవలం రూ.500కోట్ల పైచిలుకు మొత్తానికే బ్యాంకులు వేలం నిర్వహించడం గమనార్హమని, కేవలం హైదరాబాద్ లోని భూముల్ని వేలం వేసినా బ్యాంకులు కోరుతున్న రూ.500కోట్ల కంటే రెట్టింపు మొత్తమే వస్తుందని, కానీ బ్యాంకులు ఆ పని చేయకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోందని అన్నారు.

## జగన్ సర్కార్‌లో చలనం లేకపోవడం సిగ్గుచేటు

ప్రభుత్వ భూములు పోతున్నా కూడా జగన్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదన్నదే వీడని చిక్కుముడిలా ఉందని, మొత్తం ఇందూ సంస్థకు కేటాయించిన 8,844 ఎకరాల్లో 5,811 ఎకరాలు రైతు లు భూములు...అసైన్డ్ భూములతే, 3032 ఎకరాలు ప్రభుత్వభూమి ఉందని తెలిపారు. అనంతపు రం జిల్లాలోని సరిహద్దులో ఇందూ సంస్థకు నాడు రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కేటాయించిన భూమి ధర ఇప్పుడు బాగా పెరిగిందని, ఆనాడు ఎకరం రూ.లక్ష.. రూ.50వేలకు ఇందూ సంస్థకు కట్టబెడితే, నేడు అదే భూమి ఎకరం రూ.కోటి.. అంతకంటే ఎక్కువ ధర పలుకుతోందని, ఈ భూములన్నీ టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కియా పరిశ్రమకు సమీపంలోనే కేవలం 30, 40 కిలోమీటర్ల పరిధిలోనే బెంగుళూరు రహదారివైపు ఉన్నాయని, ఎకరం రూ.కోటి విలువచేసే ప్రభుత్వభూమి ప్రైవేట్ వ్యక్తులు.. సంస్థలు కాజేయడానికి సిద్ధమైనా... జగన్ సర్కార్లో చలనం లేదని విమర్శించారు. బ్యాంకుల్లో 4,196 ఎకరాల తాకట్టు తర్వాత, 2013 మే-జూన్ మధ్యలో ఢిల్లీకి చెందిన గ్లోబల్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ సంస్థ నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీల కింద రూ.5కోట్లు తీసుకొని మరో రూ.650 ఎకరాలు తాకట్టు పెట్టారని, గ్లోబల్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ సంస్థ డైరెక్టర్ అయిన గుల్షన్ కుమార్ తర్వాత కొద్దికాలానికే ఇందూ సంస్థలో డైరెక్టర్ గా చేరారని, దొంగలు.. దొంగలు ఊళ్లు పంచుకున్నట్టు ఈ విధంగా ప్రభుత్వ.. ప్రజల భూములు కలిపి దాదాపు 9 వేల ఎకరాలను కేవలం రూ.500కోట్ల పైచిలుకు మొత్తానికే కొట్టేయడానికి అందరూ ఒక్కటయ్యారు. ఇదంతా గమనిస్తే ఇదో పెద్ద గూడు పుఠాణీ వ్యవహారంలా ఉందన్నారు.

## భూములను వెనక్కి తీసుకొని రైతులకు న్యాయం చేయాలి

అంత విలువైన భూములు అంత కారుచౌకగా ఇతరుల పాలవుతుంటే, ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదని విజయ్‌కుమార్ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వమే ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ పెట్టి, రూ.500 కోట్లు చెల్లించి మొత్తం భూములు 9వేలఎకరాలు తిరిగి వెనక్కు తీసుకొని రైతులకు ఇవ్వడమో.. లేక కొత్త సంస్థల్ని పిలిచి పరిశ్రమలు పెట్టించ డమో ఎందుకు చేయడంలేదని అడిగారు. ఈ వ్యవహారం వెనకున్న భూ బకాసురులు ఎవరు? బ్యాంకులు ఒకేసారి ఇచ్చిన రుణంలో 87శాతం రైటాఫ్ చేయడానికి ఎందుకు సిద్ధమయ్యాయి. ఈ భూములన్నీ ఈడీ జప్తు లో ఉండగానే ఇంత కథ నడపడం వెనుక ఎవరు ఉన్నారు అని ప్రశ్నించారు. ఆనాడు తమప్రాంతానికి పరిశ్రమలు వస్తాయి.. తమ బిడ్డలకు ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని ఆశపడి, భూములిచ్చిన రైతులు..వారి కుటుంబాల పరిస్థితి నేడు దారుణంగా ఉన్నా బాధ్యతాయుత స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి ఎందుకు స్పం దించడు? అని నీలాయపాలెం విజయ్ కుమార్ నిలదీశారు.

కపట సాక్షి

# జగన్ రోడ్లు మెరుస్తున్నాయట!

- రోత పత్రికలో పచ్చి అవాస్తవాలు
- రాష్ట్రంలో 99 శాతం రోడ్లు బాగున్నాయట
- ప్రజలు హాయిగా ప్రయాణిస్తున్నారట
- జాతీయ రహదారుల ఖర్చును జగన్ ఖాతాలో వేసిన కపట సాక్షి
- రోత రాతలపై ప్రజల ఆగ్రహం

గతంలో లాలూ ప్రసాద్ యాదవ్ బీహార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తమ రాష్ట్రంలో రోడ్లు ఒక సినిమా నటి చెక్కిళ్లలా ఉన్నాయని బహిరంగంగా వ్యాఖ్యానించి దేశవ్యాప్తంగా నవ్వులపాలయ్యారు. అవినీతి చక్రవర్తి జగన్మోహన్‌రెడ్డి అక్రమ మానస పుత్రిక 'సాక్షి' సోమవారం సంచికలో రాష్ట్రంలోని రహదారులపై పూర్తి అసత్యాలను వల్లెవేసి రాష్ట్ర వ్యాప్తంగా అంతకంటే ఎక్కువగా అభాసుపాలైంది. గుంతలమయమైన రోడ్లపై ప్రయాణించలేక ప్రతిరోజు నానా ఇక్కట్లు పడుతున్న ప్రజల దుస్థితికి విరుద్ధంగా తప్పుడు రాతలు రాసి వారి ఆగ్రహానికి గురైంది.

ముఖ్యమంత్రి జగన్ హయాంలో 99 శాతం రోడ్లు మెరిసే మెత్తని దారులుగా ఉన్నాయని, కొత్తగా తయారైన వాటిపై ప్రజలు హాయిగా ప్రయాణిస్తున్నారని నిస్సిగ్గుగా సాక్షి రాసింది. దీనికి మద్దతుగా గత తెదేపా ప్రభుత్వ హయాంలో రహదారులపై జరిగిన ఖర్చు కంటే జగన్ హయాంలో ఎక్కువ ఖర్చు చేశారని పచ్చి అబద్ధాలను ఉటంకించింది. పనిలో పనిగా.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా భారీ ఎత్తున జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టిన నేపథ్యంలో, అందు మేరకు రాష్ట్రంలో జరిగిన రూ.25,304 కోట్ల ఖర్చును కూడ జగన్ రెడ్డి ఖాతాలో వేసింది కపట సాక్ష్యం.

### ఖర్చు నాడు - నేడు

గత తెలుగుదేశం ప్రభుత్వం రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులపై సంవత్సరానికి రూ.2,300కోట్లు ఖర్చు చేయగా.. అప్పటికంటే రాష్ట్ర వార్షికబడ్జెట్ జగన్ హయాంలో దాదాపు రెట్టింపైనా, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం రహదారులపై గత నాలుగున్నరేళ్లల్లో పెట్టిన ఖర్చు సంవత్సరానికి కేవలం రూ.1,631 మాత్రమే. ఖర్చులో అంత వ్యత్యాసం ఉన్నప్పుడు రహదారులు చంద్రబాబు హయాంలో కంటే జగన్ పాలనలో ఏ విధంగా మెరుగ్గా ఉన్నాయో కపట సాక్షికే తెలుసు.

మాన్యువల్ ప్రకారం రాష్ట్రంలోని 45వేల కిలోమీటర్ల రోడ్లలో ఏటా 8వేల కిలోమీటర్ల చొప్పన ఐదేళ్ల కోసారి బీటీ లేయర్‌తో రెన్యువల్ పనులు చేయాలి. కానీ జగన్ ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లలో ఇందు నిమిత్తం 7,600కిలోమీటర్లకు కేవలం రూ.2,500కోట్లు మాత్రమే ఖర్చు చేయగా..కపట సాక్షి మాత్రం రోడ్లు మిలమిలా మెరుస్తున్నాయని,మెత్తని రహదారులుగా ప్రయాణీకులకు హాయిని కలిగిస్తున్నాయని అడ్డగోలుగా బొంకింది. అడిగేవాడు లేనప్పుడు బొంకేవాడు చెప్పేదే నిజమన్నట్లుగా జగన్ పత్రిక రోతరాతలు రాసింది.

తెలుగుదేశం పార్టీ సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కింద రాజమహేంద్రవరంలో రోడ్లకు జగన్‌రెడ్డి ప్రభుత్వంచేసిన ఖర్చువివరాలను అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి సేకరించింది. ఈ సమాచారం ప్రకారం బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులకు గత తెదేపా ప్రభుత్వం ఐదేళ్లల్లో రూ.434కోట్లు ఖర్చు చేయగా.. రోడ్లను మిలమిలా మెరిసేలా చేసిందని కపట సాక్షి చెప్పిన జగన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం కేవలం రూ.59 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. అంటే.. జగన్ ప్రభుత్వం కంటే గత చంద్రబాబు ప్రభుత్వం రాజమహేంద్రవరం రోడ్లపై ఏడు రెట్లు ఎక్కువ ఖర్చు చేసింది. వాస్తవం ఇలా ఉంటే.. కపట సాక్షి తీరు పూర్తి విరుద్ధంగా ఉంది.

జగన్‌రెడ్డి ప్రభుత్వం రహదారి అభివృద్ధి పన్ను, పెట్రోలు, డీజిల్‌పై లీటరుకు ఒక రూపాయి అదనపు పన్ను విధించి ఇప్పటివరకు రూ.2,400ప్రజల నుంచి వసూలు చేసి.. ఈ నిధుల ఆధారంగా మరో రూ.2 వేల కోట్ల రుణం తీసుకుంది. అయినా.. పట్టణ, గ్రామీణ రహదారులన్నీ గుంతలమయమై ప్రయాణీకుల జీవితాలతో చెలగాటమాడుతోంది. ఈ వాస్తవాలేవీ కపట సాక్షికి కనపడలేదు.

### జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం

కేంద్ర బడ్జెట్ 2022-23 లో రాష్ట్రంలో గ్రామీణ రోడ్ల కోసం రూ.1,500 కోట్లు కేటాయిస్తే అందులో జగన్ ప్రభుత్వం కేవలం రూ.650 కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగింది. దీని పర్యవసానంగా 2023-24 బడ్జెట్ లో భారీగా తగ్గించి రూ. 413 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. గ్రామీణ రోడ్ల పునర్ నిర్మాణానికి గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో రాష్ట్రానికి కేంద్రం రూ.979 కోట్లు కేటాయిస్తే జగన్ ప్రభుత్వం కేవలం రూ.247 కోట్లు మాత్రమే కేటాయించింది. అలాగే మండలస్థాయి లింకు రోడ్ల కోసం గత ఆర్థిక సంవత్సరంలో రూ.884 కోట్లు కేటాయించబడగా.. జగన్ ప్రభుత్వం కేవలం రూ.238 కోట్లు మాత్రమే వినియోగించింది. ప్రతిఫలంగా ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేటాయింపును కేంద్ర ప్రభుత్వం రూ.209 కోట్లకు తగ్గించింది. అయినా.. చంద్రబాబు ప్రభుత్వం కంటే జగన్ రెడ్డే రోడ్ల కోసం ఎక్కువ ఖర్చు చేశారని.. అందుకనే రోడ్లు మెరిసిపోతున్నాయని అడ్డంగా అబద్ధాలు రాసింది కపట 'సాక్షి'.

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి హయాంలో రెచ్చిపోతున్న రౌడీలు, గూండాల దెబ్బకు కాంట్రాక్టర్లు బెంబేలెత్తుతున్నారు. సకాలంలో బిల్లుల చెల్లింపు జరగక రోడ్ల పనులు చేయము అని కాంట్రాక్టర్లు భీష్మించుకున్నారు. ఇప్పటిదాక 403 రహదారుల పనులకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిస్తే కాంట్రాక్టర్ల నుంచి ఎటువంటి స్పందన లేదు. ట్రెజరీ, సీఎఫ్ఎంఎస్ ద్వారా కాకుండా నేరుగా బ్యాంకుల ద్వారానే బిల్లులు చెల్లిస్తామని సంబంధిత అధికారులు హామీలిచ్చినా కాంట్రాక్టర్లు ముందుకు రావటంలేదు. పనులు చేసినవారి బిల్లులు చెల్లించకపోవటంతో వారు కోర్టులను ఆశ్రయిస్తున్నారు. అయినా.. రోడ్లు వెలిగిపోతున్నాయని కపట సాక్షి పచ్చి అసత్యాలు వండి వార్చింది.

కాస్తా కూస్తో చేసిన రోడ్డు పనులు కూడా నాణ్యత లోపించడంతో కొద్దికాలంలోనే పనికిరాకుండా పోతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో రోడ్ల నిర్మాణానికి 2020 జూన్‌లో రూ.16 కోట్లతో పనులు ప్రారంభమై ఇటీవలే పూర్తి కాగా.. ఈ సంవత్సరం జూన్ చివరలో వచ్చిన గాలి, వానకు ఆ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది.

రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు కనబడాలని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పలుమార్లు ఆదేశాలిచ్చి, పలు డెడ్ లైన్లు పెట్టారు. అయినా రోడ్ల స్థితిలో ఎట్టి మార్పు లేదు. 2022 జూన్ నాటికి గుంతలు లేని రోడ్లు కనపడాలని మొదట పెట్టిన గడువు జూలై 15 నాటికి రోడ్లపై గుంతలు ఉండవు.. జూలై 20 నుంచి ఫొటో గ్యాలరీ ఏర్పాటు చేయాలని 2022 జూన్ లో విధించిన మరో గడువు గాలికి కొట్టుకుపోయాయి. ఈ సంవత్సరం జనవరి లో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిపై కపట సాక్షి కథనాన్ని వెక్కిరించేలా ఉంది. జనవరి 23న ఒక సమీక్షలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్య: "నేటికీ ఎక్కడి గుంతలు అక్కడే. రోడ్లు రోడ్లల్లా కాకుండా నరకపు కూపాల్లా ఉన్నాయి. రాష్ట్రంలోని రహదారులన్నీ బాగు చేయాలి. బాగు చేశాక అవి ఎలా ఉన్నాయో తెలిసేలా నాడు-నేడు ద్వారా చిత్రాలను ప్రజల ఎదుట ప్రదర్శించాలి."

ముఖ్యమంత్రి అభిప్రాయం అలా ఉంటే.. నాలుగేళ్లుగా మరమ్మత్తులకు కూడా నోచుకోని రహదారులు గత 10 నెలల్లోనే జగన్ హయాంలో ఎలా మెరుస్తున్నాయో దేవుడికే ఎరుక.

### జగన్ రోడ్లపై ప్రముఖుల వ్యాఖ్యలు

తెలంగాణాలోని అదిలాబాద్ లోక్ సభ సభ్యులు సోయం బాబూరావు ఆంధ్రప్రదేశ్ లో పర్యటన అనంతరం.. మా రాష్ట్రం వెనుకబడి ఉందనుకున్నా. ఆంధ్రలో 80 కిలోమీటర్లు ప్రయాణం చేశాను. ఇక్కడ పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రోడ్ల దుస్థితిని కేంద్ర మంత్రి మురళీధరన్ సామాజిక మాధ్యమంలో ఎత్తిచూపారు. ఇక్కడ రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని తెలంగాణ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు బహిరంగంగా వెల్లడించారు. డబుల్ రోడ్డు ఉంటే తెలంగాణ, సింగిల్ రోడ్డు ఉంటే ఆంధ్రప్రదేశ్ అని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ఎద్దేవా చేశారు. రాష్ట్ర రహదారుల పరిస్థితి ఇలా ఉంటే ప్రయాణీకుల బతుకులతో చెలగాటమాడుతున్న రహదారులపై ఏర్పడ్డ గుంతలు కపట సాక్షి కథనంతో మాయం కావని జగన్ బృందం గమనించాలి.

## నీలి మీడియా, కూలి మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారం..

# జగన్‌రెడ్డి భయానికి నిదర్శనం: మర్రెడ్డి

అమరావతి: చంద్రబాబునాయుడి బెయిల్ పిటిషన్ పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యల్ని జగన్ రెడ్డి నీలి మీడియా, దాని అనుబంధ కూలి మీడియా వక్రీకరించి, ప్రజల్ని అబద్ధాలతో నమ్మించే ప్రయత్నం చేస్తున్నాయని, దేశ సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యల్ని కూడా నిర్భయంగా, నిస్సిగ్గుగా, నిర్లజ్జగా వక్రీకరించే సాహసానికి నీలి మీడియా దిగజారిందని తెలుగురైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు చెప్పిన దానికి విరుద్ధంగా నీలి మీడియా విష్రపచారం చేసిందన్నారు. చంద్రబాబుకు బెయిల్ షరతులు విధించిన సుప్రీంకోర్టు... గతంలో ఎలాంటి షరతులు లేవు, హైకోర్టు ఇచ్చిన తీర్పుని సవరించిన సుప్రీంకోర్టు... చంద్రబాబు బెయిల్ షరతులు పాటించాల్సిందే.. బాబు రాజకీయ ర్యాలీలు నిర్వహించకూడదు.. కేసుకు సంబంధించిన వివరాలు మీడియాతో మాట్లాడవద్దు.. అని నీలి మీడియా విష్రపచారం చేసింది. చంద్రబాబు పేరు వింటేనే జగన్ రెడ్డి భయపడుతున్నాడు అనడానికి న్యాయస్థానం చెప్పని దాన్ని చెప్పినట్టుగా నీలిమీడియా చేసిన ప్రచారమే నిదర్శనం. సింగిల్ గా వస్తుందంటున్న సింహం నేడు నక్కలా కుయుక్తులు, అబద్ధాలతో ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తోందని శ్రీనివాస రెడ్డి దుయ్యబట్టారు.

### న్యాయస్థానం వ్యాఖ్యల్ని తప్పుపడతారా?

సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా 17- ఏ పై తీర్పు వచ్చేవరకు బెయిల్ రద్దు కేసు విచారణ చేపట్టలేమని ఏపీ సీఐడీకి తేల్చి చెప్పింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పు వచ్చేవరకు చంద్రబాబు బెయిల్ రద్దుకు సంబంధించి ఎలాంటి విచారణ చేపట్టబోమని చెప్పింది. అదే సమయంలో చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ నిబంధనలపై తాము జోక్యం చేసుకోబోమని దేశ సర్వోన్నత న్యాయస్థానం చాలా స్పష్టంగా చెప్పింది. బెయిల్ నిబంధనలు రద్దు చేయాలని సీఐడీ కోరడం కూడా తప్పని చెప్పింది.చంద్రబాబు రాజకీయ సభల్లో పాల్గొనవచ్చని, రాజకీయ సమావేశాలు పెట్టవచ్చని, ప్రజల్లో తిరగవచ్చని కూడా సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో ఎవరికి మొట్టికాయ పడిందనేది జగన్ ప్రభుత్వానికి... అతని నీలి మీడియాకు అర్థమైనట్టు లేదు. స్కిల్ డెవలప్ మెంట్ కేసుకు సంబంధించి ఉభయుల్లో ఎవరూ కూడా ప్రెస్ మీట్లు పెట్టవద్దని సుప్రీంకోర్టు చెప్పింది. వాస్తవంగా స్కిల్ డెవలప్ మెంట్ కేసు గురించి పదేపదే మీడియాతో మాట్లాడింది సీఐడీ చీఫ్ సంజయ్,ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, జగన్ ప్రభుత్వమే. కేసు గురించి మీడియాతో మాట్లాడవద్దని జగన్‌రెడ్డి ప్రభుత్వానికి, అతని జేబు సంస్థలకు సుప్రీంకోర్టు చెబితే..చంద్రబాబుకి చెప్పినట్టు నీలిమీడియా వక్రీకరించింది. చంద్రబాబు ఎప్పుడైనా..ఎక్కడైనా ఇన్ని రోజుల్లో కేసు గురించి మీడియాతో మాట్లాడారా అని శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు.

### చంద్రబాబు ప్రజల్లోకి వస్తున్నాడంటే జగన్ రెడ్డి ఎందుకింతలా వణికిపోతున్నాడు?

నీలిమీడియా చేస్తున్న విష్రపచారం ముమ్మాటికీ జగన్‌రెడ్డి భయానికి నిదర్శనమే. 99శాతం హామీలు అమలుచేశానని ప్రగల్భాలు పలుకుతున్న జగన్‌రెడ్డి.. చంద్రబాబు ప్రజల్లోకి వస్తుంటే ఎందుకింతలా వణికి



పోతున్నాడు? చంద్రబాబు ప్రజాక్షేత్రంలోకి వస్తే తన దోపిడీ, దుర్మార్గాలు, దౌర్జన్యాలు, దురాగతాలు అన్నీ పూసగుచ్చినట్టు ప్రజలకు వివరించి, తన రాజకీయ జీవితానికి భారీ కడతాడన్న భయంతోనే, జగన్ రెడ్డి నేడు తన చేతిలోని నీలి మీడియా.. కూలి మీడియా సాయంతో ఆఖరికి సుప్రీంకోర్టు వ్యాఖ్యల్ని కూడా వక్రీకరించే దుస్థితికి దిగజారాడు. మోసకారి జగన్‌రెడ్డి, అబద్ధాల జగన్‌రెడ్డి, పదేపదే అబద్ధాలతోనే నెగ్గుకు రావాలని చూస్తున్నాడని శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు అన్ని వర్గాల వారికి నోటికొచ్చిందల్లా చెప్పి, అధికారంలోకి వచ్చాక నవరత్నాల పేరుతో నయవంచన చేశాడు. ఇప్పుడు అధికారాంతానికి వచ్చాక కూడా అవే అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని వంచించేందుకు కిందామీదా పడుతున్నాడు. హైకోర్టు చంద్రబాబుకి రెగ్యులర్ బెయిల్ ఇవ్వగానే ఆగమేఘాలపై సుప్రీంకోర్టుని ఆశ్రయించిన జగన్‌రెడ్డి.. రాయలసీమకు నీళ్లందించే హంద్రీనీవా, గాలేరు-నగరి, మచ్చుమర్రి, తెలుగుగంగ వంటి పథకాలన్నీ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ పున:సమీక్షతో ప్రమాదంలో పడే పరిస్థితి తలెత్తితే దానిపై సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్లలేదో చెప్పాలి. ఒక వైపు యువగళ పాదయాత్ర పున:ప్రారంభం.. మరోవైపున భువనేశ్వరి నేతృత్వంలో నిజం గెలవాలి కార్యక్రమం డిసెంబర్ మొదటివారంలో ప్రారంభం కానున్న నేపథ్యంలో జగన్ రెడ్డి... అతని జేగ్యాంగ్‌లో వణుకు మొదలైంది. ఆ రెండు కార్యక్రమాలకు తోడు.. చంద్రబాబు ప్రజల్లోకి రానున్నారని తెలిసే చివరకు సుప్రీంకోర్టు వ్యాఖ్యల్ని కూడా తనకు అనుకూలంగా ప్రచారం చేసుకునే దురవస్థకు జగన్ రెడ్డి వచ్చాడు. చరమాంకంలో ఉన్న జగన్ ప్రభుత్వాన్ని శాశ్వతంగా పాతాళంలోకి నెట్టేందుకు ప్రభాత సూర్యుడిలా చంద్రబాబు త్వరలోనే కదనరంగం లోకి దిగనున్నారు. జగన్‌రెడ్డి బలంగా నమ్మే అబద్ధాలు.. మోసాలతో ఎల్లకాలం ప్రజల్ని వంచించలేడు. జగన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా... తలకిందులుగా తపస్సుచేసినా చంద్రబాబు తప్పు చేశాడని నిరూపించలేరు. జగన్‌రెడ్డి ఆలోచనాధోరణి.. అతని ప్రభుత్వ వైఖరిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు.

# ప్రచారానికి తెర.. ఇక ప్రలోభాల జాతర!!

- తెలంగాణలో మూగవోయిన మైకులు
- పోల్ మేనేజ్‌మెంట్, తాయిలాల పంపిణీపై పార్టీల దృష్టి
- ప్రచారాన్ని హోరెత్తించిన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు
- రేపు పోలింగ్, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసింది. ప్రచారానికి మంగళవారం సాయంత్రం 5గంటలకు తెరపడింది. మైకులన్నీ మూగవోయాయి. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ప్రచార గడువు చివరి నిమిషం వరకు హోరెత్తించాయి. ఈ నెల 30న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఒకేసారి ప్రకటించగా ఇప్పటికే ఈ నెలలో వేరువేరు తేదీల్లో మిజోరం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్,రాజస్థాన్ ఎన్నికలు ముగిశాయి. చివరిగా తెలంగాణ ఎన్నికలు జరగనున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3తవ తేదీనే వెల్లడి కానున్నాయి.

తెలంగాణలో బీజేపీ తరఫున ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా, ఛత్తీస్ గఢ్ సీఎం భూపేష్ భగేల్, ఈటల రాజేందర్ ప్రచారం సాగించారు. కాంగ్రెస్ తరపున రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ, ఏఐసీసీ సీనియర్లు, రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. విమర్శలు, ప్రతి విమర్శలతో నేతలు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై బీఆర్ఎస్ ప్రచారం చేసింది. 6 గ్యారంటీలు, బీఆర్ఎస్ వైఫల్యాలను కాంగ్రెస్ నేతలు ప్రచారం చేశారు. సకల జనుల మేనిఫెస్టోపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఇక ప్రలోభాలపైనా, పోల్ మేనేజ్‌మెంట్ పైనా పార్టీలు దృష్టి పెట్టాయి. ఓ వైపు పోల్ మేనేజ్‌మెంట్‌కు ఏర్పాట్లు చేసుకుంటూ.. మరోవైపు ఓటర్లకు పెద్ద ఎత్తున డబ్బులు, మద్యం పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తున్నాయి. ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు ఓటర్లకు భారీస్థాయిలో తాయిలాల పంపిణీకి సిద్ధపడుతున్నాయి. భారీగా నగదు పంపిణీకి రంగం సిద్ధం చేసుకున్నాయి. ఓటుకు రెండు నుంచి నాలుగు వేల రూపాయల వరకు పంచేందుకు పార్టీలు ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే.. డబ్బులు, మద్యం పంపిణీని ఎన్నికల యంత్రాంగం ఏ మేరకు నియంత్రిస్తుందో చూడాలి మరి.

గత కొన్ని రోజులుగా జాతీయపార్టీలు బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతలంతా తెలంగాణలోనే మకాం వేసి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలనే పట్టుదలతో భారాస.. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. కర్ణాటక ఎన్నికల్లో గెలిచి.. మాంచి జోరు మీదున్న కాంగ్రెస్.. తెలంగాణలో కూడా ఎలాగైనా అధికారం హస్త గతం చేసుకోవాలనే పట్టుదలతో ఆరు గ్యారంటీలతో ప్రచారం నిర్వహించింది. మరో వైపు అధికారమే లక్ష్యంగా.. బీసీ ముఖ్యమంత్రి నినాదంతో భాజపా అగ్రనేతలంతా ఎన్నికల ప్రచారంలో హోరెత్తించారు.

### 96 సభల్లో పాల్గొన్న సీఎం కేసీఆర్

ఎన్నికల షెడ్యూల్ విడుదల కాక ముందు నుంచే భారాస ప్రచారంలో దూకుడుగా వ్యవహరించింది. ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేశారు. సీఎం కేసీఆర్ అక్టోబరు 15న అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన అనంతరం అదే రోజు హుస్నాబాద్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. అప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. రోజుకు రెండు, మూడు, నాలుగు చోట్ల జరిగిన ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొన్న కేసీఆర్.. మొత్తం 96బహిరంగ సభల్లో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 25న జీహెచ్ఎంసీ ప్రాంతానికి సంబంధించి పరేడ్ గ్రౌండ్‌లో జరగాల్సిన సభ జరగలేదు. హైదరాబాద్ జిల్లాకు చెందిన 15నియోజకవర్గాలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకుచెందిన ఏడు నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు జరగలేదు. మంత్రి కేటీఆర్ 60రోజులు ప్రచారంలో పాల్గొన్నారు.30 బహిరంగసభలు, 70రోడ్ షోలు, 30కిపైగా ప్రత్యేక ఇంటర్వ్యూలు, 150కి పైగా టెలికాన్ఫరెన్సులు నిర్వ హించి. పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు. ఎన్నిల ప్రచారం ముగింపు రోజు సీఎం కేసీఆర్ గజ్వేల్ సభలో పాల్గొన్నారు.

### రాహుల్ గాంధీ 23 సభలు.. ప్రియాంక గాంధీ 26 సభలు

అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించింది. ఆ పార్టీ నేతలు కూడా ప్రచారంలో మరింత దూకుడుగా వ్యహరించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్రంలో మొత్తం 10 సభల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 23 సభల్లో, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ 26 సభల్లో, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 55 సభల్లో, కర్ణాటక ముఖ్యమంత్రి




సిద్ధరామయ్య 3 సభల్లో, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ 10 సభల్లో, ఛత్తీస్ గఢ్ సీఎం భూపేష్ భఘేల్ 4 సభల్లో పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చివరి రోజు మల్కాజిగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావుకు మద్దతుగా నిర్వహించిన రోడ్ షోలో.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాజస్థాన్ సీఎం అశోక్ గహ్లోత్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ.. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో ప్రత్యక్షంగా పాల్గొనకుండా రాష్ట్ర ప్రజలకు సందేశం పంపించారు. "దొరల తెలంగాణను ప్రజల తెలంగాణగా మార్చుకుందాం. తెలంగాణ ప్రజల స్వప్నాలు సాకారం కావాలి. ఈ సారి మీరంతా సర్వశక్తులు ఒడ్డి మార్పు తీసుకురావడానికి కృషి చేయండి. మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి " అని పిలుపునిచ్చారు.

### ప్రధాని మోదీ.. 5 రోజులు, ఎనిమిది సభలు, ఒక రోడ్ షో

గులాబీతోటలో కమల వికాసమే లక్ష్యంగా పెట్టుకున్న కమలదళం ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ప్రచారాన్ని ముమ్మరం చేసింది. జాతీయ నాయకత్వాన్ని ప్రచారంలోకి దింపింది. కర్ణాటక ఎన్నికల్లో ఓటమి చవిచూసిన అగ్రనాయకత్వం తెలంగాణ పై దృష్టి కేంద్రీకరించి వ్యూహాత్మకంగా ప్రచారం నిర్వహించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జేపీ నడ్డాతో పాటు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, అనురాగ్ సింగ్ ఠాకూర్, సాధ్వీ నిరంజన్ జ్యోతి, భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులైన యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, గోవా సీఎం ప్రమోద్ సావంత్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ శిందే, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో భాజపా అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్ కు ముందే కాషాయ పార్టీ పాలమూరు నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. ఈ సభకు ముఖ్య అతిథిగా దేశ ప్రధాని మోదీ హాజరై పలు కీలక హామీలు ఇవ్వడంతో పాటు భారాస సర్కారు పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు.

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మొత్తం ఐదు రోజులు.. 8 సభలు, ఒక రోడ్ షోలో పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బీసీ ఆత్మగౌరవ సభ, పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన మాదిగ ఉప కులాల విశ్వరూప మహాసభ, కామారెడ్డి, మహేశ్వరం, తూప్రాన్, నిర్మల్, మహబూబాబాద్, కరీంనగర్లో నిర్వహించిన సకలజనుల విజయ సంకల్ప సభ, హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచి కాచిగూడ వీర్ సావర్కర్ విగ్రహం వరకు నిర్వహించిన రోడ్‌షోలో మోదీ పాల్గొని పార్టీ నేతలు, శ్రేణుల్లో జోష్ నింపారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో 8 రోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొని 17 సభలు, 7 రోడ్ షోలలో ప్రసంగించారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అయిదు రోజులు, 8 సభలు, 3 రోడ్ షోలలో పాల్గొన్నారు. ప్రచారంలో అన్ని పార్టీల అగ్రనేతలు పోటీ పడి పాల్గొన్నా.. ఓటరు దేవుళ్ళు ఎవరిని కరుణిస్తారో డిసెంబరు 3వరకు వేచి చూడాల్సిందే.

### పోలింగ్ ముగిసిన అరగంట వరకు ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం

తెలంగాణలో సైలెంట్ పీరియడ్ మొదలైందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వెల్లడించారు. మంగళవారం నాడు ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత మీడియా సమావేశం నిర్వహించిన వికాస్ రాజ్.. ఇక ఎలాంటి ప్రచారానికి అవకాశం లేదని స్పష్టం చేశారు. పార్టీలు ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదని హెచ్చరించారు. స్థానికేతరులు నియోజకవర్గాలను వదిలి వెళ్లాలి. సినిమాలు, సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషిద్ధం. టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్‌వర్క్‌ల్లో ప్రచారం నిషిద్ధం. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం ఉంది. ప్రచారానికి సంబంధించి ఎలాంటి ప్రదర్శనలు వద్దు. పోలింగ్ ముగిసిన అరగంట వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధం. ఓటరు స్లిప్పుల్లో పార్టీల గుర్తులు, అభ్యర్థుల పేర్లు ఉండకూడదు. పోలింగ్ స్టేషన్లలోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు' అని వికాస్ రాజ్ వెల్లడించారు.

## జగన్ రెడ్డి ప్రభుత్వంపై ఉద్యమానికి సిద్ధమవుతున్న సర్పంచ్‌లు

అమరావతి: గ్రామాలో నీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ పరికరాల కొనుగోలుకు, ఇతర అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను బ్యాంకు ఖాతాలనుంచి దోచుకుంటున్న జగన్ ప్రభుత్వంపై రాష్ట్రంలో ఉన్న సర్పంచులందరూ ఏకమై యుద్ధం ప్రకటించారు. ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. గ్రామ స్వరాజ్యానికి కారణమైన పంచాయతీ వ్యవస్థను జగన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు యలమంచిలి బాబూ రాజేంద్ర ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు వీ లక్ష్మీ ముత్యాలరావు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎర్పాటైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి వారిపై రాష్ట్ర ప్రభుత్వం పెత్తనం చేస్తోందని మండిపడ్డారు. గ్రామాల్లో మంచి నీటి సరఫరా లేక, గుంతలు పడిన రోడ్ల వల్ల ప్రజలు అవస్థ పడుతున్నారు. కనీసం చెడిపోయిన మంచి నీటి మోటార్లను, వీధి బల్బులను బాగు చేయించటానికి కూడా సర్పంచుల దగ్గర డబ్బుల్లేవు. గ్రామంలో మురుగు నీటి కాలువలు శుభ్రం చేయటానికి, పారిశుధ్య పనులు చేపట్టటానికి కూడా నిధులు లేవు. ఇలానే ఉంటే ప్రజల బతుకులకు గ్యారెంటీ లేదు. మనల్ని ఉత్సవ విగ్రహాలుగా మిగిల్చి రాష్ట్రాన్ని పాలిస్తున్న నియంతకి మన గోడు పట్టడం లేదు. మన గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం పంపిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం దోచేసింది. తన సొంత అవసరాలకు దారి మళ్లించేసింది. వెరసి స్వతంత్రంగా ఉండాల్సిన గ్రామ పంచాయతీ ఖాతాలన్నీ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్లిపోయాయి. సర్పంచుల హక్కులను, అధికారాలను హైజాక్ వేసి ప్రత్యామ్నాయ వ్యవస్థలను పెట్టి ఈ ప్రభుత్వం మనల్ని చిన్నచూపు చూస్తోంది. ప్రజలకు వారి గొంతును దూరం చేసింది. నాయకుల దౌర్జన్యాలను ప్రశ్నించలేని ప్రజలు అభివృద్ధికి దూరమవుతారనటానికి ఈ నాలుగున్నరేళ్ల పాలనలో వెలవెలబో తున్న గ్రామాలే సాక్ష్యం.నిరంకుశ పాలన మొదలయ్యాక 20 మందికి పైగా సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారు. మనం ఇంకా ఉపేక్షిస్తే మన రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళ్ళి పోతుంది. ఈ నియంత పాలనకు చరమగీతం పాడేందుకు మనందరం ఏకమవుదాం. గ్రామాలను, ప్రజలను అభివృద్ధికి నోచుకోనివ్వకుండా అడ్డు పడుతున్న తీరుపై గొంతెత్తుదాం. పాలకులను నిలదీద్దాం. మన గ్రామ ప్రజల అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా మనందరం ఐక్యమై రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న కార్యక్రమాలలో పాల్గొని నియంత పాలనపై ఉద్యమిద్దాంమని పిలుపు ఇచ్చారు.

## జీతాలు చెల్లించలేని స్థితిలో రాష్ట్రం: పురందేశ్వరి

విజయనగరం: జీతాలు చెల్లించలేని స్థితిలో ఏపీ ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు బీజేపీ కార్యాలయంలో పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ...రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. బీజేపీ కేంద్రంలో సుపరిపాలన అందిస్తుంటే రాష్ట్రంలో ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. రాష్ట్ర పరిస్థితి ఆందోళన కరంగా ఉందన్నారు. సామాజిక సాధికార యాత్ర చేయడానికి వైసీపీ ఏమి అర్హత ఉందని ప్రశ్నించారు. సాధికార యాత్ర ఎందుకు చేస్తున్నారో వారికే తెలీదని పురంధరేశ్వరి పేర్కొన్నారు.

## ప్రత్తిపాడులో వైసీపీకి ఎదురుదెబ్బ

**నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన ఏలేశ్వరం, రౌతులపూడి ఎంపీపీలు**

పేరూరు/అమలాపురం: కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గంలో అధికార వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు టీడీపీ గూటికి చేరారు. ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి, రౌతులపూడి ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, భద్రవరం ఎంపీటీసీ కొప్పుల బాబ్జీ, తూర్పులక్ష్మీపురం సర్పంచ్ వీరంరెడ్డి సత్య నాగభార్గవితో సహా వైసీపీ నేతలు పలువురు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శ నారా లోకేష్ సమక్షంలో మంగళవారం పేరూరు విడిది కేంద్రంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి లోకేష్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రత్తిపాడులో ఈ సారి టీడీపీ భారీ మెజార్టీతో గెలవాలని ఈ సందర్భంగా లోకేష్ అన్నారు. నాలుగున్నరేళ్లుగా వైసీపీ ప్రభుత్వ విధానాలు తమకు నచ్చడం లేదని, ప్రత్తిపాడులో ఈ సారి టీడీపీ విజయదుందుభి మోగిస్తుందని పార్టీలో చేరిన నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్‌చార్జ్ వరుపుల సత్యప్రభ రాజా, నియోజకవర్గం ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## కోడికత్తి కేసులో కుట్ర కోణం లేదు

## హైకోర్టులో సీఎం జగన్ పిటిషన్‌కు ఎన్ఐఏ కౌంటర్

అమరావతి: ఏపీ హైకోర్టు లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వేసిన పిటిషన్‌కు ఎన్ఐఏ కౌంటర్ దాఖలు చేసింది. కోడికత్తి కేసులో లోతైన కుట్ర దాగి ఉందని, దానిపై విచారణ జరపాలంటూ గతంలో సీఎం జగన్ దాఖలు చేసిన పిటిషన్‌ను విజయవాడ ఎన్ఐఏ కోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఇందులో ఎలాంటి కుట్ర లేదని స్పష్టం చేసింది. దీనిపై తాజాగా హైకోర్టు మెట్లెక్కిన జగన్ లోతైన దర్యాప్తు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు సీఎం జగన్ పిటిషన్‌పై మంగళవారం ఎన్ఐఏ కౌంటర్ దాఖలు చేసింది. ఈ కేసులో కుట్ర కోణం లేదని ఎన్ఐఏ పేర్కొంది. మరింత లోతైన దర్యాప్తు అవసరం లేదని కౌంటర్‌లో ఎన్ఐఏ మరోసారి పేర్కొంది. నిందితుడు శ్రీను ఎయిర్ పోర్టులో వ్యవహరించిన తీరుపై కౌంటర్‌లో ఎన్ఐఏ సమగ్రంగా వివరించింది. దాడికి ముందు జగన్ వద్దకు వచ్చి 160 సీట్ల వస్తాయని చెప్పాడని, తర్వాత దాడికి పాల్పడ్డాడని ఎన్ఐఏ పేర్కొంది. ఈ కేసుపై సాధారణ విచారణ కొనసాగుతుందని, లోతైన విచారణ ను ఇప్పటికే పూర్తయినందున మరోసారి విచారణ అవసరం లేదని ఎన్ఐఏ తెలిపింది.

# విశాఖపై కపట ప్రేమ!



మన్నవ సుబ్బారావు

రాజధాని అమరావతిలో నిర్మించిన అనేక భవనాలు వదిలేసి వెళ్తామని చెప్పడం చూస్తే హృదయం ద్రవిస్తోందని హైకోర్టు జడ్జి రాకేష్ కుమార్ చేసిన వ్యాఖ్యలు గుర్తుకు వస్తున్నాయి. అమరావతిని తరలిస్తామని చెప్పడం ప్రభుత్వ మతిలేని చర్యగాక మరేమిటని ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఆరు దశాబ్దాల తర్వాత ఒక అద్భుతమైన గ్రీన్ ఫీల్డ్ రాజధాని ఏర్పడే అవకాశాలను కాలరాస్తూ మూడు రాజధానులంటూ జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పిచ్చి తుగ్లక్ చర్యగా ప్రముఖ జర్నలిస్ట్ శేఖర్ గుప్తా అభివర్ణించారు. రాజధాని అమరావతిని నిలిపివేయడం జాతీయ విషాదమని ఆయన వ్యాఖ్యానించారు. కేవలం అమరావతిని నాశనం చేయాలన్న ఏకైక లక్ష్యంతో నిన్నటి వరకు మూడు రాజధానుల పేరుతో కాలం వెళ్లబుచ్చారు. ఇప్పుడు ఉత్తరాంధ్ర వెనుకబాటు ముసుగులో రాజధానిని విశాఖకు తరలించేందుకు నడుంబిగించారు. ఎవరికి తోచినట్లు వారు రాజధానిని మార్చుకుంటూ పోతే రాష్ట్ర పరిస్థితి ఏమిటనే ఆందోళనలో ప్రజలు ఉన్నారు.

### రుషికొండపై నిర్మిస్తున్న భవనాలు జగన్ కోసమే

సమీక్షలు, పర్యవేక్షణ చేయడానికి విశాఖలో ఇన్ని కోట్లు ఖర్చుపెట్టి సీఎం క్యాంపు ఆఫీసు, అధికారులకు వసతుల పేరిట ఇంత ప్రజాధనం దుర్వినియోగం చేయాల్సిన అవసరం ఉందా? ఉత్తరాంధ్రలో నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు అన్నింటికి కలిపి ఖర్చుపెట్టిన దానికంటే.. రుషికొండపై ముఖ్యమంత్రి కోసం నిర్మించిన విలాసమైన భవనానికి ఎక్కువ ఖర్చు చేశారు. రాత్రి బస చేయడానికి టూరిజం భవనాలను సీఎం క్యాంపు ఆఫీసుగా గుర్తించామని అధికారులు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. మొదటి నుంచి రుషికొండపై నిర్మిస్తున్న భవనాలు సీఎం కోసమేనన్నది జగమెరిగిన సత్యం. ముఖ్యమంత్రి సమీక్షా సమావేశాలు పెడితే.. వారికి వసతి, ఆఫీసుల కొరకు ఇంకా అనేక భవనాలను గుర్తించారు. అందులో ప్రధానమైనవి ఐటీ ఇండస్ట్రీ కోసం నిర్మించిన మిలీనియం టవర్స్. అందుకే హడావుడిగా ఐటీ కంపెనీలను ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారు.

### విశాఖకు వెళ్లడమంటే కోర్టు ధిక్కరణే

ఓ వైపు విశాఖలో పరిశ్రమల కోసం పారిశ్రామిక సదస్సులు పెడుతూ.. మరోవైపు ఉన్న పరిశ్రమలను తన్ని తరిమేస్తున్నారు. మిలీనియం టవర్స్ లో 18వేల మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వాటన్నింటినీ ఖాళీ చేయించారు. విశాఖ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ను, రోగులను, వైద్యులను కూడా ఖాళీ చేయించి అధికారుల వసతి కోసం కేటాయించారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్యాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు, ఫైర్ ఆఫీసులో హెూం డిపార్ట్ మెంట్ పెడుతున్నారు. విశాఖలో ఉన్న కల్యాణ మండపాలు, ఇతర అతిథి గృహాలు అన్నింటిని స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములన్ని జగన్ అండ్ కో కబ్జా చేయగా.. మిగిలిన ప్రభుత్వ ఆస్తులు తనఖా పెట్టి రూ.25వేల కోట్లు అప్పు తెచ్చారు. ఇక కబ్జా చేయడానికి, అమ్మడానికి, తాకట్టుపెట్టడానికి అక్కడ మిగిలిందేమీ లేదు. హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో విచారణ దశలో ఉన్న అంశాలను ధిక్కరిస్తూ మూర?ంగా, మొండిగా విశాఖకు వెళ్తున్నామని చెప్పడం కోర్టు ధిక్కరణ కాదా?

### మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చు

అభివృద్ధి, పాలనపై జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ దృష్టి పెట్టలేదు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మూడు రాజధానులు అంటూ వివాదం సృష్టించారు. మూడు ప్రాంతాల అభివృద్ధి ముసుగులో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారు. రైతులు రాజధానికి భూములు ఇచ్చి ఎనిమిదేళ్లు దాటింది. కానీ ఇంతవరకు రైతులకు ప్లాట్లు ఇవ్వలేదు. రైతులకు, భూమికి ఉన్న బంధం విడదీయరానిది. రైతులు తమ న్యాయమైన హక్కుల కోసం నినదిస్తే 144 సెక్షన్, పోలీస్ చట్టం 30 లాంటివి పెట్టి వారిని స్వేచ్ఛగా తిరగనీయకుండా నిర్బంధాలకు గురిచేశారు. వారి పాదయాత్రలకు సైతం అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. భూమిని నమ్ముకున్న రైతుల జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాల్లా బతుకుతున్నారు. వారి జీవించే హక్కును కాలరాశారు. అమరావతి రైతుల ఉద్యమం ప్రారంభమై నాలుగేళ్లు దాటింది. అప్పటి నుంచి మహిళలు, రైతులు ఉద్యమిస్తుంటే.. వారి మొర ఆలకించలేదు. అమరావతి రాజధానిని కడతామని నమ్మబలికి బ్యాంకుల నుంచి ప్రభుత్వం రూ.3 వేల కోట్ల అప్పు తెచ్చింది. ఆ అప్పులకు వడ్డీలు కూడా కట్టలేదు. అభివృద్ధి చేయకపోగా రాజధాని ప్రాంతాన్ని పాడుబెట్టి అక్కడ ఉన్న సామాగ్రిని, ఇసుక, ఇనుము చివరకు రోడ్లను సైతం తవ్వి గ్రావెల్ ను అమ్ముకుంటున్నారు. రాజధాని ప్రాంతంలో 10 ప్రధానమైన రహదారులను పర్యవేక్షిస్తున్న లీ అసోసియేట్ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం తరిమివేసింది.

### కలల రాజధానిని పాడుబెట్టారు

ప్రపంచంలోనే ఆరు అద్భుత భవిష్యత్ నగరాల జాబితాలో అమరావతికి చోటుదక్కిందనే వార్త తెలుగువారిలో ఆనందాన్ని కలిగించక మానదు. రాబోయే 50 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉండబోతుందో అనేదానికి అమరావతి అద్దం పడుతుందని ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ అనే పత్రిక ప్రచురించింది. న్యూయార్క్ కేంద్రంగా కొన్ని దశాబ్దాల నుంచి ఈ పత్రిక నడుస్తోంది. ముందుచూపుతో భావితరాల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని అప్పటి ప్రపంచాన్ని ఇప్పుడే గత ప్రభుత్వం ఆవిష్కరించింది. 6 మోస్ట్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ బీయింగ్ బిల్ట్ అరౌండ్ ది వరల్డ్ శీర్షికతో ఆ మ్యాగజైన్ నగరాల నమూనాలతో సహా వెల్లడించింది. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రపంచస్థాయి నగరంగా అవతరించబోతున్న ఆంధ్రుల కలల రాజధానిని ఉద్దేశపూర్వకంగా పాడుబెట్టారు. ప్రజల ఆశలు, ఆనందాన్ని ఆవిరి చేశారు. రాజధానిపై తీర్పు వెలువడటానికి ఏడాది ముందే హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు కొన్ని కీలకమైన వ్యాఖ్యలు చేసింది. నేరస్థులు ఎన్నికల్లో పోటీ చేయకుండా చట్టం చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే ఉన్నత పదవులను అధిరోహించి ప్రజాస్వామ్యాన్ని ఇష్టారాజ్యంగా వాడుకుంటారనే హైకోర్టు వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. విభజన చట్టానికి లోబడి అమరావతి రాజధాని ఏర్పడిందని, మూడు రాజధానుల అంశం అసలు కేంద్ర ప్రభుత్వ దృష్టిలో లేదని రాజ్యసభలో ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. నాడు పాలనను చూశాం, నేడు పీడన చూస్తున్నామనే ప్రజల వేదన అర్థం చేసుకోవాలి.

### వికేంద్రీకరించాల్సింది అభివృద్ధిని కానీ పాలన కాదు

అసలు రాజధాని ఎవరి కోసం? ప్రజల కోసమా, జగన్ రెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసమా? విశాఖపై కపట ప్రేమ చూపిస్తున్నారు. రాజధాని ముసుగులో ధ్వంస రచన చేస్తున్నారు. ఉత్తరాంధ్ర వాసులు ఎవరూ రాజధాని కావాలని కోరుకోవడం లేదు. వికేంద్రీకరించాల్సింది అభివృద్ధిని కానీ పాలన కాదు. జగన్ రెడ్డి ఇసుకను, మద్యాన్ని కేంద్రీకృతం చేసి ఇష్టానుసారంగా దోచుకుంటూ వినియోగదారులను కష్టాల్లోకి నెట్టారు. విశాఖను ఆర్థిక రాజధాని చేయాలని గత ప్రభుత్వం కృషిచేసింది. ఇప్పుడు విలువైన భూములు దోచుకోవడానికి కుట్ర పన్నారు. ఇప్పటికే విశాఖలో రూ.40వేల కోట్ల విలువైన భూములను కబ్జా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మూడేళ్ల నుంటి కార్మికులు పోరాడుతున్నారు. జగన్ రెడ్డి మాత్రం స్టీల్ ప్లాంట్, గంగవరం పోర్టు అదానీకి ధారాదత్తం చేయాలని చూస్తున్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని అటకెక్కించారు. రైల్వే జోన్ ను నిర్లక్ష్యం చేశారు, గిరిజన యూనివర్సిటీ ఊసే లేదు. విభజన హామీల్లో భాగంగా వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలకు రావాల్సిన నిధుల విషయంలో ఎలాంటి ప్రయత్నం చేయకపోగా... ఇప్పుడు రాజధాని అంటూ అ ప్రాంత ప్రజలను మభ్యపెడుతున్నారు.

### ప్రభుత్వంపై సుప్రీం కోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాలి

న్యాయస్థానాల తీర్పులను గౌరవించకుండా రాజధాని విశాఖకు తరలించే ప్రయత్నాలను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై కేసు నమోదు చేయాలి. ఉత్తరాంధ్ర అభివృద్ధి ముసుగులో జగన్ రెడ్డి చేస్తున్న వికృత చేష్టలు, కుట్రలు, కుతంత్రాలు దేశవ్యాప్తంగా బహిర్గతమయ్యాయి. ఒకవైపు ఆర్థిక సంక్షోభం, మరోవైపు రాజకీయ సంక్షోభాలతో అధికారం చేజారిపోతుందనే అభద్రతాభావంతో ముఖ్యమంత్రి ఉన్నారు. చంద్రబాబుపై నమోదు చేసిన అక్రమ కేసుల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే విశాఖ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారు. రాష్ట్ర రాజధాని ఎక్కడో తెలియకుండానే పాలన పూర్తైంది. చివరకు రాజధాని లేకుండానే పదవీకాలాన్ని పూర్తిచేసుకున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి అంటూ మొసలికన్నీరు కారుస్తున్నారు. రాజధానిపై జగన్ రెడ్డి కపట నాటకాలు కప్పిపెట్టాలి. ఇప్పటికే స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని బలిచేశారు. ఇంకా మీ మాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

## పలు ప్రభుత్వ పాఠశాలలకు సామాగ్రి అందించిన నందమూరి వసుంధర

**హెరిటేజ్ సంస్థ సహకారంతో రూ.8 లక్షల విలువైన సామాగ్రి అందజేత**



హిందూపురం (చైతన్యరథం): విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అవసరమైన సేవలు చేయడానికి బాలకృష్ణ ఎప్పుడూ ముందుంటారని ఆయన సతీమణి వసుందర తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవ ర్గంలో పలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి అవసరమైన సామాగ్రిని అందించారు. హెరిటేజ్ సంస్థ సహకారంతో 8 లక్షల రూపాయల విలువ గల సామాగ్రిని ఆమె అందజేశారు. నియోజకవర్గంలోని కొన్ని పాఠశాలలకు జిరాక్స్ మిషన్లు, కంప్యూటర్లు, ఎల్ ఈడీటీవీలు, ప్రింటింగ్ మిషన్లు, సోలార్ వాటర్ హీటర్ ప్లాంట్‌ను అందించి.. తరువాత వాటిని ఆమె ప్రారంభించారు. నియోజకవర్గ అభివృద్ధే తమ లక్ష్యమన్నారు. కార్పొరేట్ పాఠశాలకు మన బడి ఏ మాత్రం తక్కువ కాదన్నారు. పిల్లలను చూస్తుంటే తనకు భగత్ సింగ్, అబ్దుల్ కలాంలు కనిపిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పిల్లలతో ప్రసంగించిన వసుంధర, చంద్రయాన్ విజయంలోనూ తెలుగువారి హస్తం ఉందని అన్నారు. అందరూ గొప్పవారిగా ఎదగాలని పిల్లలకు ఆమె సూచించారు.



## ఓటర్ల జాబితాలో తప్పులను సరిచేయండి: కొనకళ్ల నారాయణ

మచిలీపట్నం,చైతన్యరథం: కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల పర్యవేక్షణ అధికారి, కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా రివ్యూలో మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో ఓటర్ల జాబితాలో ఉన్నటువంటి అవకతవకలను వారికీ వివరిస్తూ వాటియొక్క పూర్తి వివరాలతో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, పామర్రు నియోజకవర్గ వర్ల కుమార్ రాజా ,పెడన నియోజవర్గం ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ తదితర ముఖ్య నాయకులతో కలిసి వినతిపత్రం అందచేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్‌లో విడుదల చేసిన డ్రాఫ్ట్ ఎలక్ట్రోల్ రోల్ ఉన్న ఓట్ల అవకతవకల గురించి వివరించి వారికీ వినతిపత్రం అందచేశామన్నారు. తాము గమనించిన దాని ప్రకారం మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో దాదాపు 45000 ఓటర్లును ఇంకా సవరించాల్సి ఉందని, ఇవన్నీ కూడా చనిపోయిన వారి ఓట్లు,డబల్ ఎంట్రీ ఓట్లు ,వలస వెళ్లిన ఓట్లు, ఒకే డోర్ నెంబర్ కలిగిన ఓట్లు ఉన్నాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రణాళిక బద్ధంగా, నిబద్ధతగా నిర్వహించడానికి కచ్చితమైన ఓటర్ల జాబితా చాలా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. చివరి ముసాయిదా ఓటర్ల జాబితా రూపకల్పనకు ఇంకా సమయం ఉన్నందున, తాము లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకొని స్పష్టమైన, తప్పులులేని ఓటర్ల జాబితాను రూపొందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, ఇలియాస్ పాషా, లంకె నారాయణ ప్రసాద్, బత్తిన దాస్, పిప్పళ్ళ కాంతారావు, అక్కుమాహంతి రాజా, దిలీప్, దేవరపల్లి అనిత, లంకిశెట్టి నీరజ తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీల ఓట్ల తొలగింపుపై చర్యలు తీసుకోండి..!

**- కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ -**



చిత్తూరు చైతన్యరథం: ఇతర ప్రాంతాలలో కూలి పనులకు వెళుతున్న వలస కూలీల ఓట్లను తొలగిస్తున్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు చిత్తూరు జిల్లా కలెక్టర్ షన్మోహన్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కలిసి ఓటర్ జాబితాలలో నెలకొన్న తప్పులను సరిచేయాలని కోరారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు కలెక్టర్‌తో మాట్లాడుతూ... కుప్పం నియోజకవర్గంలో నుంచి పక్క రాష్ట్రమైన బెంగళూరులో వలస కూలీలుగా వెళుతున్నారని అలాంటి వారి ఓట్లను తొలగించారని తెలిపారు. ఓటర్ జాబితాలో నూతనంగా చేరుస్తున్న ఓటర్లను ఒక పార్టీ చెప్పిన వారిని చేస్తున్నారని ఆరోపించారు. దినిపై తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు వెంకటమణి ప్రసాద్ (పులివర్తి నాని), టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# అసంబద్ధ, అనాలోచిత నిర్ణయాలతో విద్యా వ్యవస్థ నిర్వీర్యం!

ప్రభుత్వ అనాలోచిత, అసంబద్ధ చర్యలు మూలంగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయింది. విద్యా వ్యవస్థను నాశనం చేసి పెద పిల్లలకు విద్యను దూరం చేసిన జగన్ రెడ్డి విద్యా వ్యవస్థను ఉద్దరించానని చెప్పడం ఆయన అబద్దాలకు నిదర్శనం. పెత్తందార్లకు, పేదలకు మధ్య యుద్ధమని, తాను పేదల పక్షమని డప్పుకొట్టు కొంటున్నసియం జగన్ రెడ్డి ఆ పేదల పిల్లలకు బడులను లేకుండా చెయ్యడం పేదల పక్షమా? నూతన జాతీయ విద్యా విధానం పేరుతో జగన్ ప్రభుత్వం పాఠశాల విద్యను నాశనం చేశారు. నూతన విద్యావిధానం దేశ విదేశీ కార్పొరేట్లకు ఉపయోగపడుతుంది తప్ప సామాన్యులకు ఎవరికీ ఉపయోగ పడదు. వైసిపి ప్రభుత్వం దానిని వ్యతిరేకించవలసింది పోయి పూర్తిస్థాయిలో అమలు చేయడానికి పూనుకోవడం దారుణం. విద్యా రంగం నిర్వహణలో ప్రభుత్వ విధానం పరమ అద్వాన్నంగా ఉంది.రాష్ట్రంలో గడిచిన నాలుగున్నరేళ్లలో 4,709 పాఠశాలలు మూత పడినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన అనాలోచిత సంస్కరణల ప్రభావం వల్ల ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు మూత పడ్డాయి. సంస్కరణల మూలంగా 2,045 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు మూత పడ్డాయి. కరోనా సమయంలో చిన్న ప్రైవేట్ పాఠశాలలు నడపలేక 2,664 కనుమరుగు అయ్యాయి. 2019-20 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో మొత్తం 63,463 పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో కేంద్ర ప్రభుత్వ పాఠశాలలు 61, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలు 4,287, స్థానిక సంస్థలు జెడ్పి, ఎంపిపి, మున్సిపల్ ఆధ్వర్యంలో నడిచేవి 40,708, ఎయిడెడ్ విద్యాసంస్థలు 2,234, ప్రైవేట్ పాఠశాలలు 16,173 ఉన్నాయి. 2023-24 విద్యా సంవత్సరానికి 58,754 పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పాఠశాలలు సంఖ్య 58కి, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 3,902కు, స్థానిక సంస్థల సంఖ్య 40,495, ఎయిడెడ్ 787, ప్రైవేట్ 13,509కు పడిపోయాయి. రాష్ట్రంలో మొత్తంగా నాలుగున్నరేళ్లలో 4,709 పాఠశాలలు మూతపడ్డాయి.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానం (ఎన్ఇపి), అదేవిధంగా అప్పు కోసం ప్రపంచ బ్యాంకుతో చేసుకున్న సాల్ట్ పథకం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో భారీ సంస్కరణలు తీసుకొచ్చింది.ఈ ప్రభావం పాఠశాలల మూతకు దారి తీసింది. రాష్ట్ర వ్యాప్తంగా 4,234 పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను ఉన్నత పాఠశాలల్లో గత విద్యా సంవత్సరం ప్రభుత్వం విలీనం చేసింది. తరగతులను తరలించడంతో మిగిలిన 1,2 తరగతుల పిల్లల సంఖ్య తగ్గిపోయింది. కేవలం రెండు తరగతులే అక్కడ ఉండటం, పిల్లల సంఖ్య తక్కువగా ఉండటం, ఉపాధ్యాయుడు ఒక్కడే బోధించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించారు. పిల్లలు లేరని కారణం చూపుతూ ఈ సంవత్సరం 111 ప్రాథమిక పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం మూసివేసింది. జిఓ 117తో ఉపాధ్యాయులను తగ్గించి పిల్లలను బడికి దూరం చేసింది. దీంతో చేరేవారు లేక 500 వరకు మూతపడ్డాయి.ప్రభుత్వం జారీ చేసిన 117 ఉత్తర్వులతో ప్రాథమిక పాఠశాలల భవనాలు అలంకార ప్రాయం కానున్నాయి. మరో వైపు 3,4,5,తరగతుల విలీనంతో ఉన్నత పాఠశాలల్లో తరగతి గదుల కొరత ఏర్పడింది. ఈ నిర్ణయంతో పూర్తిగా ప్రాథమిక పాఠశాలలు ఉనికి కోల్పోయ్యాయి.

### పేద విద్యార్థులను ప్రాథమిక విద్యను దూరం చేయ్యడం పేదల పక్షమా?

విద్యా శాఖని ఉద్ధరిస్తున్నట్లు గొప్పలు చెప్పడమే తప్ప పిల్లల అవసరాలను జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎస్సీ ,ఎస్టీ,బీసీ,మైనార్టీ పేద పిల్లలు గొప్ప చదువులకు వెళ్లేలా చేసాం ,ప్రభుత్వ బడుల్లో ఆణిముత్యాలు మెండుగా వుండే విద్యా విధానాన్ని తీసుకొచ్చింది మీ మేన మామ ప్రభుత్వం అంటూ బులిపించిన జగన్ రెడ్డి ఊరి బడులకు తాళాలు వేశారు. పేదపిల్లల చదువులను చట్టుబండలు చేసారు.మార్కెట్ సరుకుగా మారిన ప్రైవేటు, కార్పొరేట్ విద్యను కొనుక్కోలేని బడుగు, బలహీన, పేద పిల్లలకు ప్రభుత్వ బడులే దిక్కు.కానీ జగన్ ప్రభుత్వం ఆ అవకాశాన్నీ దూరం చేసారు. విద్యారంగాన్ని సమూలంగా మారుస్తామని హామీ ఇచ్చి 6.41లక్షల మంది పేదపిల్లలు ప్రయివేటు బడులకు వెళ్లే విధంగా సమూల మార్పులు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని మొదలుపెట్టగానే అన్ని ఇతర రాష్ట్రాల కంటే ముందే జగన్ ప్రభుత్వం అమలు చేస్తోంది. 3-4-5 తరగతులను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విలీనం చెయ్యడంతో 1-2..రెండు తరగతులే ఉండటంతో స్కూళ్లకు విద్యార్థులు రాక ఆ పాఠశాలలు మూతపడ్డాయి.ప్రపంచ బ్యాంకు ఋణం కోసం మానవ వనరుల వ్యయాన్ని తగ్గించు కుంటామన్న నిబంధనతో ఈ దుస్థితి.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ పేదపిల్లల పై నిజంగా ప్రేమ ఉంటే జగన్ రెడ్డి ఇలా వ్యవహరిస్తారా? గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 1,73,416 మంది విద్యార్థులు మధ్యలో చదువు మానేశారు. పెత్తం దారీ విధానం రూపు మాపడం అంటే పేదపిల్లలు చదువుకొనే ప్రభుత్వ పాఠశాలలు మూసి వెయ్యడమా జగన్ రెడ్డి?ప్రవేటు బడులతో పోటీ పడటం అంటే ప్రాథమిక పాఠశాలలకు తాళాలు వెయ్యడమా? పేద విద్యార్థులను ప్రాథమిక విద్యను దూరం చేయ్యడం పేదల పక్షమా జగన్ రెడ్డి? మొత్తం మీద పాఠశాల విద్యా వ్యవస్థ నిర్వీర్యం చేశారు.విద్యా రంగం నిర్వహణలో ప్రభుత్వ విధానం పరమ అద్వాన్నంగా ఉంది.,

### పేద విద్యార్థుల తల్లిదండ్రులపై చదువుల భారం?

కరోనా సమయంలో పాఠశాలలు నడవకపోవడంతో సిబ్బందికి, నిర్వహణకు పాఠశాలలకు కష్టంగా మారి, అప్పులు కూడా పుట్టకపోవడంతో 2,600కుపైగా మూసేశారు. ప్రభుత్వ, ఎయిడెడ్, చిన్న ప్రైవేట్ పాఠశాలలు భారీగా మూతపడటంతో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులను పెంచేశారు. దీంతో పేద విద్యార్థుల తల్లిదండ్రులపై చదువుల భారం పెరిగింది. గతంలో ప్రాథమిక స్థాయిలో సుమారు రూ.15 వేలు ఉండగా, తర్వాత రూ.25 వేలకు పెరిగి పేద తల్లిదండ్రులుపై భారం పడింది.పాఠశాలల మూతతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గింది. కరోనా వల్ల 2020-21, 2021-22 విద్యా సంవత్సరాల్లో ప్రభుత్వ బడుల్లో చేరే వారి సంఖ్య బాగా పెరిగింది. ప్రైవేట్ పాఠశాలలు నడవకపోవడంతో ఆ రెండేళ్లల్లో సుమారు 44లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లోనే ఉన్నారు. 2019-20లో ప్రభుత్వ, ఎయిడెడ్ బడుల్లో చదివిన వారి సంఖ్య 40,15,881. ప్రస్తుతం విద్యాసంవత్సరం ఈ సంఖ్య 38,25000కు పడిపోయింది. అంటే నాలుగేళ్లలో 1,90,881 మంది ప్రభుత్వ విద్యకు దూరమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నఅసంబద్ధ నిర్ణయాలతో ఎయిడెడ్ పాఠశాలలు మూతపడ్డాయి. వీటిని ప్రభుత్వానికి అప్పగించాలని, లేదంటే అక్కడ ఉన్న ఉపాధ్యాయులను ప్రభుత్వానికి అప్పగించి సొంతంగానే నడుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంది. దీంతో కేవలం తక్కువ సంఖ్యతో మాత్రమే ప్రభుత్వానికి ఆయా యాజమాన్యాలు అప్పగించాయి. మిగిలిన వాటిల్లో చాలామంది పాఠశాలలను నిర్వహించడం లేదు. ఉన్న విద్యార్థులను వేరే పాఠశాలకు పంపి మూతవేశాయి. విజయవాడలో మాంటిస్సోరి పాఠశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. కానీ ఇక్కడ పాఠశాలను నడపకుండా సబ్‌కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాలను నడుపుతోంది. దీంతో అక్కడ ఉన్న విద్యార్థులు కొంతమంది దగ్గర్లోని ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లగా, మరికొంత మంది ప్రైవేటు పాఠశాలల్లో చేరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదపిల్లలపై నిజంగా ప్రేమవుంటే ఇలా వ్యవహరిస్తారా?

### సెకండరీ విద్యలో డ్రాపవుట్స్ రేటు 16.7 శాతం,

చివరికి విద్యాహక్కు చట్టానికి సైతం తమకనుకూలంగా సవరణలు చేశారు.ఆంధ్రప్రదేశ్ లో సెకండరీ విద్యలో డ్రాపవుట్స్ రేటు 16.7 శాతంగా కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్ సాక్షిగా వెల్లడైంది. నాలుగున్నరేళ్ళు అయినా ఒక్క డిఎస్‌సి నిర్వహించలేదు.యూనివర్సిటీలకు వైస్‌చాన్సలర్లుగా తమకు అనుకూలమైన వారిని నియమించుకొన్నారు. యూనివర్సిటీల్లో రాజకీయ జోక్యం పెరిగింది. నాడు-నేడు వంటి కొన్ని మభ్యపెట్టే కార్యక్రమాలు తప్ప సర్కారీ స్కూళ్ల సాధికారత ఎక్కడా? కావునా ప్రభుత్వ ప్రవేటు బడులతో పోటీ పడటం అంటే ప్రాథమిక పాఠశాలలకు తాళాలు వెయ్యడమా అంటున్నారు ప్రజలు.అట్లాగే 2 వ తరగతి పాఠాన్ని5 వ తరగతి,అయిదవ తరగతి పాఠాన్ని10 వ తరగతి విద్యార్థులు చదవలేకపోవడం ఏమిటని హైకోర్టు ప్రశ్నిస్తూ ఇలాంటి దుస్థితికి సిగ్గుపడాలని వాతలు పెట్టేంతగా విద్యావ్యవస్థను సమూలంగా మార్చారా జగన్ రెడ్డి? ఏది ఏమైనా విద్యా వ్యవస్థను జగన్ ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోంది. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో జగన్ ప్రభుత్వం పాఠశాల విద్యను నాశనం చేయ్యడం సమర్ధనీయం కాదు.ఏది ఏమైనా జగన్ ప్రభుత్వ అనాలోచిత, అసంబద్ధ చర్యలు మూలంగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయింది

# రైతు, కార్మిక ఉద్యమ నేతలపై కేసులు పెడితే సహించేది లేదు

## మహాధర్నా ముగింపు సభలో రాష్ట్ర కర్షక, కార్మిక నేతలు




అమరావతి, చైతన్యరథం: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్‌రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారులపై ఉక్కుపాదం మోపుతున్నాయని, ప్రజల సమస్యలపై పోరాడుతుంటే కేసులు పెడుతూ వేధిస్తున్నాయని రాష్ట్ర కర్షక, కార్మిక నేతలు మండిపడ్డారు. దేశంలో, రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమల్లో ఉందని, దీనిపై పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాయి. సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రెండోరోజు మహా ధర్నా విజయవాడ జింఖాన గ్రౌండ్‌లో కొనసాగింది. మంగళవారం జరిగిన ధర్నాకు రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె .వి. వి ప్రసాద్, రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, జాస్తి కిషోర్, కె.ధనలక్ష్మి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.

**ధర్నాను ఉద్దేశించి పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు సీనియర్ న్యాయవాది నక్క సుబ్బారావు, బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ** దేశంలోనూ, రాష్ట్రంలోనూ అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను విమర్శించారు.ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పై అంక్షలు విధిస్తున్నారని,ఈ విధానం ఎంత మాత్రం సరికాదన్నారు. సమస్యలపై స్పదించే వారి పౌర హక్కులకు హరించి వేస్తున్నారని, ఇటువంటి అప్రజాస్వామిక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ప్రజా ఉద్యమకారులపై కేసులు పెట్టడం, ఉద్యమాలు నిర్వహించకుండా అడ్డుకోవడమంటే నియంతృత్వముగా వ్యవహరించడమే అన్నారు.

**తూర్పుగోదావరి, పశ్చిమగోదావరిజిల్లాల శాసనమండలి సభ్యులు ఐ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ** రాష్ట్రంలో గత నాలుగేళ్ల నుండి టీచర్స్ పోస్టులు భర్తీ చేయకుండా వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యవహారిస్తోందని, ఇది ఒక చేతకాని ప్రభుత్వమని అన్నారు. కొన్ని సంవత్సరాలు నుండి 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులన్నీ భర్తీ చేస్తామని హమినిచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను తుంగలో తొక్కారని అన్నారు. జాబు ఇవ్వని జగన్ మోహన్ రెడ్డి జాబును తీసివేయాలని పిలుపునిచ్చారు. విద్యారంగంలోనే ప్రాథమిక, సెకండ్ రీ స్థాయిలో విద్యాసంస్థలల్లో విద్యాబోధన తగిన ప్రమాణాలతో ఉండకపోవడం, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యాబోధన చాలా అధిక వ్యయంతో కూడుకున్నందున పేద వర్గాలలోని పిల్లలు నాణ్యతతో కూడిన విద్యను అందుకోలేకపోతున్నారని, అటు జగన్మోహన్ రెడ్డి ఇటు మోడీ ఇద్దరు కలిసి పేదవాళ్ళకి విద్యను దూరం చేస్తున్నారని విమర్శించారు.

**ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. రవీంద్రనాథ్ మాట్లాడుతూ** కేంద్ర ప్రభుత్వం 47 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందని, ఇది అత్యంత దుర్మార్గమన్నారు. మోడీ ఆర్థిక విధానాలను దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మి వేస్తుందని దీనివల్ల పేద బలహీన, బడుగు వర్గాల వారికి రిజర్వేషన్లు పోతాయని,అన్ని రకాలుగా నష్టపోతారని, సామాజిక న్యాయం దెబ్బతింటుందని, ప్రభుత్వ రంగ సంస్థల కాపాడుకోవాల్సిన భాద్యత మన అందరి మీద ఉందని ఆయన అన్నారు.

**ప్రొఫెసర్ డి.సోమసంద్రం మాట్లాడుతూ** మోడీ ప్రభుత్వంలో పత్రిక స్వేచ్ఛ లేకుండా పోయిందని, వర్కింగ్ జర్నలిస్టులకు భద్రత లేకుండా చేసిందని మోడీ ప్రభుత్వం పని భద్రత మెరుగైన వేతనము తదితర అంశాలను గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. పత్రిక స్వేచ్ఛకు, పౌర హక్కులు, వాక్ స్వాతంత్ర్యానికి స్వేచ్ఛ హక్కులను బిజెపి కేంద్ర ప్రభుత్వం హరిచివేస్తుందని అన్నారు. సంవత్సరం పాటు నిర్వహించిన చారిత్రాత్మకమైన రైతాంగ పోరాటానికి న్యూస్ యాజమాన్యం సహకరించిందనే పేరుతో ఎఫ్ ఐ ఆర్ లో ఆరోపణలు చేయటం అత్యంత హేయమైన చర్య అన్నారు.

**ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ మాట్లాడుతూ** వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులను అన్ని రకాల ఆదుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద ఎత్తున మహిళలు కదిలి వచ్చి ధర్నాలో పాల్గొన్నందుకు అభినందించారు.

ఈ కార్యక్రమంలో పి జమలయ్య ,ఆళ్ళవెంకట గోపాలకృష్ణారావు, కుర్రానరేంద్ర, ఆంధ్రప్రదేశ్ లారీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై వి. ఈశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ కిసాన్ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాథరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వి నాగేశ్వరరావు, ప్రముఖ రైతు సంఘం నాయకులు ఎం.వెంకటరెడ్డి, కొల్లా రాజమోహన్, ఇ.ప్రభాకర్ రెడ్డి, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, తోట ఆంజనేయులు, డి.హరనాథ్, పి.ప్రభాకర్ రెడ్డి, బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు అజయ్, ఎన్జీవో సంఘం రాష్ట్ర నాయకులు ఎ.విద్యాసాగర్, ఎఐటిసి రాష్ట్ర నాయకులు రాధాకృష్ణమూర్తి, కృష్ణాజిల్లా లారీ అసోసియేషన్ అధ్యక్షులు టి. లక్ష్మణస్వామి, ఎల్ఐసి నాయకులు కిషోర్ పాల్గొన్నారు.

# దగాపడ్డ బీసీలారా దండు కడదాం..!

**- బీసీలను బానిసలుగా చూస్తున్న జగన్‌రెడ్డి**
**- రాష్ట్ర స్థాయి అఖిలపక్ష రౌండ్ టేబుల్ తర్వాత సత్తా చూపిస్తాం**
**- బీసీలంతా ఐక్యంగా ఉంటే జగన్‌రెడ్డి ఇంటికే..!**
**- గుంటూరు జిల్లా అఖిలపక్ష బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**



అమరావతి, చైతన్యరథం: గుంటూరు జిల్లా టీడీపీ బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ అధ్యక్షతన కోర్టు రోడ్డు, ఎన్జీవోస్ కల్యాణ మండపంలో గుంటూరు జిల్లా అఖిలపక్ష బిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర బిసి విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర, ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు పశ్చిమ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి బూర్ల రామాంజనేయులు, రాష్ట్ర బిసి విభాగం ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, జోన్ 3 బిసి విభాగం పరిశీలకులు తమ్మిశెట్టి రమాదేవి, గుంటూరు జిల్లా అఖిలపక్ష బిసి రౌండ్ టేబుల్ పరిశీలకులు ఉప్పుటూరి పేరయ్య యాదవ్, మల్లెల ఈశ్వరారారవు పాల్గొన్నారు..

**మాజీ మంత్రి,టీడీపీ రాష్ట్ర బిసి విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..** "నాలుగున్నర సం.లుగా వైకాపా పాలనలో బిసిలు అణచివేతకు గురవుతున్నారు. బీసీలలో ఐక్యత లేకపోవడం వల్ల, ప్రశ్నించేవారు లేకపోవడం వల్లనే బీసీలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి. మనలో ఇన్నాళ్లూ అనైక్యత కారణంగా అందరికీ చులకనైపోయాం. బిసిల ఐక్యత చాటిచెప్పడం కోసమే పార్లమెంటుల వారీగా అఖిలపక్ష బిసి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నాం. డిసెంబర్ మొదటి వారంలో రాష్ట్ర స్థాయి అఖిలపక్ష బిసి రౌండ్ టేబుల్ జరుగుతుంది.. అక్కడనుండి బిసిల ఐక్యత ఎలా ఉంటుందో... బిసిలను పట్టుకుంటే ఎలా ఉంటుందో ప్రభుత్వానికి చూపిస్తాం. బిసి సబ్ ప్లాన్ నిధులు 75 వేల కోట్ల రూపాయలు దారి మళ్లించారు... 56 కార్పొరేషన్లు పెట్టారు కానీ ఒక్క రూపాయి కూడా ఒక్క కార్పొరేషన్ కి కూడా కేటాయించలేదు ఈ వైసిపి ప్రభుత్వం. రిజర్వేషన్లు 10 శాతం తగ్గించి 17 వేలమందికి రాజ్యాంగపరంగా రావలసిన కుర్చీలు రాకుండా చేసింది వైకాపా ప్రభుత్వం. ప్రశ్నిస్తే దాడులు, కేసులు.... మన రిజర్వేషన్ల కోసం పోరాడిన యోధులు బిపి మండల్ విగ్రహాన్ని నిర్మించాలని శంకుస్థాపన చేస్తే దిమ్మెని కూల్చేశారు. రజక సోదరి లోకేష్ గారి పాదయాత్రలో మాట్లాడినందుకు కాళహస్తిలో ఆమె బడ్డీకొట్టు పీకేసి రోడ్డుపాలు చేసారు. రేపల్లెకు చెందిన 10 వ తరగతి చదువుతున్న అమర్నాథ్ గౌడ్ తన అక్కని ఏడిపిస్తున్నారని ప్రశ్నించినందుకు దారి కాచి పెట్రోల్ పోసి తగలబెడితే కేసు లేకుండా చేసేందుకు ప్రయత్నించారు వైకాపా నాయకులు. తోట చంద్రయ్య పీక కోశారు. జల్లయ్య ను నరికి చంపారు. ఇలాంటి దుర్మార్గాలపై ఎందుకు నోరెత్తడం లేదు? బీసీల్లో వెనకబాటుతనంపై పోరాడినపుడే మనం బాగుపడతాం. డబ్బు లేదు. ఐక్యత లేదు. అందుకే వెనుకబడ్డాం. కుల వృత్తులపై ఆధారపడిన వారికి శిక్షణ ఇచ్చినపుడే ఆర్థికంగా కాస్తయినా మెరుగుపడతాం. బీసీ వృత్తుల వారికి గ్లోబలైజేషన్ సమస్య తీవ్రంగా ఉంది. వారి వృత్తుల్ని ప్రభావితం చేస్తున్న కార్పొరేట్ వ్యవస్థల్ని నిలువరించాలంటే. మనం కూడా విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో పోరాటం చేయాల్సిన అవసరం ఉంది" అని అన్నారు.

**ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ మాట్లాడుతూ** "వైసిపికి సామాజిక బస్సు యాత్ర నిర్వహించే అర్హత లేదన్నారు...ఏరు దాటి తెప్ప తగలేసేవిధంగా జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఒక్క బిసి గురించి కూడా మాట్లాడలేదు.అన్ని కులాల సమస్యలు తెలుసుకున్నపుడే బాగుపడతామని ప్రజలు గుర్తించారు. దాడులు, హత్యలు తప్పుడు కేసులతో బీసీలను అణిచివేస్తున్నారు.తప్పుడు మద్యంతో ప్రాణాలు తీస్తున్నారు. బహిరంగ సభలు పెడితే కూడా కేసులు పెడుతున్నారు. విదేశీవిద్య, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ధ్వంసం చేసి బీసీలకు ఉద్ధరించిందేంటి? బీసీలను ఎన్టీఆర్, చంద్రబాబు కుటుంబ సభ్యులుగా చూస్తే జగన్ రెడ్డి బానిసలుగా చూస్తున్నాడు. బీసీలు అంటే ఓటు వేసే యంత్రాలు మాత్రమేనని, వారికి హక్కులతో సంబంధం లేదు ఎదిగేందుకు ప్రోత్సాహాలు అవసరం లేదు అన్నట్లు వ్యవహరిస్తున్నాడు. బీసీలు ఎదిగితే తన మాట చెల్లుబాటు కాదని కుట్రతో పాలన సాగిస్తున్నాడు. జనాభాలో సగం ఉన్న బీసీలు ఇంకా ఎంతకాలం ఈ దగా దోపిడీ అణచివేతను భరించాలి" అని ప్రశ్నించారు.

**బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ** "ప్రజల బతుకుల్ని శాసించేందుకు జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడు. మన హక్కుల్ని సైతం కాలరాస్తున్నాడు. నిధులు విధులు లేని కార్పొరేషన్లు మన మొహాన కొట్టి.. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు, ఆర్థిక ప్రయోజనాలు దక్కే కాంట్రాక్టులు జగన్ రెడ్డి సొంత వర్గానికి కట్టబెడుతున్నాడు. ఇలాంటి ప్రభుత్వాన్ని సాగనంపడమే లక్ష్యంగా రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేశాం. బీసీలంతా ఏకమైతే.. జగన్ రెడ్డి నియంతృత్వాన్ని నేలకూల్చడం ఏమంత కష్టమైన పనికాదు. బీసీలపై దాడులు, హత్యలు, అక్రమ కేసులు నిత్యకృత్యమయ్యాయి. కాళ్లు విరిచి ముందుకు కదలండి, నేను కర్ర సాయంగా అందిస్తా అన్నట్లు జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు" అని అన్నారు.

**గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ** "ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కుల్ని గౌరవించకుండా నియంతలా నడుచుకునే ప్రభుత్వానికి ఉండబోదు. జగన్ రెడ్డి ప్రజల అభిప్రాయాన్ని కంటే తన అధికారం డబ్బు మదానికే అధిక ప్రాధాన్యమిస్తున్నాడు. ఇలాంటి నియంతని ప్రజలు సహిస్తే రాష్ట్రం రావణ కాష్టం అవుతుంది. జగన్ రెడ్డిని గద్దె దించి మన బతుకులను కాపాడుకుందాం" అని అన్నారు.

**గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ** "చంద్రబాబు బిసిలకు సొంత కాళ్లపై నిలబెట్టే సంక్షేమ పథకాలు అమలుచేస్తే.. జగన్ రెడ్డి కాళ్ళు విరిచి కట్టు కట్టాడు. టిడిపి హయాంలో కార్పొరేషన్లు, ఫెడరేషన్ల ద్వారా 4 లక్షల మందికి 3700 కోట్లు రుణాలుగా ఇస్తే .. 56 కార్పొరేషన్లు పెట్టిన జగన్ రెడ్డి రూపాయి ఖర్చు చేయలేదు. చంద్రబాబు బిసిలకు భూములు కొనుగోలు చేసి అందిస్తే... జగన్ రెడ్డి బిసిల నుండి 8 వేల ఎకరాల అసైన్డ్ భూముల్ని బలవంతంగా లాక్కున్నారు. 74 మంది బిసిల హత్య, 800 మందిపై తప్పుడు కేసులు, 3 వేల మందిపై దాడులకు పాల్పడ్డారు. 13 బిసి భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు నిలిపివేసిన బిసి ద్రోహి జగన్ రెడ్డి" అని అన్నారు.

**పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జి కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ** గౌరవంగా బతకాలో.. మోకాలి దండలతో బతకాలో ప్రజలు నిర్ణయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సామాజిక న్యాయం తెలుగుదేశం పార్టీ హయాంలో మాత్రమే జరిగింది. హత్యలు, దాడులు, దుర్మార్గాల విషయంలో పోరాడాల్సిన అవసరం ఉంది" అని అన్నారు.

**ప్రత్తిపాడు ఇంఛార్జి డా.బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ** "బీసీలు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదిగేందుకు తెలుగుదేశం పార్టీ తోడుగా నిలిచింది. కానీ జగన్ రెడ్డి బీసీలను బద్ధ శత్రువులుగా చూస్తున్నాడు. తెలుగుదేశం పార్టీకి ఆది నుండి అండగా నిలిచే బీసీలను అనగదొక్కడమే ధ్యేయంగా వ్యవహరిస్తున్నాడు. బీసీలు ఆర్థికంగా మాత్రమే వెనుకబడ్డాం. బీసీలను నమ్మింది, ఎదగనిచ్చింది చంద్రబాబు మాత్రమే. రిజర్వేషన్లు కుదించి దగా చేసిన జగన్ రెడ్డి బీసీ ఉద్ధారకుడిగా ప్రచారం చేసుకోవడం దుర్మార్గం. జగన్ భజన చేసే బీసీలంతా ఆలోచించాలి. మనకు జగన్ రెడ్డి ఏం చేశాడో.. చంద్రబాబు ఏం చేశాడో తెలియాల్సిన అవసరం ఉంది" అని అన్నారు.

**బిసి సంఘం నాయకులు డా.అలా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ** "జనాభాలో 50 శాతానికి పైగా ఉన్నప్పటికీ, నిధుల కోసం, హక్కుల కోసం పోరాటం చేస్తున్నాం. రాజకీయంగా రిజర్వేషన్లు మరింతగా పెంచాల్సిన అవసరం ఉంది. స్థానిక సంస్థల్లో ఇవ్వడం సరే, మరి చట్ట సభల్లో కూడా అమలు చేయడంపై మనం పోరాడాలి. కులగణన చేయడం కాదు, వారి ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులపై అధ్యయనం చేయాలి" అని అన్నారు.

**కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి వినయ్ మాట్లాడుతూ** "56 బీసీ కుల కార్పొరేషన్ల ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం వారి అభివద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయకుండా నిదులు కేటంచకుండ నిర్వీర్యం చేసింది. నవరత్నాలే సర్వరోగనివారిణి లాగా ప్రచారం చేస్తూ బిసి సంక్షేమ పథకాలను,రాజ్యాంగ బద్ధమైన హక్కులను కాలరాస్తు బీసీలకు ద్రోహం చేస్తున్నారు" అని అన్నారు.

**జనసేన నాయకులు జ్యోతి మాట్లాడుతూ** "ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలు బీసీలను గుర్తిస్తున్నాయి. బీసీలకు బడ్జెట్ కేటాయింపులు, ఖర్చుల్లో తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. రిజర్వేషన్ల రద్దు అత్యంత దుర్మార్గమైన పని. బీసీ సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించింది. 56 కార్పొరేషన్లు పెట్టినా, ఒక్క కార్పొరేషన్ ద్వారా కూడా రూపాయి రుణం ఇచ్చిన దాఖలాలు లేవు" అని పేర్కొన్నారు.

**రాష్ట్ర యాదవ సంఘం కార్యదర్శి దబ్బుకొట్టు రామకృష్ణ మాట్లాడుతూ** "తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాంగణంలో శరభయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి శరభయ్య స్మారక భవనాన్ని నిర్మించాలి... మన రాష్ట్రంలో గ్రామాలలోని గ్రామా దేవతల ఆలయాలలో పూజారులుగా యాదవులనే కొనసాగిస్తూ వారికీ తగిన గౌరవం ఇవ్వాలి. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి జనాభా దామాషా ప్రకారం 2 వేల కోట్లు కేటాయించాలి. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ నందు యాదవ భవన్ ని నిర్మించాలి... ప్రతీ గ్రామంలో ప్రధానంగా గొర్రెల కాపరులకు సంబంధించి గొర్రెల కాపరుల నిష్పత్తి ప్రకారం 50 నుండి 100 ఎకరాల భూమిని నీటి వసతి మరియు మేపుటకు కేటాయించాలి" అని డిమాండ్ చేశారు.

**రాష్ట్ర వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి తన్నీరు ఆంజనేయులు మాట్లాడుతూ** "వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి... రిజర్వేషన్ కల్పించాలి... వడ్డెర్ల జనాభా దామాషా ప్రకారం రాజకీయ పార్టీలు 2 ఎంపీ, 3 ఎమ్మెల్యే స్థానాలు కేటాయించాలి" అని అడిగారు.

**గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిన శంకర్ మాట్లాడుతూ** "చనిపోయిన గీత కార్మికులకు 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి... కాల్వగట్లు ప్రభుత్వ బంజరు భూముల్లో ఈత, తాటి చెట్లను సమృద్ధిగా పెంచాలి".

**దేవాంగ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డా. సజ్జ హేమలత మాట్లాడుతూ** "చేనేతలకి నూలు మీద, పట్టు మీద, రంగుల మీద సబ్సిడీ ఇవ్వాలి. ఆప్కోను పునరుద్దరించాలి. సంవత్సరానికి రెండు నెలలు వర్క్ హాలిడే గా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలి".

**విశ్వబ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూసపాటి శేషగిరిరావు మాట్లాడుతూ** "విశ్వబ్రాహ్మణులు చాలామంది శిల్పులుగా ఉన్నారు. దేవాలయాల నిర్మాణాలలో వారికి ప్రాధాన్యత కల్పించాలి.. దేవాలయాలలో పూజారులుగా అవకాశం కల్పించాలి.. శిల్పులకు శిల్పాలను చెక్కడం కొరకు క్వారీల నుండి రాయిని ఉచితంగా తెచ్చుకొనుటకు లైసెన్సులు ఇవ్వాలి"

**గుంటూరు జిల్లా మత్స్యశాఖ బోర్డు డైరెక్టర్ పాశం ఉమామహేశ్వరి మాట్లాడుతూ** "మత్స్యకారులమైన మాకు ఒక కాలనీ కావాలి. మత్స్యకారుల సత్రానికి ఒక స్థలం కావాలి. మా ఫిష్ మార్కెట్ చాలా అధ్వాన్నమైన స్థితిలో ఉన్నది, ఆధునికంగా తీర్చిదిద్దుకునేందుకు సాయం కావాలి. మా మత్స్యకారుల్లో చదువుకున్న యువకులకు, మత్స్య శాఖలో ఉద్యోగాలు కావాలి"

**బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఉగ్గం సాంబశివరావు మాట్లాడుతూ** "దేశంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ ఏపీలో మాత్రమే పాతుకుపోయింది. వృత్తిని బట్టి కులం నిర్ధారించేశారు. ఆ కులాలను తక్కువ చేయడం మొదలు పెట్టారు. బీసీల్లో 142 కులాలుంటే 100కిపైగా కులాలు కనీసం పంచాయతీ కార్యాలయాల మెట్లు కూడా ఎక్కలేదు. వృత్తి సమస్యలపై పోరాడేదెవరు? పార్టీలో కీలక పదవులు గానీ, ప్రభుత్వంలో పదవులుగానీ మొత్తంగా జగన్ రెడ్డి వర్గమే నిండిపోయింది. ఇలాంటి జగన్ రెడ్డి కుల గణన అంటూ కుల సర్వే చేస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నాడు. మండల్ కమిషన్ నివేదికలను అమలు చేయాలి. చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలి. అప్పుడే అసలు సిసలైన అభివృద్ధి సాకారమవుతుంది".

ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు శివనారాయణ, సమాజ్ వాదీ నాయకులు కాశిం వెంకటేశ్, రజక సంఘం నాయకులు మెట్టపల్లి మహేందర్, నూర్ భాష సంఘం నాయకులు షేక్ బాజీ, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు తాడికొండ నరసింహరావు, కృష్ణ బలిజ సంఘం నాయకులు పాశం వెంకటేశ్, పాముల వర్గీయులు పడాల కోటయ్య, పద్మశాలి నాయకులు సూరేపల్లి ఈశ్వరరావు, జనసేన నాయకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్, రాష్ట్ర కార్యదర్శ కనకాచారి, బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర, జిల్లా బిసి విభాగం ప్రధాన కార్యదర్శి మాదాల చిన కొండలరావు, జిల్లా బిసి విభాగం కార్యనిర్వాహక కార్యదర్శులు గట్టి శ్రీనివాస్, వంగర ఏడుకొండలు తదితర బీసీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# కొత్త ఓటర్ల నమోదు పారదర్శకంగా చేపట్టండి

**- జిల్లా కలెక్టర్‌కు నెట్టెం రఘురామ్ వినతి**



**ఎన్టీఆర్ (చైతన్యరథం):** ఎన్టీఆర్ జిల్లా మొత్తం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కావడంతో అక్కడి ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి ఓట్ల నమోదు ప్రక్రియ పక్కగా చేపట్టాలని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలకునిగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీధర్ సమక్షంలో జరిగిన జిల్లా ఎన్నికల సన్నాహక సమీక్షా సమావేశంలో మాజీ మంత్రి ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు పాల్గొన్నారు. నందిగామలోని కొన్ని గ్రామాల్లో అక్రమ ఓట్ల నమోదును గుర్తించి ఇప్పటికే ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జగ్గయ్యపేట, విజయవాడ తూర్పు నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాలను ప్రజా సౌలభ్యం దృష్ట్యా మార్చాల్సిన అవసరం ఉందని, ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని నియాజకవర్గాలలో ఎన్నికల విధులను ప్రభుత్వ టీచర్లు, ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులతో జరిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2019లో కూడా తుది ఓటరు జాబితా ప్రచురణ అయిన తర్వాత కూడా రాష్ట్రంలో దాదాపు 12 లక్షల నుండి 15 లక్షల కొత్త ఓట్లు నమోదు అయ్యాయని, ప్రస్తుతం కూడా అదేవిధంగా జరిగే అవకాశం ఉన్నందున కొత్త ఓటర్ల నమోదు పారదర్శకంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి నవనీతం సాంబశివరావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు లింగమనేని శివరామ ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి మీడియా కోఆర్డినేటర్ రామయ్య పాల్గొన్నారు.

## సమాజంలోని దురాచారాలను అరికట్టేందుకు అహర్నిశలు పాటుపడిన సంఘసంస్కర్త పూలే

**- ఘనంగా నివాళులర్పించిన టీడీపీ నేత మన్నవ మోహన కృష్ణ**



**గుంటూరు (చైతన్యరథం):** మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ గుజ్జనగుండ్లలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో దళిత బాలికల కోసం తొలిసారిగా హాస్టలను ప్రారంభించారని, వారి విద్యా బోధనకై స్త్రీలు ముందుకు రానందున తన భార్యకు చదువు నేర్పి ఉపాధ్యాయురాలుగా తీర్చిద్దిరాని అన్నారు. 1849లో సాంఘిక కార్యకలాపాల కారణంగా అగ్రవర్ణాల ఆగ్రహానికి గురై తండ్రిచే గృహ బహిష్కారానికి గురయ్యాడన్నారు. 1851లో బాలికల కోసం శాశ్వత ప్రాతిపదికపై మరో పాఠశాలను స్థాపించాడు. అప్పుడే కులం నుండి బహిష్కరించబడ్డాడు. "1855లో భారత దేశంలో తొలిసారిగా రాత్రిపూట పాఠశాలలను ప్రారంభించాడు. 1852లో పూణే స్టాటిస్ హైస్కూల్లో పార్ట్ టైం టీచర్ గా పని చేశాడు. వితంతు పునర్వివాహ ఉద్యమాన్ని చేపట్టారు. అంటరాని వారికోసం గృహాలు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టారు. పేద రైతుల కోసం రైతు కూలీల కొరకు న్యాయమైన హక్కుల కోసం ఉద్యమించడమే కాక వారి శ్రేయస్సు కోరుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాన్ని అందజేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే" అని మన్నవ మోహన కృష్ణ కీర్తించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొంత నాగ గౌడ్, ఎమ్ సీ కే రావు యాదవ్, మల్లె కిషోర్, తుమ్మేటి మురళి, నూలుపూరి శ్రీనివాసరావు, గుంటుపల్లి గురవయ్య, మన్నవ రఘు, షేక్ మస్తాన్ వలి, షేక్ బాజీ మరియు బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు అనుహ్య ప్రజాస్పందన

**- ఏపీలో జగన్ పాలనలో అభివృద్ధి శూన్యం**

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్**



**అమరావతి (చైతన్యరథం):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్నా ప్రజా స్పందనను చూసి, వైసిపి నేతలకు భయం పట్టుకుందని, అందుకే వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు చంద్రబాబు, లోకేష్‌లను పదేపదే విమర్శిస్తున్నారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో నాలుగున్నరేళ్లలో వైసీపీ పాలనలో ఏం అభివృద్ధి చేశారో? ప్రజలకు చెప్పగలరా? అని రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగన్ పాలనలో విధ్వంసం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. వైసీపీ ఎంపీ నందిగామ సురేష్, మంత్రి నాగార్జునలు వారిస్థాయి మరిచి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని అధికారం ఉంది కాదా? అని మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిక దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేయడమే కాకుండా... దేశంలోనే దళితులపై జరుగుతున్న దాడుల్లో ఏపీ ముందు వరసలో ఉందన్నారు. జగన్ రెడ్డి హయాం లో జరుగుతున్న దాడులు, అకృత్యాలపై వైసీపీ మంత్రులు, ఎంపీలు ఎందుకు స్పందించడం లేదో చెప్పాలన్నారు. రాష్ట్రంలో దళితులపై 6 వేల 126 దాడులు జరిగితే... 32 మంది దళితులు హత్యలకు గురైతే కనీసం నోరుమెదపని దళిత ఎంపీలు, మంత్రులు... ప్రతిపక్ష నేతలపై మాత్రం నోరుపారేసుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు ఎప్పుడు అవినీతికి పాల్పడలేదని, నిప్పులా బతికారని, చంద్రబాబును విమర్శిస్తే వారిస్థాయి దిగజార్చుకోవ టమే తప్ప వేరే ఆప్షన్ లేదన్నారు. కాకినాడలో వైద్యుడు ఆత్మహత్యకు జగన్ బాధ్యత వహించాలని పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు.

## పర్చూరు వైసీపీలో భగ్గుమన్న అసమ్మతి!

**ఆమంచికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ**

చినగంజాం: బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం చినగంజాం మండలం వైసీపీలో అసమ్మతి సెగలు భగ్గుమన్నాయి. జగన్ ముద్దు... ఆమంచి వద్దు అంటూ వైసీపీ అసమ్మతి నేతలు నిరసన గళమెత్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ వైఖరిపై నిప్పులు చెరిగారు. మంగళవారం భారీ ర్యాలీ చేసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చినగంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మ రెడ్డి, దగ్గుబాడు సర్పంచి గేరా రవీంద్రనాథ్ ఠాగూర్, మోటుపల్లి సాంబశివరావు, కొత్తపాలెం సర్పంచి, మండల సర్పంచిల సంఘం అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ అసోది భాగ్యలక్ష్మి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చినగంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మ రెడ్డి మాట్లాడుతూ... పర్చూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జిగా ఉన్న ఆమంచి కృష్ణమోహన్ ఒంటెద్దు పోకడలు పోతున్నారని, ప్రజాప్రతినిధులను చులకనగా చూస్తున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో వైకాపా గాలి వీచినా... చిన్న నియోజకవర్గమైన చీరాలలో ఓడిపోయారన్నారు. సీఎం జగన్ పంపించారని చూస్తుంటే. ఆమంచి తమను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఆమంచి బెదిరింపులకు బెదిరిపోయేవారు లేరని తేల్చి చెప్పారు. స్థాయిని మరిచి, జిల్లాలో పార్టీ పెద్దగా ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డిని సైతం దర్భాషలాడటం సరికాదని హెచ్చరించారు. ఆమంచికి పార్టీ ఇన్‌ఛార్జి పదవి తీసేస్తే ఎందుకూ పనికిరాడన్నారు. దగ్గుబాడు సర్పంచ్ గేరా రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ.. పర్చూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ఆమంచి కృష్ణమోహన్ అరాచకాలు చేస్తున్నారని, చెరువులు ఆక్రమించి రైతులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే పర్చూరు నియోజకవర్గానికి ఆమంచి కృష్ణమోహన్ నుంచి విముక్తి కలుగుతుందన్నారు.

## యువగళం పున: ప్రారంభంతో జగన్ బ్యాచ్ కి భయం మొదలు

**- కారుకూతలు మాని కామ్ గా దుకాణం సర్దుకో విజయసాయిరెడ్డి**

**- మండిపడ్డ టీఎన్ఎస్ఎఫ్ నేత ప్రణవ్ గోపాల్**



**విశాఖ (చైతన్యరథం):** నారా లోకేష్ యువగళం పున: ప్రారంభంతో జగన్ బ్యాచ్‌కి భయం మొదలైందని టీఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్ వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..."నారా లోకేశ్ పాదయాత్ర చేస్తుండడంతో విజయసాయిరెడ్డి భయపడి ఎక్స్‌లో కారుకూతలు కూస్తున్నారు. సాయిరెడ్డి.. మీ జగన్ నడిచింది ఖాళీ భూములు సర్వే చేసి అధికారంలోకి వచ్చాక దోచుకోవడానికా..? లోకేశ్ నడుస్తోంది ప్రజల కోసం, అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారం కోసం. కారుకూతలు మాని కామ్‌గా దుకాణం సర్దుకో" అని ప్రణవ్ గోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీసీల ఆత్మబంధువు చంద్రబాబు : మాజీ ఎమ్మెల్యే బుడ్డా

**బండి ఆత్మకూరు (చైతన్యరథం) :** బిసిల ఆత్మబంధువు నారా చంద్రబాబు నాయుడు అని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. మోసపు మాటలతో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి బీసీల వెన్ను విరుస్తూ అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. బండి ఆత్మకూరు మండలం ఎర్రగుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజా వేదిక సభలో బిసిలపై జరుగుతున్న దాడులపై బుక్ లెట్ ను మాజీ ఎమ్మెల్యే బుడ్డా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ఎంతో మంది బిసిలను హత్య చేసి వేల మందిపై తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. బిసిలపై దాడులు చేయడమేగాక వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి కార్పొరేషన్లు 56 ఏర్పాటు చేసినా ఉత్సవ విగ్రహాలుగా మార్చి పైసా నిధులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు.



ఎన్టీఆర్, చంద్రబాబులు బీసీలకు వెనుదన్నుగా నిలిచి 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. బిసిల బాంధవుడుగా చంద్రబాబు నిలిచారని, రాబోయే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెబుదామని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు.

## చంద్రబాబు పాలనలోనే ప్రగతి!

**- ద్వారపూడిలో 5వ రోజు "బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ"**



**మండపేట (చైతన్యరథం):** తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవిని చేపడితేనే అన్ని విధాలా అభివృద్ధి సాకారమవుతుందన్న విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట మండలం, ద్వారపూడి గ్రామంలో 5వ రోజు "బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో మంగళవారం జనసేన, టిడిపి శ్రేణులతో కలిసి క్లస్టర్ 1లో యూనిట్ 3,4 లలో ఇంటింటికీ పర్యటించారు. ఈ సంధర్భంగా అక్కడి ప్రజలు అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఈ నాలుగున్నర సంవత్సరాలలో జెడ్.మేడపాడు – ద్వారపూడి రోడ్డు నిర్మాణం చేపట్టక పోవటంపై వైకాపా ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జెడ్.మేడపాడు – ద్వారపూడి రోడ్డు కు శాంక్షన్ ఇవ్వటం జరిగింద న్నారు. అనంతరం రోడ్డు పనులు మొదలుపెట్టి కరెంటు స్తంభాలు కూడా మార్పించటం జరిగిందన్నారు. కాని వైకాపా ప్రభుత్వం వచ్చాక ఈ రోడ్డు శాంక్షన్ ను రద్దు చేసిందన్నారు. అతికొద్ది రోజుల్లోనే టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వం రాబోతుందని, సంకీర్ణ ప్రభుత్వం వచ్చిన వెంటనే సదరు రోడ్డును పూర్తి చేయించే భాధ్యత తనదని ఈ సంధర్భంగా ఎమ్మెల్యే హామి ఇచ్చారు. అనంతరం ఇంటింటికీ తిరుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**- రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరావు, టీడీపీ నేతలు**

పల్నాడు (చైతన్యరథం): పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పులా మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన టీడీపీ నేతలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భముగా నాయకులు మాట్లాడుతూ భారత దేశపు తొలి సామాజిక ఉద్యమకారులు, సమాజంలో కులవ్యవక్షత, అంటరానితనం పై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మరియు మహిళలకు విద్య అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. అదేవిధంగా బిసి ల అభ్యున్నతికై పెట్టిన ఏకైన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, బీసీలకు ఎల్లవేళలా అండగా ఉండేది, చట్ట సభల్లో ప్రాధమిత కల్పించిన పార్టీ టీడీపీ అని అన్నారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మన్నాన్ షరీఫ్, సీనియర్ నాయకులు మాజేటి వెంకటేష్, నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విస్వేస్వరరావు, బిసి సెల్ నాయకులు తిరుమలకొండ నరసింహారావు, ఎస్సి సెల్ నాయకులు జిపి. కుమార్, కంద్రాతి సాంబయ్య, హనుమంతరావు, క్రాంతి, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

**- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు, టీడీపీ శ్రేణులు**



**కొత్తపేట (చైతన్యరథం) :** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో పూలే విగ్రహానికి టీడీపీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జ్ బండారు సత్యానందరావు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారి విద్యాభివృద్ధికి కృషిచేసిన ప్రముఖ సంఘసంస్కర్తని సామాజిక తత్వవేత్తని, కులవివక్షకు వ్యతిరేకంగా నాలుగు దశాబ్దాలపాటు సామాజిక ఉద్యమం నడిపిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయన వర్ధంతి సందర్భంగా ఆమహా నీయుని సేవలను స్మరించుకోవడం మన బాధ్యతని, రాబోయే తరాల వారికి మనందరం పూలే గొప్పతనాన్ని తెలుయజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మండల టీడీపీ నాయకులు, బి.సి.నాయకులు పాల్గొన్నారు.

## అక్షర జ్యోతిని వెలిగించిన

# మహనీయులు మహాత్మా జ్యోతి రావు పూలే..!

**- తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు**



**మైలవరం (చైతన్యరథం):** గొల్లపూడి కార్యాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పార్టీ నేతలతో కలిసి పూలే చిత్రపటానికి తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలో అసమానతలు లేని సమాజం కోసం అలాగే సమానత్వం, హక్కుల కోసం అహర్నిశలు ఎనలేని కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి.

సత్యశోదా అనే సంస్థ ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలు వారికి విద్యాబుద్ధులు అందించి చైతన్య వంతులు చేయడం, అలాగే పేదల జీవితాల్లో మార్పు కోసం ముఖ్యంగా మహిళల విద్య కోసం,మహిళా అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు.సమాజంలో స్త్రీలు విద్యావంతులు కావాలనే నిర్ణయానికొచ్చి, తన భార్య సావిత్రిబాయి పూలేని పాఠశాలకు పంపి 1948లో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారు. ఆయన స్థాపించిన పాఠశాలలో అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించి తన భార్య సావిత్రి బాయి పూలేని ఆ పాఠశాలకు మొదటి మహిళా ఉపాధాయురాలిగా నియమించారు. లింగ, కుల, మత వివక్ష అసమాన ఆచంణలకు వ్యతిరేకంగా సమానత్వం కోసం ఆచరణాత్మక పోరాటాలను, ఉద్యమాలను నిర్మించి ఫలితాలను సమాజంలోని అట్టడుగు, నిమ్న వర్గాలకు అందించిన క్రాంతి దార్శనికుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అభివర్ణించారు.

# ఎమ్మెల్యే కేతిరెడ్డి ఓటమి భయంతో ఓట్లు తొలగిస్తున్నారు

- అక్రమంగా తొలగించిన ప్రతి ఓటుకు.. ఫలితం అనుభవిస్తారు
- అవసరమైతే ప్రైవేటు కేసులు, కోర్టులకు కూడా వెళ్తాం
- టీడీపీ వారివే కాదు.. ఓటు వేయరనుకున్న ప్రతి ఒక్క ఓటు తొలగిస్తున్నారు
- ధర్మవరంలో మీ ఓటు ఉందా లేదో చూసుకోండి
- ఇది మీ హక్కు.. మీ బాధ్యత.. మీ భవిష్యత్ కోసం
- ప్రజలకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి



**ధర్మవరం (చైతన్యరథం) :** ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఓటమి భయం పట్టుకుందని.. అందుకే టీడీపీ సాను భూతిపరుల ఓట్లు ఇష్టానుసారం తొలగిస్తున్నారని టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓట్ల తొలగింపులో ఎంత బరితెగిస్తున్నారో మీరే చూడండి అంటూ కొన్ని ఆధారాలు విడుదల చేశారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు వేసే హక్కు ఉంటుందని.. కానీ ధర్మవరంలో మాత్రం అసలు ఓటు ఉందో లేదో వెతుక్కునే పరిస్థితి వచ్చిందన్నారు. ఇష్టానుసారంగా ఫామ్-7 ఇస్తూ టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలిగిస్తున్నారని శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము నకిలీ ఓట్ల మీద 13వేలు ఉన్నాయని ఫిర్యాదు చేస్తే.. కేతిరెడ్డి ఏకంగా 17వేలు ఉన్నాయని అంటున్నారన్నారు. ఇక్కడ కేవలం టీడీపీ వారివే కాకుండా వైసీపీకి గతంలో ఓట్లు వేసి ఇప్పుడు ఇబ్బంది పడుతున్న వారివి, అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడుతుంటే అటువంటి వారివి కూడా తొలగిస్తున్నారని ఆరోపించారు. అందుకే నియోజకవర్గంలో ప్రతి ఒ?క్కరూ తమ ఓటు హక్కు ఉందో లేదో చూసుకోవాలని శ్రీరామ్ సూచించారు. ఓట్ల తొలగింపు అధికార పార్టీ ఒత్తిళ్లు, అలాగే బీఎల్ఓలు, వాలంటీర్లు చేస్తున్న పనుల గురించి ప్రస్తావించారు. తాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామానికి చెందిన కొందరు బెంగళూరులో వ్యాపార నిమిత్తం ఉండటం, మరికొందరు విదేశాల్లో ఉండటం, లేదా వలస వెళ్లిన వారుఉన్నారన్నారు. వీరంతా ఎన్నికల సమయంలో ఓట్లు వేస్తారని.. కానీ వారి ప్రమేయం లేకుండా ఓట్లు తొలగించారన్నారు. ఇక్కడ వాలంటీర్ ఫామ్ 7 అప్లై చేసి ఓట్లు తొలగించమని ఎలా చెబుతారని ప్రశ్నించారు. అలాగే బత్తలపల్లి మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో ఒక వితంతు మహిళ గ్రామంలో పింఛన్, రేషన్ తీసుకుంటున్నారని.. కానీ ఆమహిళ గ్రామంలో లేదని ఓట్లు తొలగించారని శ్రీరామ్ ఫైర్ అయ్యారు. ధర్మవరంలో కొన్ని ఫేక్ అడ్రస్ లు పెట్టి దొంగ ఓట్లు ఎక్కించారని కొన్ని ఆధారాలు చూపించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డికి ఎక్కడ చూసిన వ్యతిరేకత కనిపిస్తోందని.. ఆయనకు ఓటమి భయంతోనే ఇలాంటి పనులు చేస్తున్నారన్నారు. చనిపోయిన వారు బ్రతికినట్లు, బ్రతికున్న వారిని చనిపోయినట్లు, గ్రామాల్లో పనుల కోసం బయటకు వెళ్లిన వారు.. అసలు రారని ఇలా చాలా రకాలుగా జిమ్మిక్కులు చేస్తున్నారన్నారు. గతంలో మల్లేపల్లి గ్రామంలో 5వందలు ఓట్లు తొలగించారని గతంలో పనిచేసిన ఆర్డీఓకు చెబితే ఏడాది తర్వాత కూడా అది నాకు తెలియదుంటున్నారని శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా అధికార పార్టీ నేతలు చెప్పినట్టు ఓట్లు తొలగిస్తున్న బీఎల్ఓలు కచ్చితంగా రేపు ఫలితం అనుభవిస్తారని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా అవసరమైతే హైకోర్టులో ప్రైవేటు కేసులు ఉంటాయని కూడా ఆయన హెచ్చరించారు. రేపు దీని గురించి బాధపడవద్దని సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలే జాగ్రత్తపడాలని మీ ఓటు ఉందో లేదో సరి చూసుకోవాలని ప్రజలకు శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.

## నేడు ఉమ్మడి నెల్లూరు జిల్లా

# ముస్లిం నాయకుల అవగాహన సదస్సు



**- హాజరుకానున్న రాష్ట్ర మైనార్టీ నేతలు**

**- జిల్లా టీడీపీ మైనారిటీ నేతలు**

**నెల్లూరు (చైతన్యరథం):** నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు జిల్లా టీడీపీ ముస్లిం మైనార్టీ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు..

ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ మైనార్టీ అధ్యక్షులు మైనుద్దీన్ మాట్లాడుతూ.. మైనారిటీ సామాజికవర్గం రాష్ట్ర వ్యాప్తంగా 75 నియోజకవర్గాల్లో అధికంగా ఉన్నారని, 40 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములు శాసిస్తుందన్నారు. ముస్లిం సమాజానికి అందించిన సంక్షేమాలు వైసిపి ప్రభుత్వం విస్మరించిన పథకాలను ప్రజలకు వివరించే ప్రక్రియపై అవగాహన సదస్సు జరగనుంది అని వివరించారు. మైనార్టీ సామాజిక వర్గంలో చైతన్యమింపడానికి మాజీ శాసనమండలి చైర్మన్ అహ్మద్ షరీఫ్ నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ లు హాజరవుతున్నారని తెలిపారు. 40 వేల మందికి పైగా మహిళలకు దులహన్ పథకం, 2700 మందికి విదేశీ విద్య, హిమా మోసంలకు గౌరవ వేతనం మించిన ఘనత టీడీపీకే దక్కుతుందని అన్నారు.. ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు హామేనీ వైసీపీ విస్మరించిందని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు నెలల లోపు ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి హయాద్ బాషా మాట్లాడుతూ.. సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం సంక్షేమం కోసం టీడీపీ చేసిన పోరాటాలు వైసీపీ చేస్తున్న మోసాలు ప్రజలకు వివరించడం అని తెలిపారు.

ఎన్నికల నిర్వహణ ప్రణాళిక గురించి నాయకులకు అవగాహన కల్పించి మనం ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చ సాగుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల కంటే ఎక్కువ వైసిపి చేతలు మోసపోయింది మైనార్టీ లేనని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మైనార్టీల అభ్యున్నతి జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు నన్నే సాహెబ్ మాట్లాడుతూ.. ప్రతి మైనార్టీ సోదరుడు టిడిపి కోసం పనిచేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని, టిడిపి చేసిన సంక్షేమాన్ని వైసిపి చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు..

ఈ సమావేశంలో నౌషాద్, యశ్రబ్, ఖాదర్ బాషా, అస్లాం, పాషా మొహిద్దిన్, ఇందాద్, కరిముల్లా పాల్గొన్నారు.

## దామవరంలో ఎయిర్ పోర్టు

# నిర్మించేది తెలుగుదేశం పార్టీయే....! - మాలేపాటి

**కావలి (చైతన్యరథం) :** కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "చలో దామవరం" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు నగర మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్రతో కలిసి వందలాది సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలం దామవరం విమానాశ్రయ



భూముల్లో అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న గ్రావెల్ అక్రమ రవాణాను, ఆయా గుంతలను చూపుతూ... పత్రికా విలేకరులకు వివరించారు. "సైకో సీఎం డౌన్ డౌన్", "విమానాశ్రయ భూముల్లో జరిగిన అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై విచారణ చేపట్టాలి","చేతకాని సీఎం దిగిపోవాలి" అంటూ నినాదాలు చేశారు.

విమానాశ్రయ నిర్మాణానికి నారాచంద్రబాబునాయుడు చేసినటువంటి పైలాన్‌కు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ వైసీపీ నాయుకులు చేస్తున్న గ్రావెల్ దోపిడీని ఖండిస్తున్నామని, ఎయిర్ పోర్టు భూముల్లోనే ఇంతటి అవినీతికి పాల్పడ్డ వైసిపి నాయకుల్ని ఏమనాలో అర్థం కావడం లేదని వాపోయారు. ఏది ఏమైనా 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేది ఖాయమని విమానాశ్రయాన్ని మేమే పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# బీసీలపై సీఎం జగన్ ది కపట ప్రేమ

- పైకి నా బీసీ నా ఎస్సీ అని మాత్రమే అంటున్నారు
- కానీ కీలక పదవుల్లో బీసీలకు అన్యాయం చేస్తున్నారు
- ఈ ప్రభుత్వంలో 74మంది బీసీలు హత్యలకు గురయ్యారు
- వైసీపీ పాలనలో బీసీలపై దాడుల గురించి పుస్తకం రూపకల్పన
- తన క్యాంపు కార్యాలయంలో పుస్తకాన్ని రిలీజ్ చేసిన పరిటాల సునీత



**రాప్తాడు (చైతన్యరథం) :** సీఎం జగన్ రెడ్డి పైకి మాత్రం నా బీసీ, నా ఎస్సీ అని కపట ప్రేమ చూపిస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో వారికి జరిగిన అన్యాయం తెలిస్తే.. ఏ ఒక్క బీసీ కూడా వైసీపీకి ఓటు వేయరని ఆమె అన్నారు. జగన్ పాలనలో బీసీల పరిస్థితి, టీడీపీ హయాంలో బీసీలకు జరిగిన మంచి గురించి రాష్ట్ర పార్టీ పుస్తకాన్ని రూపొందించింది. ఈ పుస్తకాన్ని మాజీ మంత్రి సునీత తన క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీలకు మొదటి నుంచి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నది.. వారికి అనేక పదవులు ఇచ్చింది.. ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. కానీ జగన్ పాలనలో బీసీల జపం చేస్తూ వారికి ఎలాంటి అధికారాలు, హక్కులు లేకుండా చేశారన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో 74మంది బీసీలను హత్య చేశారంటే.. బీసీలపై వారికి ఎంత కసి ఉందో అర్థమవుతోందన్నారు. అంతే కాకుండా 5వేల మంది బీసీలపై దాడులు జరిగాయాని.. చాలా మందిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. ఈ నాలుగేళ్లలో 75,760 కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని ఆమె ఆరోపించారు. ఆదరణ లాంటి 30కి పైగా బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేసిన ఘతన ఈ జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రిజర్వేషన్లు 34% నుండి 24%కి తగ్గించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారని విమర్శించారు. 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కబ్జా జరిగితే.. అందులో అత్యధిక భాగం బీసీలవేనని సునీత అన్నారు. 70వేలకు పైగా బీసీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదని.. యూనివర్శిటీలన్నింటిలోనూ తమ సామాజిక వర్గం అలాగే తమకు అనుకూలమైన వారికే పదవులు ఇచ్చారన్నారు. 13 బీసీ భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను నిలిపివేసిన చరిత్ర నేటి వైకాపా ప్రభుత్వానిదన్నారు. రాష్ట్ర డీజీపీ గా ద్వారకా తిరుమలరావుకు అవకాశం రావాల్సి ఉండగా.. ఆయన్ని తప్పించి.. 16వ స్థానంలో ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని నియమించారని విమర్శించారు. ఇలా చెబుతూ పోతే బీసీలకు ఈ పాలనలో జరిగినంత అన్యాయం మరెవరి పాలనలోనూ జరగలేదన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు...

# జగ్గంపేటలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ మహిళా చైతన్య రథయాత్ర

**- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట (చైతన్యరథం):** జగ్గంపేట నియోజకవర్గం హెడ్ క్వార్టర్ జగ్గంపేట గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా జరిగిన మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలతో కలిసి ఇంటింటికి బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. క్లస్టర్ ఇన్ ఛార్జ్ జీను మణిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడు మారిశెట్టి భద్రం, మహిళలు అధిక సంఖ్యలో ఇంటింటికి వెళ్లి మహాశక్తి పథకాలను వివరించారు. ఈసందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ... ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసీపీకి ప్రజలు త్వరలోనే ఇంటికి సాగనంపుతారని త్వరలోనే టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఈ రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి ఏర్పడబోతుందన్నారు.

మహిళా సాధికారతలో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడపిల్ల మొదలుకొని 59 ఏండ్లు వచ్చేవరకు నెలకు 1500 రూపాయలు వారి ఖాతాలో జమ చెయ్యడానికి సంసిద్ధం అవుతుందన్నారు. జగన్ అధికారంలోకి రాకముందు అమ్మఒడి ఇద్దరు పిల్లలకు ఇస్తానని ఆ తరువాత మాట మార్చి ఒక్కరికి ఇచ్చినట్టు కాకుండా ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పేరుతో ప్రతి ఏటా బిడ్డకు 15000 చొప్పున సదరు తల్లి ఖాతాలోకి వెయ్యడం జరుగుతుందన్నారు. అలాగే మహిళల మరింత భారంగా మారిన గ్యాస్ బండ ఖర్చు తగ్గించడానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా మహిళల ఆర్థిక సామాజిక పురోభివృద్ధికి వారి రక్షణకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్య క్రమంలో కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, దాపర్థి సీతారామయ్య, నాండ్ల చిరంజీవి, వేములకొండ జోగారావు, కురుమళ్ల నాగేశ్వరరావు, దేగల సత్తిబాబు, తిప్పన సత్యవతి, గొల్లవిల్లి వరలక్ష్మీ, నండ్ల పార్వతి, దేవి రెడ్డి పార్వతి,అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**- మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు**

**మార్కాపురం (చైతన్యరథం):** టీడీపీ కార్యకర్తలు సైనికులుగా పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని మీర్జపేట, నాగెళ్లముడుపు, తర్లుపాడులోని బూత్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలను బూత్ కమిటీ సభ్యులు వేగవంతం చేయాలని సూచించారు. వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపురెడ్డి, నాయకులు పి.గోపినాథ్ చౌదరి, కాళంగి శ్రీనివాసులు,



టి.చలమారెడ్డి, గుర్రపుసాల నరసింహులు, పెసల వెంకటేశ్వర్లు, ఈర్ల వెంకటయ్య, కుందురు చిన్నకాశిరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్లమెంట్ టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రెడ్డి సుబ్ర హ్మణ్యం, ప్రధానకార్యదర్శి అల్లాడస్వామి నాయుడు, నడింపల్లి సుబ్రహ్మణ్య రాజులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ఓట్ల అవకతవకలపై జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం సమ ర్పించి, విచారణ జరిపించమని కోరడమైనది.**

# జగ్గయ్యపేటలో 13వార్డులో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరాం తాతయ్య



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట పట్టణంలో 13వ వార్డు రంగస్వామి బజారు, పద్మశాలీల బజారు, రజక బజారులలో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, షేక్ బాషా, పున్న ఉపేంద్ర,పున్న లక్ష్మి,గెల్లా వైకుంఠేశ్వరరావు, కర్నాటి రమేష్, పొట్ట బత్తిన గంగాధర్, మహేశ్వర దుర్గాప్రసాద్, పర్వతం అమర్నాథ్, దేవరశెట్టి మహేష్, తోకల సత్యనారాయణ, వల్లకాటి వెంకన్న,దేవులపల్లి రామస్వామి, మారేపల్లి శౌరి, షేక్ అక్బర్, షేక్ షరీఫ్, మొగిలి శ్రీనివాసరావు, కాటగాని స్వామి, బత్తిన శ్రీను, భారత జగన్, గోశిక శ్రీను, గాలం శ్రీను, బత్తుల శ్రీను, మల్లెల గొల్ల, దాసరాజు సైదులు, తుమ్మ వీరేష్, ఏనుగుల సాయి, తుమ్మ శారద, ఏనుగుల సీతారావమ్మ, దాసరాజు సైదులు, పున్న రాజమ్మ, పొట్టబత్తిన రమాదేవి, బత్తుల గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే, బూదాటి తోడు దొంగలు: అబద్ధయ్య

- ఇద్దరూ కలిసి ప్రజల డబ్బు దోచుకున్నారు
- ఆళ్ల సిఫార్సుతోనే బూదాటికి టీటీడీ బోర్డు మెంబర్ పదవి
- లోకేష్, టీడీపీ నేతలపై యాక్షి పేపర్‌వి తప్పుడు కథనాలు
- నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య

**మంగళగిరి (చైతన్యరథం):** మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి సాహితా కనస్ట్రక్షన్ ఎండీ బూదాటి లక్ష్మీనారాయణ అత్యంత సన్నితుడని టీడీపీ నాయకుడు నందం అబద్ధయ్య తెలిపారు. బూదాటి లక్ష్మీనారాయణ వైసీపీ ప్రభుత్వం సిఫార్సుతో టీటీడీ బోర్డు సభ్యుడిగా నియమితుడయ్యారన్నారు. దొంగే దొంగ అన్నట్లు యాక్చి పేపర్ తప్పుడు కథనాలు ప్రచురిస్తోందని మండిపడ్డారు. తమ నేత నారా లోకేష్ పైనా, ఇతర టీడీపీ నేతలపై తప్పు రాతలు రాస్తే సహించేదిలేదన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. ప్లాట్లు, విల్లాల పేరుతో కొనుగోలుదారులను మోసం చేసిన సాహితీ కనస్ట్రక్షన్ కంపెనీ ఎండీ బూదాటి లక్ష్మీనారాయణ... మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి అత్యంత సన్నిహితుడన్నారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతోనే కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ప్లాట్లు, విల్లాల పేరుతో లక్ష్మీనారాయణ వందల కోట్లు దండుకున్నారన్నారని ధ్వజమెత్తారు. సామాన్యుల నుంచి పెద్దఎత్తున వసూలు చేసిన డబ్బులో ఆర్కేకు వాటా ఉందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో కొండలను, గుట్టలను ఆర్కే స్వాహా చేసి వందలాది కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు.

**ఆళ్ల అండతోనే టీటీడీ బోర్డు మెంబర్‌గా...**

ఆళ్ల రామకృష్ణారెడ్డి అండతోనే లక్ష్మీనారాయణకు టీటీడీ బోర్డు పదవి లభించిందన్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు.



బూదాటి లక్ష్మీనారాయణ నుంచి ఆళ్ల మకృష్ణారెడ్డి భారీ ఎత్తున డబ్బులు తీసుకొని టీటీడీ బోర్డు పదవి ఇప్పించడంతో లక్ష్మీ నారాయణ 2021 సెప్టెంబరులో టీటీడీ బోర్డు సభ్యుడిగా ప్రమాణం చేశారన్నారు. లోకేష్ పై యాక్చి పేపర్‌లో తప్పుడు కథనాలు సరికాదు

ఇద్దరి మధ్య అక్రమ ఆర్థిక లావాదేవీలు, వాటాల్లో తేడాలు వచ్చాయని, వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారని నందం అబద్ధయ్య మండిపడ్డారు.

నారా లోకేష్ పైనా, టీడీపీ నేతలపైనా వైసీపీ కరపత్రిక యాక్చి పేపర్‌లో తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో లక్ష్మీనారాయణ నుంచి టీడీపీ నేతలు గాని, నారా లోకేష్ ని ఎలాంటి చందాలు, డబ్బులు తీసుకోలేదన్నారు. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు వైసీపీ నేతలు, యాక్చి పేపర్ కుట్ర పన్నిందన్నారు. లోకేష్ పై ఎవరెన్ని కుట్రలు చేసినా అంతిమ విజయం టీడీపీదేనన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు, యాక్చి పత్రిక వాస్తవాలు వెల్లడించాలని, లేనిపక్షంలో తగిన గుణపాఠం చెబుతామని నందం అబద్ధయ్య హెచ్చరించారు.

# రాష్ట్రంలో సైకో పాలన పోవాలి అంటే సైకిల్ పాలన రావాలి

**- రాజమండ్రి రూరల్ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న**
**- టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

**రాజమండ్రి (చైతన్యరథం):** రాజమండ్రి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని టీడీపీ పోలీట్ బ్యూరో సభ్యులు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజమండ్రి రూరల్ మండల పార్టీ ప్రెసిడెంట్ మత్సెటి ప్రసాద్ తన పదవి కాలం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేడు బొమ్మూరు జాతీయ రహదారికి అనుకుని ఉన్న స్థలంలో రాజమండ్రి రూరల్ మండల పార్టీ విస్తృత స్థాయి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు కే.ఎస్ జవహర్, రాజమండ్రి రూరల్ నియోజకవర్గ పరిశీలకులు అంగర రామ్మోహన్‌రావు, అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోపాలపురం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకటరాజు, టిడిపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్ రాష్ట్ర కార్యదర్శి వెలుగుబంటి ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి యర్ర వేణుగోపాల్ రాయుడు, రాష్ట్ర నూర్ భాషా సమితి కన్వీనర్ షేక్ సుభాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న రాక్షస పాలన పోవాలంటే రాష్ట్రంలో చంద్రన్న పాలన రావాలని, నేను వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇక దళిత సోదరులైతే హత్యలకు, ఆత్మహత్యలకు గురవుతున్నారని గోరంట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రాజమండ్రి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ కంచుకోట అని రూరల్ మండల పార్టీ ప్రెసిడెంట్ మత్సెటి ప్రసాద్ పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నాడు అని గోరంట్ల అన్నారు. నేడు రాష్ట్రం రావణ కష్టంగా మారిందని రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను వైసిపి ప్రభుత్వం నాయకులను దోచుకుని తింటున్నారని, నేడు ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఆ గమ్యం గోచరంగా మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు పూర్వ వైభవం రావాలంటే అది ఒక్క టీడీపీ పార్టీతో మాత్రమేనని ప్రజలందరూ ఇది గుర్తించుకుని రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని గోరంట్ల అన్నారు. అనంతరం వివిధ పార్టీల నుండి సుమారు 50 మందికి పైగా యువకులు టిడిపి పార్టీ కండువా కప్పుకున్నారు సందర్భంగా గోరంట్ల వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



# యువగళం ప్రభంజనాన్ని భరించలేక జగన్ కొత్తకుట్రలు




**- బెదిరించి టీడీపీ నేతల్ని లాక్కోవాలని చూస్తున్నారు**
**- యువగళం పాదయాత్ర ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రత్తిపాటి**

**అమలాపురం (చైతన్యరథం) :** యువగళం పునఃప్రారంభం ప్రభంజనాన్ని తట్టుకోలేక ముఖ్యమంత్రి జగన్ కొత్త కుట్రలకు తెరలేపారని, కేసులు, భూ వ్యవహారాలను బూచిగా చూపి కొందరు తెలుగుదేశం పార్టీ నేతల్ని వైకాపాలో చేర్చుకోవాలని చూస్తున్నారని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. పల్నాడు సహా రాష్ట్రవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న కొన్ని పరిణామాలే అందుకు నిదర్శమని ప్రత్తిపాటి అన్నారు. ఓటమి భయంతో బిత్తరబోయిన జగన్ ఇక ఆఖరిమార్గంగా తెలుగుదేశం పార్టీ నాయకుల్ని బెదిరించి లొంగదీసుకునే హీనమైన ఎత్తులకు తెరలేపారని ఆయన ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ జోన్-2 ఇన్‌ఛార్జిగా ఉన్న ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం యువగళం పాదయాత్ర ప్రారంభానికి ముందు పేరూరు శిబిరం వద్ద లోకేశ్‌ను కలిసి ప్రత్తిపాటి పలు అంశాలపై చర్చించారు. అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో పాదయాత్ర రూట్ మ్యాప్, ఏర్పాట్లను లోకేష్‌కు వివరించారు. భట్నవిల్లిలో ఎస్సీ సామాజిక వర్గం, హలో లోకేష్ కార్యక్రమంలో భాగంగా యువజన విభాగం ప్రతినిధులతో జరిగిన సమావేశంలో లోకేశ్‌తో కలిపి ప్రత్తిపాటి పాల్గొన్నారు. అనంతరం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, ముఖ్య నేతలతో ప్రత్తిపాటి సమావేశమయ్యారు. కాకినాడ జిల్లాలో యువగళం పాదయాత్ర ఏర్పాట్లపై సమీక్షించారు. కాకినాడ పట్టణ, కాకినాడ గ్రామీణం, పిఠాపురం, తుని నియోజకవర్గాల్లో యువగళం పాదయాత్ర రూట్ మ్యాప్, జనసమీకరణపై నేతలచో చర్చించారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి చంద్రబాబు బెయిల్ రద్దు కోరే నైతిహక్కు కూడా వైకాపాకు లేదన్నారు. అక్రమ కేసులు పెట్టిన వేధించింది, 53 రోజుల పాటు జైల్లో ఉంచింది కాక ఇప్పుడు చంద్రబాబు బెయిల్ రద్దు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లడం జగన్ ప్రభుత్వానికే చెల్లిందని ఎద్దేవా చేశారు. కానీ జగన్ ఎన్ని కుయుక్తులు పన్నినా అంతిమంగా ధర్మమే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సుప్రీంలో కేసు తేలి చంద్రబాబు నిరపరాధిగా బయటకు వచ్చే తరుణం, రాష్ట్రంలో జగనాసుర పాలన పోయి తెలుగుదేశం - జనసేన పార్టీ కూటమి పాలన వచ్చే శుభ సందర్భం త్వరలోనే రానుందని ప్రత్తిపాటి విశ్వాసం వ్యక్తం చేశారు.

# కులవివక్షతపై పోరాటం చేసిన సామాజిక చైతన్యకారుడు పూలే!

**- విజయవాడలో పూలేకు నివాళులర్పించిన టీడీపీ నేతలు - ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనమండలి ఛైర్మన్ షరీఫ్**

**విజయవాడ (చైతన్యరథం):** దేశంలోనే ప్రప్రథమంగా 18వ శతాబ్దంలోనే కులవివక్షతపై పోరాటం చేసిన సామాజిక చైతన్యకారుడు జ్యోతిరావు పూలే అని మాజీ శాసనమండలి ఛైర్మన్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఏం.ఏ షరీఫ్ వ్యాఖ్యానించారు. అంటరానితనంపై, కులవివక్షతపై కడవరకు తనదైన శైలిలో పోరాడిన నవయుగవైతాళికుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మంగళవారం మహాత్మ జ్యోతి రావుపూలే వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, రాష్ట పార్టీ అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. 1827 ఏప్రిల్ 11 తేదీన జన్మించి ప్రాథమిక విద్య దశలోనే కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల చదువు కొనసాగించలేక తండ్రికి వ్యవసాయంలో చేదోడువాదోడుగా ఉంటూ విద్యాభ్యాసం పట్ల మక్కువతో పట్టువీడక పెద్దల ప్రోత్సాహంతో తిరిగి విద్యావేత్తగా ఎదిగారని అని షరీఫ్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ సైతం జ్యోతిరావుపూలేని ఆదర్శంగా తీసుకుని మహిళలకు ఆస్థిలో సమాన హక్కు చట్టం రూపొందించారని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు.



పూలే మహిళా సాధికారత కోసం మహిళా సమస్యలపై, వితంతువుల సమస్యలపై సమాజంలో చైతన్యం తీసుకొచ్చి పాఠశాలలు స్థాపించి మహిళా విద్యాభ్యాసాన్ని పాటుపడ్డారని తెలిపారు. బాల్య, వితంతువుల పునర్వివాహాలను ప్రోత్సహించారని, సత్యశోధక సమాజాన్ని స్థాపించి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్. కరీముల్లా, అప్సర్, పామర్తి కిశోర్, వాకా వెంకటేశ్వరరావు గౌడ్, కరీముల్లా, షేక్. ఆరీఫ్ మరియు తదితర బీసీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గుడిని గుడిలో లింగాన్ని మింగుతారనే సామెత విన్నాం... ఇప్పుడు కళ్ళారా చూస్తున్నాం..

**- వైసీపీ ఎమ్మెల్యే కిలారి రోశయ్యపై ధ్వజమెత్తిన పొన్నూరు టీడీపీ నేతలు**



**పొన్నూరు (చైతన్యరథం):** 2019 సంవత్సరానికి ముందు పొన్నూరు నియోజకవర్గంలో అభివృద్ధి - సంక్షేమానికి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పెద్దపీట వేస్తే, అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పొన్నూరు నియోజకవర్గంలో అవినీతి, దోపిడీకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చేబ్రోలు మండల పార్టీ నాయకులు మండిపడ్డారు. వైసీపీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య నియోజకవర్గంలో అవినీతికి పాల్పడుతూ అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. మంగళవారం చెబ్రోలులో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశంపార్టీ నాయకులు మాట్లాడుతూ... గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా కిలారి వెంకట రోశయ్య తన అనుచరులతో ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.

తన అనుయాయులతో బెదిరింపులకు దిగి ప్రజలకు సొమ్మును దోచుకోవటం చూశాం.. కానీ అవినీతి సంపాదనలో కొత్త కొత్త టెక్నిక్ లు మునుపెన్నడూ చూడని విధంగా ప్రస్తుత ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య పొన్నూరు నియోజకవర్గం ప్రజలకు చూపిస్తున్నారని, దేవుళ్ళ పేరుతో సైతం వ్యాపారం చేస్తూ భయపెట్టి విరాళాలు దోచుకుంటున్నారని అన్నారు. ఎక్కడైనా దేవునికి కుంభాభిషేకం చేయాలంటే ప్రజలు, భక్తులు స్వచ్ఛందంగా దేవుడికి విరాళాలు అందిస్తారు, కానీ వ్యాపారస్తుల అసోసియేషన్ నుండి వేల రూపాయలు బలవంతంగా వసూల్ చేస్తున్నారని, అధికార పార్టీ బలవంతపు వసూళ్లతో పొన్నూరు నియోజకవర్గ ప్రజలు, వ్యాపారస్తులు నివ్వెరపోతున్నారని అన్నారు. ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసి దోచుకుంటున్న కిలారి వెంకట రోశయ్యకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో చేబ్రోలు మండల పార్టీ అధ్యక్షులు మైలా వెంకట రామరాజు, వీరంకి రంగారావు, బండ్లమూడి జ్యోతి బాబు, వాసిరెడ్డి శివలింగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ నమ్మించి మోసం చేశారు.. మీ భవిష్యత్తు గ్యారంటీ చంద్రబాబు

**- మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి**

**మడకశిర (చైతన్యరథం):** పట్టణం పరిధిలో శివాపురం (1మరియు 3వ) వార్డులలో నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జనసేన నాయకులతో కలిసి బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ నేతలు పలు ఆరోపణలు చేశారు. మొదట శివపురం లో తెదేపా జెండా ఎగరు వేసి బాబు ష్యూరిటీ-ఇది భవిష్యత్తుకు గ్యారంటీ కార్డులను టీడీపీ మేనిఫెస్టో పథకాలను ఇంటింటికి వెళ్లి మహిళలకు మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి వివరించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్సీ అభ్యర్థించారు. బాబు షురిటీ ఇది భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి మహిళలతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి రావడానికి అమ్మ ఒడి పేరుతో కుటుంబంలోని ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తామని తల్లి, భార్య, చెల్లి ద్వారా ప్రజలను నమ్మించి జగన్మోహన్ రెడ్డి అధికారులకు వచ్చారని ఆయన ఆరోపించారు. అధికారంలోకి రాగానే కుటుంబంలోని చదువుకునే ఒక బిడ్డకు మాత్రమే అమ్మ ఒడి వర్తిస్తుందని మెలిక పెట్టి పేద ప్రజలకు జగన్ ప్రభుత్వం ద్రోహం చేయడం నిజం కాదా..? అంటూ ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి చేసిన మోసకారితనాన్ని ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళా శక్తి పేరుతో సూపర్ సిక్స్ అని పథకాలను ప్రవేశపెట్టి ఏ విధంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ తరహా ప్రత్యేక చట్టం చేస్తామని ఆయన పేర్కొన్నారు. దళితులను నిరక్ష్యం చేసిన సీఎం జగన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. జగన్, వైసీపీ నేతలు దళితులపై సాగిస్తున్న దమనకాండను ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు. దళితులపై దాడులు ఆగాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని టీడీపీ నేతలు పిలుపునిచ్చారు. వైసీపీ పాలన భవిష్యత్ తరాలు కూడా పూర్తిగా నాశనం చేసేలా కొనసాగుతుందని అన్నారు మాజీ సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని టీడీపీ నాయకులు తెలిపారు.



చైతన్యరథం

## తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు...
## నేడు, రేపు విద్యాసంస్థలకు సెలవు

హైదరాబాద్:శాసనసభ ఎన్నికలనేపథ్యంలో రాష్ట్రంలోని విద్యాసంస్థలకు బుధ,గురువారాల్లో తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నగరంతో పాటు తెలంగాణలోని పలు చోట్ల విద్యాసంస్థల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం ఆయా పోలింగ్‌కేంద్రాలకు ఎన్నికలసామగ్రిని తరలిస్తున్నారు. దీంతో విద్యాసంస్థలకు రెండురోజులు సెలవు ప్రకటించారు.

### విధిగా సెలవు ప్రకటించాలి: వికాస్‌రాజ్

హైదరాబాద్: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగే ఈనెల 30వ తేదీన అన్ని సంస్థలూ విధిగా వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ స్పష్టం చేశారు. ప్రైవేటు సంస్థలు, ఐటీ కంపెనీలు అన్నీ సెలవు ఇవ్వాల్సిందేనన్నారు. గతంలో జరిగిన ఎన్నికల సందర్భంగా కొన్ని సంస్థలు సెలవు ఇవ్వనట్లుగా తెలిసిందన్నారు. ఈసారి అలా జరిగేందుకు వీలు లేదన్నారు. సెలవు ఇవ్వని సంస్థలపై చట్టప్రకారం కార్మికశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## నోట్ల కట్టలతో దొరికిన సీఐపై కాంగ్రెస్ నేతల దాడి

**మేడ్చల్ జిల్లా చెంగిచర్లలో సోమవారం సాయంత్రం ఘటన**

మేడ్చల్: తెలంగాణలో కొంతమంది నేతలు ప్రలోభాలకు తెర తీశారు. నోట్లు పంచుతూ ఓట్లడుగుతున్నారు. ఓటర్ల వద్దకు నోట్ల కట్టలు చేర్చేందుకు రకరకాల మార్గాలువెతుకుతున్నారు. ఈ క్రమంలోనే నోట్లకట్టలతో వెళుతున్న ఒక సీఐ కారును ఆపి, కాంగ్రెస్ నేతలు దాడి చేశారు. ఓ కార్యకర్త సీఐ చెంప చెళ్లుమనిపించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మేడ్చల్ జిల్లా చెంగిచెర్ల సమీపంలో ఈ ఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. కారులో నోట్ల కట్టలు తరలిస్తున్న వ్యక్తి వరంగల్ నగరానికి చెందిన సీఐ అని సమాచారం. గుడ్డ సంచీలో నోట్ల కట్టలతో పాటు పోలీస్ ఐడెంటిటీ కార్డు కూడా ఉండడం వీడియోలో కనిపిస్తోంది. కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో ఎన్నికల అధికారులు.. డబ్బు సంచీతో పాటు కారును కూడా సీజ్ చేశారు. కాగా, ఈ డబ్బు మంత్రి మల్లారెడ్డిదేనని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.

## ముఖ్యమంత్రికి లోకల్...? నాన్ లోకల్ ఉంటుందా: కేటీఆర్

కామారెడ్డి: ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లోకల్... నాన్ లోకల్ అని ఉంటుందా? కేసీఆర్ తెలంగాణ మొత్తానికే లోకల్ అని మంత్రి కేటీఆర్ అన్నారు. కామారెడ్డిలో నిర్వహించిన రోడ్డు షోలో ఆయన మాట్లాడుతూ... అన్ని రాష్ట్రాలకు ముఖ్యమంత్రులు ఉన్నారని.. కానీ ఇక్కడ తెలంగాణ సాధించిన సీఎం ఉన్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులలో ఎవరు లోకల్? అని ప్రశ్నించారు. కేసీఆర్ అమ్మగారి ఊరు ఇక్కడే సమీపంలోని కోనాపూర్... అలాంటప్పుడు ఎవరు లోకల్? అని నిలదీశారు. కేసీఆర్ రాకతో కామారెడ్డి రూపురేఖలు మారిపోతాయన్నారు. పట్టణాన్ని అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు ఏరాష్ట్రంలోనూ లేవన్నారు.

బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చే ప్రభుత్వం తెలంగాణ మాత్రమే అన్నారు. బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తే బీడీ కార్మికుల పెన్షన్‌కు కటాఫ్ తేదీని తొలగిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల మంది బీడీ కార్మికులకు పెన్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. మళ్లీ అధికారంలోకి వస్తే పెన్షన్లను దశలవారీగా రూ.5వేలకు పెంచుతామన్నారు. జనవరిలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల బీమా కల్పిస్తామన్నారు. అసైన్డ్ భూములపై యజమానులకు పూర్తి హక్కులు కల్పిస్తామని తెలిపారు.

### దళితులను మోసం చేసిన కేసీఆర్: ఈటల

సిద్దిపేట: దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారని భాజపా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఎస్సీ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భూమి ఇవ్వకపోగా పేదలకు ఉన్న భూములను లాక్కున్నారని ఆరోపించారు. రూ.10 లక్షల పరిహారం ఇచ్చి... రూ. కోట్లకు అమ్ముకున్నారని విమర్శించారు. కొండపాక కలెక్టర్ కార్యాలయం నిమిత్తం 25 ఎకరాల భూమి అవసరమైతే 350 ఎకరాల భూమిని తీసుకొని... మిగతా భూమిని ప్లాట్లుగా చేసి విక్రయించారు. కేసీఆర్ పేదలను కొట్టి పెద్దలకు ఇస్తున్నారు. పేదవాళ్లకు కోట్ల విలువ చేసే భూములు ఉండకూడదనే కేసీఆర్ అలా చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసిన అభివృద్ధిని కూడా కేసీఆర్ తన ఖాతాలో వేసుకుంటున్నారు. భారాస కండువా వేసుకోకపోతే...వారిని తెలంగాణ గడ్డమీద బతకనివ్వం, కేసులు పెడతాం అని బెదిరించే పరిస్థితి ఏర్పడిందని ఈటల వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజల తెలంగాణ వస్తుంది: ప్రియాంక

సంగారెడ్డి:సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రోడ్‌షోలో అగ్రనేత ప్రియాంక గాంధీ, పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ రోడ్‌షోకు భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. జహీరాబాద్‌లో కార్నర్ మీటింగ్‌లో ప్రియాంక ప్రసంగించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాటకు ప్రియాంక గాంధీ స్టెప్పులేసి అందరినీ ఉత్సాహపరిచారు. దొరల తెలంగాణ కావాలో... ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని ప్రియాంక అన్నారు. దేశంలో ఫామ్ హౌస్‌లో ఉండి పాలించే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఓవైసీ పోటీ చేస్తారని..



తెలంగాణలో మాత్రం చాలా తక్కువ స్థానాల్లోనే ఎందుకు పోటీ చేస్తున్నారని ప్రశ్నించారు. అక్రమాలతో దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ధనిక పార్టీలుగా మారాయన్నారు. లక్షల కోట్లకు అధిపతి అయిన అదాని కి రుణాలు మాఫీ చేసే మోదీకి పేదల రుణాల మాఫీ గుర్తుకు రాదని విమర్శించారు. కరోనా సమయంలో దేశ ప్రజలు అల్లాడితే ఆదుకోవడంలో మోదీ విఫలం అయ్యారన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తామని అన్నారు. రెండు లక్షల వరకు ఏకకాలంలో రైతుల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ 24 గంటలు పనిచేస్తుందన్నారు. సీఎం కేసీఆర్‌కు బై బై చెప్పే సమయం ఆసన్నం అయిందని ప్రియాంక గాంధీ అన్నారు.

# దరిద్రపు ఇందిరమ్మ రాజ్యం మళ్లీ కావాలా: కేసీఆర్

వరంగల్: తెలంగాణకు అన్ని రకాలుగా నష్టం చేసిన పార్టీ కాంగ్రెసేనని బీఆర్ఎస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం వరంగల్‌లోని కేఎంసీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ప్రసంగించారు. 1969 తెలంగాణ ఉద్యమంలో 400 మందిని చంపిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని విమర్శించారు. ఆ రోజు ఆజంజాహి మిల్లును కాంగ్రెస్ అమ్ముకుంటే ఇప్పుడు టీఆర్ఎస్ వచ్చాక కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ నిర్మిస్తున్నామని తెలిపారు. లక్షన్నర ఉద్యోగాలు వరంగల్ జిల్లాలో కల్పించబోతున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాకే రోడ్లన్నీ విస్తరించుకున్నామని చెప్పారు. 24 అంతస్తులతో అత్యంత అత్యాధునిక హంగులతో ఆస్పత్రి నిర్మించుకున్నామని చెప్పారు. తూర్పు, పశ్చిమ అభ్యర్థులు బీసీ బిడ్డలే అని.. వారిని కచ్చితంగా గెలిపించాలని సీఎం కేసీఆర్ కోరారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్‌వన్ స్థానంలో ఉంది. కంటి వెలు గు పథకం కింద 3కోట్ల మందికి కంటి పరీక్షలు చేయించి 80లక్షల మందికి ఉచితంగా కళ్లద్దాలు ఇచ్చామన్నారు.

50 ఏళ్ల కాంగ్రెస్ పాలనను, పదేళ్ల తమ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. తెలంగాణను అన్ని రకాలుగా గోస పెట్టింది కాంగ్రె స్సేనని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బాగా ఆలోచించి ఓటువేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మీరు వేసే ఓటు తెలంగాణతో పాటు వరంగల్ నియోజకవర్గాల అయిదేళ్ల భవిష్యత్తును నిర్ణయి స్తుందని తెలిపారు. కాంగ్రెస్ నేతలు మళ్లీ ఇంది రమ్మ రాజ్యమని చెబుతున్నారని, కానీ అంత దరి ద్రపు రాజ్యం మరొకటి లేదని ధ్వజమెత్తారు. ఇంది రమ్మ రాజ్యంలో ఎన్నో అరాచకాలు జరిగాయని,



తెలంగాణకోసం ఉద్యమించిన 400మందిని కాల్చి చంపారన్నారు. ఎమర్జెన్సీ పెట్టి అందర్నీ జైళ్లలో వేశారని గుర్తు చేశారు. అలాంటి ఇందిరమ్మ రాజ్యం కావాలా? అని ప్రశ్నించారు.

### డెలివరీ బాయ్స్, జీహెచ్ఎంసీ కార్మికుల
# కష్టాలు విన్న రాహుల్

**అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ**



హైదరాబాద్: తెలంగాణ ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పర్యటిస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ.. హైదరాబాద్‌లో పలుప్రజాసంఘా లతో సమావేశాలు నిర్వహిస్తూ సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ఇందులో భాగంగా జీహెచ్ ఎంసీ కార్మికులు, ఆటోడ్రైవర్లు, డెలివరీ బాయ్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి దిన చర్య, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వారు చెప్పింది శ్రద్ధగా విన్నారు. డెలివరీ బాయ్స్ మాట్లాడుతూ తాముఎదుర్కొంటున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు.

ప్రమాదాలు జరిగినా, సరుకులు పోయినా డెలివరీ ఏజెన్సీలు తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టాలు ఎదురైనప్పటికీ కుటుంబ పోషణ కోసం పని వదులుకోలేకపోతున్నామని చెప్పారు. ఏజెన్సీ లు తమకు పెట్రోలు ధర కూడా చెల్లించడం లేద ని, చివరి నిమిషంలో ఆర్డర్‌ను కస్టమర్ రద్దు చేసుకుంటే ఆ భారాన్ని కూడా తామే భరించాల్సి వస్తుందన్నారు. తమకు ఈఎస్ఐ, పీఎఫ్‌లాంటివి లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. తమకు ఆ రెండూ అందించాలని కోరారు. జీహెచ్ఎంసీ కార్మికులు మాట్లాడుతూ.. తమకు పింఛన్ కల్పించాలన్నారు. నిరంతరాయంగా స్వీపింగ్ చేయడం వల్ల చాతీలో నొప్పి వస్తోందని చెప్పారు. వారి ఇబ్బందులను శ్రద్ధగా విన్న రాహుల్‌గాంధీ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాజస్థాన్లో చేసినట్టుగానే సంక్షేమ చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.

**భారాస, బీజేపీ, మజ్లిస్ మూడు ఒకటే..**

కాగా నాంపల్లిలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో రాహుల్ మాట్లాడుతూ బీజేపీ చెప్పిన చోటే మజ్లిస్ పోటీ చేస్తుందన్నారు. భారాస, బీజేపీ, మజ్లిస్ మూడు పార్టీలు ఒక్కటేనన్నారు. కేసీఆర్ గెలిస్తే దొరల ప్రభుత్వం వస్తుందన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజల ప్రభుత్వం వస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందన్నారు.

## బూటకపు హామీలతో మోసం చేస్తున్న కాంగ్రెస్: లక్ష్మణ్

హైదరాబాద్:కాంగ్రెస్ పార్టీ పెయిడ్ సర్వేలతో ప్రజలను మోసం చేస్తోందని భాజపా ఎంపీ లక్ష్మణ్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ బూటకపు హామీలతో మోసం చేస్తోందని విమర్శించారు. కౌలు రైతులకు రైతు భరోసా అనేది సాధ్యం కాదని చెప్పారు. సాధ్యం కాదని తెలిసీ రైతుభరోసా ఇస్తామని చెప్పి ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రజలు భాజపా పాలనను కోరుకుంటున్నారు. తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ 80సీట్లు రాలేదు. గతంలోనూ ఉమ్మడి రాష్ట్రంలో కోస్తాంధ్ర, రాయలసీమ సీట్లతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని లక్ష్మణ్ అన్నారు.

## ఉచితంగా ప్రయాణించండి.. ఓటేయండి!

**పోలింగ్ బూత్‌కు ఉచితంగా రైడ్ అందించనున్న ర్యాపిడో**

హైదరాబాద్: ఓటేయండి.. ఉచితంగా ప్రయాణించండి.. అంటూ ర్యాపిడో వినూత్న ఆఫర్‌తో నగరవాసుల ముంగిట కొచ్చింది. ఓటేయడానికి ఇంట్లో నుంచి కదలడమే కష్టమనుకునేవారి కోసం..మీరు ముందుకు రండి... మిమ్మల్ని పోలింగ్ బూత్‌కు ఉచితంగా తీసుకెళ్లే పూచీ మాది.. అని రైడ్‌షేర్ కంపెనీ ర్యాపిడో ప్రకటించింది. హైదరాబాద్ నగర పరిధిలో 2,600 పోలింగ్ స్టేషన్ల వద్ద తమ సేవలను వినియోగించుకోవచ్చని, తమ కెప్టెన్లు సదా నగరవాసుల సేవలో సిద్ధంగా ఉంటారని తెలిపింది. ఈనెల 30వ తేదీన పోలింగ్ సమయాల్లోనే ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని, దానికోసం వోట్ నౌ అనే కోడ్ అప్లయ్ చేయాలని సంస్థ సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి చెప్పారు. ప్రతిఓటు అత్యంత కీలకమైనదని, రవాణా సమస్యతో ఏ ఒక్కరూ పోలింగ్ స్టేషన్‌కు వెళ్లలేదనే మాట రాకుండా చేయడం కోసమే తాము ఈ ఆఫర్ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతిసారీ హైదరాబాద్ నగరంలో ఓటింగ్ 55 శాతానికి మించడం లేదని.. ఈసారి అది మారాల్సిన అవసరం ఉందన్నారు. దానికోసమే తమ ప్రయత్నమని ఆయన చెప్పుకొచ్చారు.

# ఎట్టకేలకు బాహ్యప్రపంచంలోకి...



- సొరంగం నుండి సురక్షితంగా బయటకు వచ్చిన కార్మికులు
- ఫలించిన అధికారుల యత్నాలు
- 17 రోజుల ఉత్కంఠతకు తెర
- బయటకు వచ్చిన వెంటనే ఆసుపత్రికి తరలింపు

**ఉత్తరకాశీ :** దేశవ్యాప్తంగా ప్రార్థనలు ఫలించి, ఎట్టకేలకు ఉత్తరకాశీ రెస్క్యూ ఆపరేషన్ విజయవంతమైంది. నిర్మాణం దశలో ఉన్న సొరంగం ప్రమాదవశాత్తూ కూలడంతో.. 17 రోజులపాటు భూగర్భ బందీలుగా సొరంగంలో చిక్కుకుపోయిన కూలీలను బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ బృందాలు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఎట్టకేలకు వారు బాహ్యప్రపంచంలోకి అడుగుపెట్టారు. ఒక్కొక్కరిని స్ట్రెచర్ సహాయంతో ఒకరి తర్వాత మరొకరిని బయటకి తీసుకొచ్చారు. బయటకు వచ్చిన వెంటనే అంబులెన్స్‌ల సహాయంతో ఆసుపత్రికి తరలించారు.

భారత సాంకేతికతలతో పాటు. అమెరికా నుంచీ తీసుకొచ్చిన అత్యాధునిక మెషిన్లు కూడా సొరంగ మార్గంలో ధ్వంసమయ్యాయి. కానీ, గతంలో నిషేధించిన ఓ పద్ధతే చివరకు దిక్కయ్యింది. అదే 'ర్యాట్ హోల్ మైనింగ్', ఆరు ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆపరేషన్ చేపట్టినప్పటికీ.. అత్యంత ప్రమాదకరమైన ఈ విధానంలోనే సొరంగంలో చిక్కుకున్న కూలీలను రెస్క్యూ బృందాలు చేరుకోగలిగాయి. ఈ 'ర్యాట్ హోల్ మైనింగ్' పద్ధతే ఇలా 41 మంది ప్రాణాలను కాపాడింది.

**నిపుణులు బృందాలు ..**

12 మందితో కూడిన రెండు నిపుణుల బృందాలు సిల్క్యారా సొరంగంలో తవ్వకాలు చేపట్టాయి. వీరంతా ఢిల్లీకి చెందిన నిపుణులు. వీరిలో రాజ్పుత్ రాయ్ అనే నిపుణుడు మీడియాతో మాట్లాడుతూ.. ఒకరు డ్రిల్లింగ్ చేస్తుంటే మరొకరు ఆ శిథిలాలను తీసి మూడో వ్యక్తికి అందిస్తారని చెప్పారు. ఆ వ్యక్తి అక్కడున్న ట్రాలీ ద్వారా బయటకు పంపించివేస్తారని అన్నారు. అయితే, ఈ ఆపరేషన్లో పాల్గొన్న ర్యాట్-హోల్ మైనింగ్ చేసేవారు కాదని... తవ్వకాల సాంకేతికతలో నిపుణులని ఉత్తరాఖండ్ ప్రభుత్వ నోడల్ అధికారి వెల్లడించారు. ఇదిలాఉంటే, ఉత్తరాఖండ్లోలోని ఉత్తరకాశీ సిల్క్యారా సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులను కాపాడేందుకు అనేక మార్గాలను అన్వేషించారు. దాదాపు ఆరు ప్రత్యామ్నాయాల్లో ఆపరేషన్ చేపట్టారు. సొరంగంలో సమాంతర తవ్వకం చేపట్టేందుకు 25 టన్నుల ఆగర్ యంత్రంతో భారీ ఆపరేషన్ చేపట్టినప్పటికీ.. అది అందులోనే ధ్వంసం కావడం కలవరపాటుకు గురిచేసింది. దీంతో చివరకు మాన్యువల్ పద్ధతిలో చేసే ర్యాట్ హోల్ మైనింగ్ పై ఆధారపడాల్సి వచ్చింది.

# రూ.4.60 లక్షలు పలికిన ముర్రాజాతి గేదె



**చండీఘర్:** హరియాణాలోని రూజ్జర్ జిల్లా ఖాన్‌పుర్‌కు చెందిన ఓ ముర్రాజాతి గేదె రికార్డుస్థాయిలో రూ.4.60 లక్షలకు అమ్ముడుపోయింది. భారీ ధర పలికినందుకు ఆ గేదె యజమాని నోట్లతో తయారు చేసిన మాలమేసి దానికి ఘనంగా వీడ్కోలు పలికాడు. "ఈ గేదె రోజుకి 28 లీటర్ల పాలు ఇస్తుంది. దీన్ని అంతకుముందు మా గ్రామానికి చెందిన వికాస్ వద్ద రూ.18 వేలకు కొన్నాను. ఆ తర్వాత గేదె తినే ఆహారం ఇతర విషయాల్లో చాలా శ్రద్ధ తీసుకున్నాను. ప్రస్తుతం దీని వయసు ఆరేళ్లు. ఇప్పుడు మా గ్రామవాసి మల్వీంద్ర అనే వ్యక్తి రూ.4.60 లక్షలతో దీన్ని కొనుగోలు చేశాడు. ఈ చుట్టుపక్కల ప్రాంతంలో అత్యంత ఖరీదైన గేదె ఇదే" అని యజమాని రణవీర్ షియోరాన్ పేర్కొన్నారు.

# జనవరి నుంచి ఐదో గ్యారెంటీ యువనిధి అమలు ప్రారంభం : సిద్ధరామయ్య



**బెంగళూరు :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు గ్యారెంటీ పథకాలను అత్యంత విజయవంతంగా అమలు చేస్తోందని ముఖ్యమంత్రి సిద్దరామయ్య పేర్కొన్నారు. తన అధికార నివాసం కృష్ణలో జనస్పందన కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గ్యారెంటీ పథకాలకు సంబంధించి ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. వీరికి పేదల సంక్షేమం పట్టదని చురకలంటించారు. ఐదో గ్యారెంటీ యువనిధిని 2024 జనవరిలో లాంఛనంగా ప్రారంభిస్తామన్నారు. 2022-23 అవధిలో డిగ్రీ పూర్తి చేసిన యువతకు రెండేళ్లపాటు నెలకు రూ.3వేలు, డిప్లమో పూర్తి చేసుకున్న యువతకు నెలకు రూ.1500 ఇస్తామని పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఇంతవరకు 1.17 కోట్ల మంది మహిళలు తమ పేర్లను నమోదు చేసుకున్నారని, వీరిలో 1.14 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని, డిసెంబరు చివరినాటికి మిగిలినవారికి కూడా ఈ పథకం అందుతుందని తెలిపారు. సాంకేతిక సమస్యలే ఇందుకు కారణమని వివరించారు. అన్నభాగ్య పథకం ద్వారా 4.34 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని సీఎం చెప్పారు. ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టాక ఇంతవరకు తాను ఆరు నెలల్లో సీఎం సహాయనిధి నుంచి రూ.25కోట్లను వైద్య చికిత్సల కోసం నిరుపేదలకు విడుదల చేసినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.4లక్షల కోట్ల వరకు కేంద్రానికి పన్నులరూపంలో చెల్లిస్తూ ఉంటే ప్రకృతి వైపరీత్యాలు, కరువు సమయాల్లో రూ.50-60వేల కోట్ల వరకు మాత్రమే విడుదల చేస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఇంతవరకు కేంద్రం నుంచి కరువు సాయం ఒక్కపైసా విడుదల కాలేదని, ఈ జాప్యానికి కారణం ఏమిటో తెలియడం లేదని సీఎం వ్యాఖ్యానించారు.

# తమిళనాడు మంత్రి సెంథిల్‌కు బెయిల్ నిరాకరించిన సుప్రీంకోర్టు



**ఢిల్లీ :** మనీలాండరింగ్ కేసులో కస్టడీలో ఉన్న తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీకి సుప్రీం కోర్టు బెయిల్ నిరాకరించింది. అనారోగ్య కారణాల రీత్యా బెయిల్ మంజూరు చేయాలన్న బాలాజీ విజ్ఞప్తిని తిరస్కరించింది. ' మీ అనారోగ్యం అంత తీవ్రంగా గానీ, ప్రాణాంతకమైనదిగా గానీ కనిపించడం లేదు' అని ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సెంథిల్ బాలాజీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. గతంలో సుప్రీం ఆదేశాల మేరకు బాలాజీకి సంబంధించిన మెడికల్ రిపోర్టులను ఆయన తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టుకు అందజేశారు. ఆయన గుండెకు బైపాస్ సర్జరీ జరిగిందని, ఒత్తిడికి గురైతే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదముందని, దీనిని దృష్టిలో ఉంచుకొని బెయిల్ మంజూరు చేయాలని ధర్మాసనాన్ని కోరారు. ఈడీ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ. ఇదే లాజిక్ నిజమైతే... 70 శాతం మంది ప్రజలు ఆనారోగ్యంతో బాధపడుతున్నట్లేనని చెప్పారు. ఆయన వాదనతో జస్టిస్ త్రివేది ఏకీభవించారు. ఇది అంత ప్రమాదకరంగా కనిపించడం లేదని, ఈ రోజుల్లో బైపాస్ సర్జరీ అంటే. అపెండిసైటిస్ (ఉండుకం) సర్జరీలా మారిపోయిందని అన్నారు. గూగుల్‌లో వెతికినా... పెద్దగా ఇబ్బందేం లేదని చెబుతోందని జస్టిస్ త్రివేది అన్నారు. సాధారణ బెయిల్‌కు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా పిటిషనర్‌కు సూచిస్తూ... తాజా పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. గత నెలలో సెంథిల్ బాలాజీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కూడా మద్రాస్ హైకోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. కచ్చితంగా బెయిల్ ఇస్తేనే, ఆనారోగ్యం కుదుటపడుతుందన్నంత తీవ్రమైన సమస్యలు సెంథిల్‌కు లేవని ఈ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం అభిప్రాయ పడింది. అంతేకాకుండా ఆయన ప్రస్తుతం మంత్రిగా ఉన్నప్పటికీ. ఏ శాఖనూ కేటాయించకపోవడం వల్ల... పరిపాలన పరమైన సమస్యలు ఎదురుకాబోవని తెలిపింది. బెయిల్ పై విడుదలైతే సాక్షులను ప్రభావితం చేసే అవకాశాలున్నందున సెంథిల్‌కు బెయిల్ ఇవ్వడం కుదరదని స్పష్టం చేసింది. రవాణాశాఖలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి భారీగా సొమ్ము వసూలు చేశారనే ఆరోపణలపై మంత్రి సెంథిల్ బాలాజీని ఈడీ అధికారులు జూన్ 18న అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

# కలెక్టర్లు నేరుగా ఈడి నోటీసులను తప్పుపట్టిన మద్రాసు హైకోర్ట్




**చెన్నై :** చెన్నై అక్రమ ఇసుక తవ్వకాలకు సంబంధించిన కేసులో జిల్లా కలెక్టర్లకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నేరుగా సమన్లు జారీ చేయడాన్ని మద్రాసు హైకోర్టు తప్పు పట్టింది. ఈడీ నోటీసులపై మూడు వారాలపాటు స్టే విధిస్తూ తీర్పు వెలువరించింది. తమిళనాడులో అక్రమ ఇసుక తవ్వకాలకు సంబంధించి నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం కింద రాష్ట్ర మానవ వనరుల విభాగం కార్యదర్శితోపాటు అరియలూర్, వెల్లూర్, తంజావూర్, కరూర్, తిరుచ్చిరాపల్లి కలెక్టర్లకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించిన వివరాలను స్వయంగా కలెక్టర్లు దర్యాప్తు సంస్థకు అందజేయాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ నోటీసులపై ఆరుగురు అధికారులు హైకోర్టును ఆశ్రయించారు.

మంగళవారం దీనిపై జస్టిస్ ఎస్ఎస్ సుందర్, జస్టిస్ సుందర్ మోహన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపి ఈడీ నోటీసులపై మూడు వారాలపాటు స్టే విధించింది. ఈడీ కేసు విచారణను కొనసాగించవచ్చని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా కలెక్టర్లకు సమన్లు జారీ చేయడం చట్ట విరుద్ధమన్న తమిళనాడు ప్రభుత్వ వాదనతో ద్విసభ్య ధర్మాసనం ఏకీభవిస్తున్నట్లు తెలిపింది. తదుపరి విచారణను డిసెంబరు 1కి వాయిదా మేసింది. విచారణ పేరుతో దర్యాప్తు సంస్థ కలెక్టర్లకు సమన్లు జారీ చేయడం ఏకపక్ష నిర్ణయమని, జిల్లా కలెక్టర్లకు నేరుగా సమన్లు జారీ చేసే అధికారం ఈడీకి లేదని తమిళనాడు ప్రభుత్వం వాదించింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సహాయాన్ని కోరే అధికారం మాత్రమే ఈడీకి ఉందని తెలిపింది.

# మూడు ఏనుగుల మృతికి కారణమయిన గూడ్స్ రైలు సీజ్...



భారతదేశంలో అతి పెద్ద రవాణా వ్యవస్థ రైల్వే.. తక్కువ ఖర్చుతో ఎక్కువ సౌకర్యంతో ఉండడంతో చాలామంది ప్రయాణికులు రైలు మార్గానే ఎంపిక చేసుకుంటుంటారు. ఈ రైళ్లు ఎక్కడిక్కడివారినో తమ గమ్యస్థానాలకు చేరుస్తుంటాయి. ఇవి అడవుల గుండా కూడా ప్రయాణిస్తుంటాయి. ఆ క్రమంలో చాలా ప్రమాదాలు కూడా జరుగుతుంటాయి. ఈ ప్రమాదాల్లో కొన్ని వన్యప్రాణులు కూడా మృత్యుబారిన పడుతుంటాయి. తాజాగా అలాంటి ఓ ఘటనే పశ్చిమబెంగాల్‌లో చోటుచేసుకుంది. గూడ్స్ రైలుకు అడ్డంగా వచ్చిన మూడు ఏనుగులు అక్కడిక్కడే మృతి చెందాయి. ఈ ఘటనతో అటవీశాఖ అధికారులు ఆ గూడ్స్ రైలును సీజ్ చేయడం జరిగింది. రైలును సీజన్ చేసిన అటవీశాఖ అధికారులు...పశ్చిమబెంగాల్‌లోని అలీపుర్ దువార్నుంచి సిలిగురిం వెళుతున్న గూడ్స్ రైలు రాజభట్ ఖావా వద్ద అడవి మార్గం ప్రయాణిస్తుంది. ఆ సయమంలో రైలుకు అడ్డుగా మూడు ఏనుగులు వచ్చాయి. దాంతో అవి అక్కడిక్కడే ప్రాణాలు విడిచాయి. అలీపుర్‌ద్వార్ జిల్లాలో రాజభటావా అడవుల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఐడీఎస్ లేకపోవడం వల్లే ఏనుగులు మృతిచెందాయి...:ఈ విషయంపై చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ దేబల్ రామ్ మాట్లాడారు. రైలును సీజ్ చేయటమంటే అది సాంకేతికమైనదని, రైలును భౌతికంగా స్వాధీనపరచుకోవటం కాదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన స్థలంలోనే ఆ గూడ్స్ రైలు ఉందని స్పష్టం చేశారు. కేవలం పేపర్స్ విషయంలో మాత్రమే సీజ్ ప్రక్రియను జరిపామని ఆయన అన్నారు. ఈ మార్గంలో ఐడీఎస్ లేదని చెప్పారు. ఐడీఎస్ మార్గం అంటే...పట్టాలపైకి ఏమైనా అడ్డంగా వస్తే గుర్తించి అప్రమత్తం చేసేది. అయితే, ఈ మార్గంలో ఐడీఎస్ లేదని రైల్వే అధికారులు చెప్పడం జరిగింది. ఐడీఎస్ ఉన్నచోట ఏనుగులను రైళ్లు ఢీకొన్న ఘటనలు లేవని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇందులో భాగంగానే గూడ్స్ రైలు డ్రైవర్, అసిస్టెంట్ డ్రైవర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

# ఇండోనేషియాలో ఘనంగా శివపదం నృత్య ప్రదర్శన





శివపదం గ్లోబల్ ఫ్యామిలీ భారతీయ శాస్త్రీయ నృత్యాల ప్రదర్శన ఇండోనేషియాలోని బాలిలో ఘనంగా నిర్వహించారు. యూ.ఎస్.ఏ.లో పుట్టి పెరిగిన 45 మంది యువ నర్తకీ నర్తకులు, నృత్య విద్యార్థులు, గురువులు కూచిపూడి, భరతనాట్యం, కథక్, ఒడిస్సీ యొక్క అందం, గాంభీర్యం, గొప్పతనాన్ని ప్రదర్శించారు. బ్రహ్మశ్రీ డా.సామవేదం షణ్ముఖ శర్మ రచించిన శివపదం సాహిత్య పద్యాలతో పాటు త్యాగరాజు, అన్నమయ్య, మైసూర్ వాసుదేవాచార్యులు రచించిన సాహిత్యాలకు నృత్య ప్రదర్శన చేశారు. అలాగే శివాష్టకం, దుర్గా దేవి స్తోత్రం వంటి వేద స్తోత్రాలను అనేక నృత్య కళారూపాలలో ప్రదర్శించారు. మైత్రీమ్ భజత అనే గీతాన్ని కూడా అందమైన నృత్య రూపంతో ప్రదర్శించారు.

### ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ..

## మరో రెండు రోజులు పొడిగింపు



మరో రెండు రోజులు పాటు ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధానికి విరామం లభించింది. ఇరుపక్షాల మధ్య గత వారం కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం సోమవారం రాత్రితో ముగిసింది. దీంతో మరో రెండు ఒప్పందాన్ని పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. ఈ మేరకు ఇజ్రాయెల్, హమాస్ మధ్య మధ్యవర్తిత్వంవహిస్తున్న ఖతార్ విదేశాంగ శాఖ ప్రకటించింది. అయితే గాజా స్ట్రిప్‌లో కాల్పుల విరమణ పొడిగింపు అమలులో ఉన్న రోజులు అదనంగా 10 మంది చొప్పున బందీలను హమాస్ విడుదల చేయాల్సి ఉంటుంది. ఇజ్రాయెల్ కూడా మరో 33 మంది ఖైదీలను విడుదల చేయనుంది. ఈ మేరకు ఇరుపక్షాలు ఒక అవగాహనకు వచ్చాయి.

మొదటి ఒప్పందంలో భాగంగా నాలుగు రోజుల్లో 69 మంది బందీలను హమాస్ విడుదల చేసింది. ఇజ్రాయెల్ అధికారులు 117 మంది పాలస్తీనియన్ ఖైదీలను జైలు నుంచి విడిచిపెట్టారు. ఆదివారం అర్ధరాత్రి నాటికి మూడు విడుతల్లో 58 మందిని వదిలేసిన హమాస్.. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మరో 11 మందిని రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. వారిలో ముగ్గురు ఫ్రెంచ్ జాతీయులు ఉండగా, ఇద్దరు జర్మనీ, ఆరుగురు అర్జెంటీనాకు చెందినవారు ఉన్నారు.

కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో అమెరికా, ఖతార్, ఈజిప్ట్, స్పెయిన్, ఐరోపా సమాఖ్య(ఈయూ) చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఈ అంశంపై ఈజిప్ట్ సమాచార విభాగం అధికారి దియా రష్వాన్ తాజా ఒప్పందం వివరాలను సోమవారం వెల్లడించారు. "నాలుగు రోజుల కాల్పుల విరమణ.. బందీలు-ఖైదీల మార్పిడి ఒప్పందం సోమవారం అర్ధరాత్రితో ముగిసింది. రెండ్రోజులపాటు కాల్పుల విరమణ పొడిగింపు ఒప్పందం ప్రకారం.. ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న ప్రతి 10 మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేస్తే.. హమాస్ 30 మంది బందీలను.. ముఖ్యంగా మహిళలు, చిన్నారులను అప్పగిస్తుంది. ఇలా రెండ్రోజుల పాటు 20 మంది పాలస్తీనా ఖైదీలు-60 మంది బందీల మార్పిడి కొనసాగుతుంది. ఆ తర్వాత ఇదే నిష్పత్తిలో అంగీకారం కుదిరితే.. కాల్పుల విరమణ మరిన్ని రోజులు ఉంటుంది. ప్రస్తుతం గాజాపై ఇజ్రాయెల్ ప్రకటించిన 'నోఫ్లై జోన్' కొనసాగుతోంది" అని ఆయన వివరించారు. కాల్పుల విరమణను నిరంతరాయంగా కొనసాగేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పేర్కొన్నారు. కాగా.. సోమవారం హమాస్ చెరలో ఉన్న 11 మంది బందీలను విడుదల చేశారు. ఇజ్రాయెల్ 33 మంది పాలస్తీనా ఖైదీల విడుదలకు చర్యలు జరుపుతోంది. హమాస్ విడుదల చేసిన 11 మందిలో తొమ్మిది మంది చిన్నారులు, ఇద్దరు వృద్ధులున్నారు.

### ఇజ్రాయెల్‌లో ఎలాన్ మస్క్



సామాజిక మాధ్యమంలో యూదు వ్యతిరేక పోస్టులకు మద్దతు తెలిపిన అమెరికా వ్యాపార దిగ్గజం, టెస్లా కార్ల కంపెనీ అధినేత ఎలాన్ మస్క్ సోమవారం ఇజ్రాయెల్‌లో అడుగుపెట్టారు. ఆయన ప్రధాని నెతన్యాహుతో కలిసి హమాస్ దాడి చేసిన కిబ్బుత్జ్‌లో పర్యటించారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య ఆయన అక్కడికి చేరుకున్నారు. తన ఫోన్‌లో అక్కడి భయానక దృశ్యాల ఫొటోలు, వీడియోలను తీసుకున్నారు. మస్క్‌ను ఆహ్వానించారా.. తనంత తానుగా వచ్చారా అన్న అంశంపై స్పందించేందుకు ఇజ్రాయెల్ ప్రభుత్వ అధికార ప్రతినిధి ఐలన్ లెవీ నిరాకరించారు. అయితే మస్క్ కంపెనీ స్టార్ లింక్ శాటిలైట్ ఇంటర్నెట్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని ఇజ్రాయెల్ కమ్యూనికేషన్ల మంత్రి ష్లోమో కర్హి తెలిపారు.

## స్వీయ భద్రతపై నాట్స్ అవగాహన సదస్సు




అమెరికాలో తెలుగువారి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా న్యూజెర్సీలో ప్రజల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించింది. న్యూజెర్సీలోని వారెన్ పట్టణ పోలీసు అధికారి డిటెక్టివ్ సార్జంట్ జోసెఫ్ కోహెన్ ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. దొంగతనాలు, దోపిడీలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు ఎలా తీసుకోవాలి..? క్రిమినల్స్ ఎలాంటి ఇళ్లపై కన్నేస్తారు..? సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెట్టాలి..? ఎలాంటివి పెట్టకూడదు.? ఇంటి ఆవరణలో ఎలాంటి సెక్యూరిటీ ఏర్పాట్లు ఉండాలి.? ఒక వేళ దొంగతనం, దోపిడి జరిగితే ఎలా స్పందించాలి.? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. ఇలాంటి ఎన్నో అంశాలపై పోలీసు అధికారులు స్థానికంగా ఉండే తెలుగువారికి అవగాహన కల్పించారు. సైబర్ సెక్యూరిటీపై కూడా పోలీసులు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలకు బలికాకూడదు అంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ సదస్సులో సూచించారు. నాట్స్ సభ్యులకు భద్రతపై విలువైన సూచనలు చేసినందుకు నాట్స్ చైర్ విమెన్ అరుణ గంటి, అధ్యక్షుడు నూతి బాపులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతినాట్స్ చాప్టర్ ఈ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయటంతో నాట్స్ అధ్యక్షుడు బాపు నూతి సంతోషం వ్యక్తం చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాట్స్ నాయకులు గంగాధర్ దేసు, రాజ్ అల్లాడ, శ్రీహరి మందాడి, చంద్రశేఖర్ కొణిదెల, మురళీకృష్ణ మేడిచర్ల, బసవశేఖర్ శంషాబాద్, శ్రీనివాస్ భీమినేని, బిందు యలమంచిలి, ఫణి తోటకూర, సూర్యం గంటి తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్, మరో మూడు దేశాల్లో భూకంపం




పాకిస్తాన్ సహా మూడు వేర్వేరు దేశాల్లో వరుస భూకంపాలు సంభవించాయి. పాకిస్థాన్, న్యూగినియా, టిబెట్ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున భూకంపాలు చోటుచేసుకున్నాయి. పాకిస్థాన్‌లో 4.2 తీవ్రతతో 3.38 గంటలకు భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. భూకంప కేంద్రాన్ని 34.66 డిగ్రీల ఉత్తర అక్షాంశం.. 73.51 డిగ్రీల తూర్పు రేఖాంశం మధ్య 10 కి.మీ. లోతులో గుర్తించినట్లు పేర్కొంది. అయితే, భూకంప కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం గురించి ఇప్పటి వరకూ ఎటువంటి సమాచారం తెలియరాలేదని ఎన్‌సీఎస్ వెల్లడించింది.

పాపువా న్యూ గినియా ఉత్తర తీరంలో మంగళవారం 6.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ భూకంపం వల్ల సునామీ హెచ్చరికలు జారీ చేయలేదని యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. పసిఫిక్ ద్వీపం రాష్ట్రం యొక్క తూర్పు సెపిక్ ప్రావిన్స్ రాజధాని వెవాక్ పట్టణానికి కొద్ది దూరంలో తీరానికి 20 కిలోమీటర్ల దూరంలో భారీ భూకంపం సంభవించింది. ఈ భూకంపం వల్ల సునామీ ముప్పు లేదు అని పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం ప్రత్యేక బులెటిన్‌లో తెలిపింది.పాపువా న్యూ గినియాలో భూకంపాలు సర్వసాధారణంగా వస్తుంటాయి.

టిబెట్‌లోని జిజంగ్ ప్రాంతంలో మంగళవారం తెల్లవారు జామున 3.45 గంటలకు భూకంపం వచ్చింది. టిబెట్ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.0గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ తెలిపింది. ఇళ్లలో నిద్రపోతున్న జనం లేచి బయటకు పరుగులు తీశారు. ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లలేదు.



## శ్రీలంకలో పెట్రోలియం రిఫైనరీకి చైనా అమోదం

శ్రీలంక కేబినెట్ హంబన్‌తోట పోర్టులో భారీ పెట్రోలియం రిఫైనరీని నిర్మించడానికి చైనాకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. చైనాకు చెందిన సైనోపెక్ సంస్థ ఈ ప్రాజెక్టును చేపడుతుందని శ్రీలంక ఇంధన శాఖ మంత్రి కాంచన విజేశేకర ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా హంబన్‌తోటలో సైనోపెక్ 4.5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనుంది.

అయితే చైనా ఈ రిఫైనరీతోనే సరిపెట్టకుండా పెట్రోల్ ఉత్పత్తుల తయారీ శిక్షణ కేంద్రం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను నిర్మించనుంది. ఈ చర్యల ద్వారా శ్రీలంక చమురు మార్కెట్‌ను చైనా పరోక్షంగా నియంత్రించే ప్రమాదముందని నిపుణులు పేర్కొంటున్నారు. కొలంబో పోర్టు తర్వాత హంబన్‌తోట పోర్టు రక్షణపరంగా, వాణిజ్య పరంగా కీలకమైంది.

## దక్షిణాఫ్రికాలో కూలిన ప్లాటినం గని

**- 11 మంది మృతి, 75 మందికి గాయాలు**



దక్షిణాఫ్రికాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. రస్టెన్‌బర్గ్‌లో గని కార్మికులను తీసుకెళ్తుండగా ఒక ఎలివేటర్ 650 అడుగులకు పైగా పడిపోయింది, 11 మంది మృతి చెందగా, 75 మంది గాయపడ్డారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. సోమవారం సాయంత్రం ప్లాటినం గనిలో కార్మికులను తీసుకెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఎలివేటర్ అకస్మాత్తుగా 200 మీటర్లు (656 అడుగులు) కిందకు పడిపోయిందని గని ఆపరేటర్ మంగళవారం తెలిపారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు.

ఘటనపై ఇంప్లాట్స్ సీఈవో నికో ముల్లర్ స్పందించారు. 'ఇంప్లాట్స్ చరిత్రలో ఇదో చీకటి రోజు' అంటూ ప్రకటనలో తెలిపారు.